www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

గురువారం | 3-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 58 సంచిక: 109 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం; తిథి: ఏకాదశి సా. 4.37 తదుపరి ద్వాదశి; నక్షత్రం: జ్యేష్ఠ సా. 6.13 తదుపరి మూల; వర్జ్యం: రా. 3.09-4.56; దుర్ముహూర్తం: ఉ. 10.14-11.05; మ. 3.20-4.11; అమృతఘడియలు: ఉ. 8.21-10.08; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 5.59; సూర్యాస్తమయం: 6.44 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఉద్యోగి భేష్

వారి పనితీరు 90% సంతృప్తికరం

- రిటైర్మెంట్‌ను 60 ఏళ్లకు పెంచింది మేమే
- వారి ప్రయోజనాలకు నష్టం చేస్తామా?
- అంచనాలకు మించి సేవ చేస్తున్నారు
- పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారు
- పింఛన్ల నిబంధనల సవరణ అబద్ధం
- 30 ఏళ్ల సర్వీసు అమలు వట్టి వదంతే
- ఈ ప్రచారాన్ని నమ్మొద్దు: చంద్రబాబు
- సీఎంతో ఉద్యోగ సంఘాల నేతల భేటీ
- నేటి కేబినెట్‌లో డీఏ బకాయిపై నిర్ణయం



బుధవారం సీఎం చంద్రబాబుతో సమావేశమైన ఏపీఎన్జీవో నేతలు అశోక్‌బాబు తదితరులు

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలు తీసుకునే ప్రసక్తేలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చిచెప్పారు. వారి పనితీరు 90 శాతం సంతృప్తికరంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ అంచనాలను మించి ఉద్యోగులు సేవలు అందిస్తున్నారని అభినందించారు. మౌలిక నిబంధనలు, పింఛను రూల్స్‌లో సవరణ, పనితీరు సూచికలు, సరిగా పనిచేయని ఉద్యోగులకు 30 ఏళ్ల సర్వీసుకే పదవీవిరమణ వంటివి అమలుచేయనున్నట్లు వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. డీఏ బకాయిల్లో ఒక విడత మంజూరుపై గురువారం జరిగే మంత్రి వర్గ సమావేశంలో ప్రకటన చేస్తామన్నారు. జేఏసీ నాయకుడు అశోక్‌బాబు నేతృత్వంలో వివిధ ఉద్యోగ సంఘాల నేతలు బుధవారం సచివాలయంలో ఆయనతో సమావేశమయ్యారు. ఇటీవల 30 ఏళ్ల సర్వీసు నిబంధనలు అమలు చేస్తారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలతో పాటు డీఏ బకాయిలు ఉండడంతో ఉద్యోగులు నిరాశతో ఉన్నారని అశోక్‌బాబు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే వేతన సవరణ

మిగతా 11వ పేజీలో...

రాజధానిలో 30 వేల కోట్లతో

మౌలిక వసతులు!

- ఇప్పటికే రూ. 22700 కోట్లు సమీకరించాం
- 25వేల చదరపు అడుగుల్లో సీఎం నివాసం
- 8550 చదరపు అడుగుల్లో సీజే నివాసం
- గృహాల విస్తీర్ణంపై సీఆర్‌డీఏ ప్రతిపాదనలు
- అందరితో మాట్లాడి నిర్ణయం తీసుకోమన్న సీఎం

12

మద్యం, భూములు, ఇసుకపై జాగ్రత్త

తేడా వస్తే ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం: చంద్రబాబు



సబ్ కలెక్టర్ విజయ కృష్ణన్

సర్కారీ ఆస్పత్రిలో

సబ్ కలెక్టర్ ప్రసవం

- గిరిజనులకు భరోసా ఇచ్చేందుకు ఐటీడీఏ పీవో నిర్ణయం
- సహకరించిన సతీమణి
- ఆదర్శంగా ఐఏఎస్ దంపతులు

రంపచోడవరం, ఆగస్టు 2: దంపతులు ఇద్దరు ఐఏఎస్‌లు. మంచి బాధ్యతల్లో ఉన్నారు. కోరుకొంటే ఏ కార్పొరేట్ ఆస్పత్రి కయినా వెళ్లగలరు. ఎంత ఖర్చు అయినా పెట్టుకోగలరు. అలాంటిది..తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఆమె మగబిడ్డని కన్నది. ఆమెకు వైద్యులు శస్త్ర చికిత్స చేస్తున్నంతసేపు ఆయన ఆ పరిసరాల్లోనే

మిగతా 11వ పేజీలో...



బిడ్డతో ఆస్పత్రిలో ఐఏఎస్ దినేశ్‌కుమార్



'పోలవరం ప్రాజెక్టు ద్వారా 2018 నాటికి గ్రావిటీతో సాగునీటిని అందిస్తాం. 2019 నాటికి అసెంబ్లీ, సచివాలయం, రాజ్‌భవన్, హైకోర్టు నిర్మాణాలు పూర్తి చేస్తాం. రాజధాని నగరంలో ప్రచారానికి.. టీడీపీ సర్కారు వేసిన రోడ్లపై నడుచుకుంటూ వెళ్లి ఎవరైనా ఓట్లు అడగాల్సిందే'

\- నారా లోకేశ్

ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే

140 సీట్లు మావే!

2019లో టీడీపీదే విజయం

- బీజేపీ-జనసేనతో కలిసే పనిచేస్తాం
- ఎమ్మెల్యేనై మంత్రినవుదామనుకున్నా
- సీఎంల కొడుకులంతా అవినీతి చెయ్యరు
- అందరూ జగన్‌మోహన్‌రెడ్డిలా ఉండరు
- నంద్యాలలో కచ్చితంగా మాదే గెలుపు
- బాబు వస్తే జాబు వస్తుందన్నది నిజం
- విశ్వాసంలేకే కన్సల్టెంట్ బాటలో జగన్
- 'ఆంధ్రజ్యోతి'కి నారా లోకేశ్ ఇంటర్వ్యూ
- రాష్ట్ర మంత్రిగా వంద రోజులు పూర్తి

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే తెలుగుదేశం పార్టీ 140 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధిస్తుంది' అని ఐటీ, పంచాయతీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేనలతో కలిసే జనంలోకి వెళ్తామని స్పష్టం చేశారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తనంత తానుగా ప్రధానిని కలిసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థికి బేషరతు మద్దతిస్తానని ప్రకటించారని, అంతమాత్రాన వైసీపీ బీజేపీతో కలిసినట్లు కాదన్నారు. రాష్ట్ర ప్రగతికి కేంద్రం సహకరిస్తోందని, నిధుల విడుదలలో కాస్త ఆలస్యం కావచ్చుని.. అంతమాత్రాన

మిగతా 11వ పేజీలో...

ఈ-బెట్‌తో ఫట్!



- ప్రాణాలు పోయినా ఆగని ఆట
- ఈ బెట్టింగులకు ఈజీ టార్గెట్
- ఖేల్ 11, విన్‌క్యాష్ డైలీలో పందాలు
- ఆండ్రాయిడ్‌లో యాప్‌లతో వలలు
- చిక్కుతున్నవారంతా 30ఏళ్ల వారే
- చెల్లింపులకు ఈ-వ్యాలెట్ల వాడకం
- సెల్‌ఫోన్‌లతో లింకులో బుకీలు
- పల్లెకీ పాకిన బెట్టింగు వ్యసనం

2

బెట్టింగ్ డొంక కదులుతోంది

- పోలీసుల అదుపులో 60 మంది బెట్టింగ్ రాయుళ్లు
- పోలీసు విచారణలో నెల్లూరు కార్పొరేషన్ వైసీపీ ఫ్లోర్ లీడర్
- బెట్టింగ్ నిర్వాహకులకు ఫైనాన్స్
- నేడు అరెస్టులు చూపే చాన్స్

75 వేల మంది టీచర్లకు

స్థానచలనం

2

- సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులే ఎక్కువ
- 40% అంగవైకల్యమంటూ అక్రమాలు

విద్యార్థులకు

డిటెన్షనే!

13

- 5, 8 తరగతులకు వర్తింపు
- 20 అంతర్జాతీయ విద్యాసంస్థలు
- ఎన్‌ఆర్‌ఐలకు ప్రాక్సీ ఓటింగ్
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

కన్నడ మంత్రికి ఐటీ షాక్

- బెంగళూరు, ఢిల్లీ సహా 39 చోట్ల ఆదాయ పన్ను శాఖ అధికారుల సోదాలు
- 12 కోట్ల నగదు. ఆస్తుల పత్రాలు స్వాధీనం.. శివకుమార్‌పై కేసు నమోదు
- గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్యాంపు పెట్టింది ఈయన రిసార్టులోనే
- ఆ శిబిరం నుంచే మంత్రిని బెంగళూరు తీసుకెళ్లిన ఐటీ అధికారులు
- రాజ్యసభ ఎన్నికల దృష్టితోనే దాడులు: కాంగ్రెస్.. పార్లమెంటులో రచ్చ

13



బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న మంత్రి డీకే శివకుమార్ నివాసం

‘డ్రగ్స్ నౌక’ వేటలో ఆ 32 గంటలు..

ఇంటెలిజెన్స్ సమాచారంతో అప్రమత్తం.. 12గంటలు డార్నియర్ విమానాల ద్వారా వెంబడించాం.. 3500 కోట్ల డ్రగ్స్ పట్టుకోవడంలో అనుక్షణం ఉత్కంఠ

‘ఆంధ్రజ్యోతి’తో కోస్ట్‌గార్డ్ ఏడీజీ మూర్తి



దేశ నౌకా చరిత్రలో తొలిసారి కోస్ట్‌గార్డ్ 1500 కిలోల హెరాయిన్‌ను పట్టుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ రూ. 3,500 కోట్లు. రెండు రోజుల క్రితం ముగిసిన ఈ ‘ఆపరేషన్ హెరాయిన్’ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం కలిగిస్తోంది. ఆ ఆపరేషన్‌ను ఎలా నిర్వహించారన్న విషయాన్ని కోస్ట్‌గార్డ్ అదనపు డైరెక్టర్ జనరల్ వీఎస్ఆర్ మూర్తి ‘ఆంధ్రజ్యోతి’ ఇంటర్వ్యూలో వివరించారు.

ఇంత భారీ ఆపరేషన్ ఎలా నిర్వహించారు?

32 గంటలు.. మూడు నౌకలు.. మూడు డార్నియర్ విమానాలు.. ఒక హెలికాప్టర్.. అనుక్షణం టెన్షన్. గత నెల 27న సాయంత్రం 4 గంటలకు మాకు ప్రిన్స్ అనే ఒక చిన్న నౌకలో హెరాయిన్ వస్తోందనే సమాచారం అందింది. ప్రిన్స్‌ను వెతకటానికి సముద్రపవన్, అరంజయ్, అంకిత్ అనే మూడు నౌకలను సిద్ధం చేసి పంపాం. ఒక డోర్నియర్ విమానాన్ని కూడా నిఘాకు పంపాం. పోరుబందర్‌కు దాదాపు 450 కిలోమీటర్ల దూరంలో ఆ నౌకను శాటిలైట్ ఫోన్ సిగ్నల్స్ ద్వారా గుర్తించగలిగారు. నౌకను దాదాపు 12 గంటల పాటు డార్నియర్ విమానంతో పాటు, మూడు నౌకలు గుట్టుగా వెంబడించాయి. 29న మధ్యాహ్నం కోస్ట్‌గార్డ్ సిబ్బంది ప్రిన్స్‌ను అడ్డగించారు. తీరా ఆ నౌక పేరు ప్రిన్స్ అని కాకుండా హెన్రీ అని ఉంది. కోస్ట్‌గార్డ్ అధికారులు నౌక మీదకు వెళ్లారు. కానీ డ్రగ్స్ దొరకలేదు. తాము భావనగర్‌లో ఉన్న షిప్ బ్రేకింగ్ యూనిట్‌కు వెళ్తున్నామని.. అందులోని వాళ్లు చెప్పారు. మా వాళ్లకు అనుమానం తొలగిపోలేదు. వారి దగ్గర ఉన్న పత్రాలను పరిశీలిస్తే.. నౌక పేరు ప్రిన్సే అని తేలింది. నౌకను పోరుబందర్ పోర్టుకు తీసుకువచ్చారు. ముందే నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డుకు, ఇతర నిఘా సంస్థలకు సమాచారాన్ని అందించాం. నౌకను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వారు హెరాయిన్‌ను ప్యాకెట్ల రూపంలో వాటర్ పైపులు, ట్యాంకుల్లోను దాచారు. వాటర్ ట్యాంకుపైన మరొక తొడుగు(షెల్) నిర్మించారు. వాటర్ ట్యాంకు పైభాగం.. షెల్‌కు మధ్యనున్న భాగంలో హెరాయిన్‌ను ఉంచారు.

డ్రగ్స్ సమస్య ఎక్కడ ఎక్కువ?



రూ.3500 కోట్ల విలువైన హెరాయిన్‌తో పట్టుబడిన ప్రిన్స్ నౌక

మిగతా ప్రాంతాలతో పోలిస్తే పశ్చిమ తీరం చాలా సెన్సిటివ్. గుజరాత్, మహారాష్ట్ర తీరాలను జాగ్రత్తగా గస్తీ కాయాలి. పొరుగు దేశం నుంచి శత్రువులు ఈ తీరం నుంచే చొరబడటానికి.. డ్రగ్స్ రవాణా చేయటానికి ప్రయత్నిస్తూ ఉంటారు. తూర్పు తీరంలో తమిళనాడు, ఒరిస్సా ప్రాంతాల్లో సముద్రం ద్వారా గంజాయి రవాణా అవుతూ ఉంటుంది.

గస్తీలో ఎదురయ్యే సవాళ్లేమిటి?

మనకు 7,500 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. 200 నాటికల్ మైళ్ల వరకూ సముద్ర జలాలపై మనకు హక్కులున్నాయి. వీటిన్నింటినీ లెక్కపెడితే.. దాదాపు 20 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని గస్తీ కాయాలి. కోస్ట్‌గార్డ్ దగ్గర 129 గస్తీనౌకలు, బోట్లు, 60 విమానాలు ఉన్నాయి. ముంబై దాడుల తర్వాత సముద్ర ప్రాంతాల్లో నిఘా కోసం 49 రాడార్ వ్యవస్థలతో కోస్టల్ సర్వైలెన్స్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయగలిగాం. వైటల్ ఏరియా(వీఏ), వైటల్ పాయింట్స్(వీపీ) అనే 2 అంశాలకు కోస్ట్‌గార్డ్ ప్రాముఖ్యమిస్తుంది. వైటల్ ఏరియా అంటే ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన ప్రాంతాలు. వైట ల్ పాయింట్స్(వీపీ) అంటే.. కీలకమైన ఆస్తులున్న ప్రాం తాలు. ముంబై సమీపంలోని కల్పాకం, వైజాగ్ సమీపంలోని నౌకాదళ స్థావరాలు, కాకినాడ సమీపంలో చమురు ఉత్పత్తి, శుద్ధి కేంద్రాలు ఈ కోవలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా నిఘా పెడుతూ ఉంటాం.

- స్పెషల్ డెస్క్

ఈ ఆపరేషన్ విజయవంతం కావటంలో దోహదం చేసిన అంశాలేవి?

నిఘా సంస్థలు అందించిన సమాచారమే! దీనిని యాక్షనబుల్ ఇంటెలిజెన్స్ అంటాం. అంటే కచ్చితమైన సమాచారం అందించటం అన్నమాట. దీంతో పాటుగా కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించారు. ఆపరేషన్ గురించి ప్రిన్స్‌లో ఉన్నవారికి ఏ మాత్రం అనుమానం వచ్చినా డ్రగ్స్‌ను సముద్రంలో విసిరేస్తారు. అప్పుడు వారు ఎవరి కోసం వాటిని తీసుకువెళ్తున్నారో చెప్పలేం. అలాగే కోస్ట్‌గార్డ్ నౌకలు, విమానాల మధ్య సమన్వయం.. ఇలా అనేక అంశాలు ఉపయోగపడ్డాయి. ఈ ఆపరేషన్‌లో మూడు నౌకలు 96 గంటలపాటు, మూడు డార్నియర్ విమానాలు 28 గంటలపాటు, ఒక హెలికాప్టర్ 6 గంటలపాటు పనిచేశాయి.

గంటలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి



కొత్తవలస, ఆగస్టు 2: విజయనగరం జిల్లా కొత్తవలస రైల్వేస్టేషన్‌లో 4, 5 ప్లాట్‌ఫారాలకు వెళ్లేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కేవలం గంటలోనే ఏర్పాటు చేశారు. పరికరాలు, సామాన్లు, యంత్రాలను రైల్వే సిబ్బంది ముందే సిద్ధం చేసుకున్నారు. విశాఖ నుంచి భారీ క్రేన్‌ను తీసుకొచ్చి ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం నుంచే ఆపరేట్ చేశారు. ఉదయం 9 గంటల నుంచి 10 వరకు రైళ్ల రాకపోకలు లేకుండా చేశారు. విద్యుత్ సరఫరా కూడా నిలిపేశారు.

కారు డిక్కీలో తుపాకీ..

- డ్రైవర్ సీటు కింద తూటాలు!
- మహారాష్ట్ర వ్యాపారిపై తిరుమలలో కేసు

తిరుమల, ఆగస్టు 2: తిరుమలకు ముఖద్వారమైన అలిపిరిలో బుధవారం పిస్టల్, బుల్లెట్లు కలకలం రేపాయి. భద్రతా తనిఖీల్లో భాగంగా మహారాష్ట్రకు చెందిన ఓ కారులో ఇవి బయటపడ్డాయి. అయితే, నిబంధనలకు విరుద్ధంగా తీసుకురావడంపై విచారణ జరిపారు. టీటీడీ సీవీఎస్వో రవికృష్ణ, ఏఎస్పీ మురళీకృష్ణ తెలిపిన వివరాలు.. మహారాష్ట్రలోని పుణేకి చెందిన విజయ్‌మానే శ్రీవారి దర్శనార్థం బుధవారం వేకువ జామున కారులో అలిపిరి చేరుకున్నారు. కుటుంబ సభ్యలను కారులో తిరుమలకు రమ్మనిచెప్పి.. తనకు మొక్కు ఉండటంతో ఆయన కాలిబాటన బయలుదేరారు. ఉదయం 7 గంటలకు వీరి కారు అలిపిరి చెక్‌పాయింట్ వద్దకు వెళ్లగా భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. డ్రైవర్ సీటు కింద 14 రౌండ్ల బుల్లెట్లను గుర్తించారు. డిక్కీలో పిస్టల్ లభ్యమైంది. డ్రైవరు, విజయ్‌మానే కుటుంబ సభ్యులను విచారించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. విజయ్‌మానే తిరుమలకు చేరాక విజిలెన్సు అధికారులు మాట్లాడారు. పిస్టల్‌కు లైసెన్సు ఉందని ఆయన తెలిపారు. అనంతరం కుటుంబీకులను అలిపిరి నుంచి కొండపైకి పంపారు. ఈ కేసును రెండో పట్టణ పోలీసులకు అప్పగించారు. వారు విజయ్‌మానేను విచారించగా.. మహారాష్ట్రలో అతను వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈయన తండ్రి శరత్‌మానే మహారాష్ట్రలో రిటైర్డ్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ అని తెలిసింది. అయితే, పిస్టల్‌ను ఆ రాష్ట్రంలోనే వినియోగించాలని లైసెన్సులో ఉన్నట్లు తెలియడంతో కేసు నమోదు చేశారు.



మహారాష్ట్ర భక్తులు వచ్చిన కారు, తిరుమలలో విజయ్‌మానే. (ఇన్‌సెట్) పిస్టల్, బుల్లెట్లు

ఈ - బెట్‌తో ఫట్

- ఆండ్రాయిడ్‌లో యాప్‌లతో వలలు
- చిక్కుతున్నవారంతా 30ఏళ్ల వారే..
- సెల్‌ఫోన్‌లతో లింకులో బుకీలు
- పల్లెకీ పాకిన బెట్టింగు వ్యసనం



అమరావతి/విజయవాడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంటులో ఫ్లాటు అద్దె కు తీసుకోవడం.. ఎదురుగా ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేసుకోవడం.. లెక్కలు రాయడానికి గుమస్తాను కుదుర్చుకోవడం.. పరిచయం ఉన్న వాళ్లను పందెం కడదాం రా... అంటూ తీసుకుపోవడం! ఇది క్రికెట్ బెట్టింగ్‌లో కాలం చెల్లిన పద్ధతి. పందెం రూటు మారింది. అమ్మానాన్నలు ముచ్చటపడి కొని ఇచ్చిన ఆండ్రాయిడ్ ఫోన్లు బెట్టింగ్‌ను ‘ఆన్‌లైన్’లో పెడుతున్నాయి. అరచేతిలో ఆండ్రాయిడ్‌పై ఆడడానికి, ఆడించడానికి బొట్టు బిళ్లల్లాంటి యాప్‌లను తీసుకొస్తోంది. మొన్నటి వరకు క్రికెట్‌పైనే సాగిన బెట్టింగులు.. ఇప్పుడు కబడ్డీ వంటి జాతీయ క్రీడలకూ పాకింది. బెట్ 365. కామ్, బెట్‌వే, 888 స్పోర్ట్స్, లాడ్‌బ్రోక్స్, విలియమ్ హిల్ అండ్ స్కైబెట్ వంటి వెబ్‌సైట్లలో యువత జోరుగా బెట్టింగ్‌లు కాస్తున్నారు. వీరిలో 20-30 ఏళ్ల లోపు యువకులే ఎక్కువగా ఉంటున్నారు. విద్యార్థులే బెట్టింగ్ వెబ్‌సైట్లలో ఖాతాలు సృష్టించుకుని.. యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని పరుగులు, బంతులు, హెడ్ అండ్ టాస్‌లు, వికెట్లు, క్యాచ్‌లు, ఫోర్లు, సిక్స్‌లు.. ఇలా అవకాశం ఉన్న అన్నింటిపైనా పందెం కాస్తున్నారు. వీరికీ, బుకీలకు ఎక్కడా ముఖపరిచయం గానీ, వ్యక్తిగత పరిచయం గానీ ఉండదు. సర్వం ఆన్‌లైన్ లావాదేవీలే. క్లాస్ రూంలా, స్నేహితులతో కలయికలా, ఇం ట్లో కుటుంబ సభ్యులతో బాతాఖానీలా.. గర్ల్‌ఫ్రెండ్‌తో చాటింగులా.. ఇలా ఎక్కడ, ఎవరితో ఉన్నా చేతిలోని ఆండ్రాయిడ్ ఫోన్‌లో పందెం ఆగదు. ఈజీ మనీ పరుగు నిలవదు.

ఆన్‌లైన్‌లోనే హాయ్.. హాయ్‌లు..

ఒక ఓవర్‌లో బ్యాట్స్‌మన్ చేసే పరుగులపై పందెం కడితే ఎలా ఉంటుంది? బౌలర్ ఫలానా ఓవర్‌లో వికెట్ తీస్తాడని బెట్ పెడితే బాగుంటుందా? ఫీల్డర్ క్యాచ్ పడతాడని పందెం పెడితే మంచిదా? బెట్టింగ్ బాబులకు ఇలాంటి సందేహాలేన్నో. మనం వంద రూపాయలు పందెంలో పెడితే అది మూడంతలై రావాలన్నది పందెం రాయుళ్ల ఆలోచన. ఇలాంటి సందేహాలను నివృత్తి చేయడానికి కొన్ని సామాజిక మాధ్యమాలు పుట్టుకొచ్చాయి. బెట్ టిప్స్ లైవ్, క్రికెట్ బెట్ టిప్స్, ఫ్రీ క్రికెట్ బెట్ టిప్స్, క్రికెట్ బెట్టింగ్ విన్నింగ్ టిప్స్ వంటి యాప్‌లు నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. వీటితోపాటు పేమెంట్ గేట్‌వే యాప్‌లైన పేటీఎం, పేయూ, ఫ్రీచార్జ్ వంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని చేతి చమురు వదల్చుకుంటున్నారు. అలాగే, ఏ రోజు ఏ ఆటపై పందెం కట్టాలి... ఏయే టిప్స్ ఉపయోగించి పందెం కట్టాలి...ఎలా కట్టాలన్న విషయాలపై చర్చించుకోవడానికి వాట్స్ యాప్, టెలిగ్రాం, ఫేస్‌బుక్‌లో గ్రూపులు సృష్టించుకుంటున్నారు. బెట్టింగ్ బాబులంతా గ్రూపు అయి.. ఆన్‌లైన్‌లో బుకీలను కలుస్తున్నారు. చెల్లింపులూ అంతే! అంతర్జాతీయ మార్కెటింగ్ గేట్‌వేలు అయిన నెట్‌ల్లర్, స్క్రిల్ ద్వారా బుకీలకు డబ్బులు పంపుతున్నారు. పైగా పెద్ద నోట్ల రద్దు తర్వాత ఆన్‌లైన్ చెల్లింపుల రద్దీ పెరిగిపోయింది. అయితే, దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని విజయవాడ సైబర్ నేర విభాగం అధికారులు తెలిపారు.

‘లైన్’లోకి ఇలా..

కింది స్థాయిలో బెట్టింగ్ కట్టే వారిని బుకీల భాషలో ఫంటర్స్ అంటారు. ఆపైన సబ్ బుకీలు లేదంటే బోర్డ్స్ ఉంటాయి. మెయిన్ బుకీలు ఇతర రాష్ట్రాల వారితో సంబంధాలు పెట్టుకుంటారు. వారు విదేశీ బుకీలతో ఒప్పందం కుదుర్చుకుంటారు. మెయిన్ బుకీల కింద ఉండే సబ్ బుకీలు బోర్డును ఏర్పాటు చేసుకుంటారు. వీరు ఫోన్ చేయగానే బోర్డు వద్ద ఉన్న వ్యక్తి.. వివరాలు నమోదు చేసుకుంటాడు. కింది స్థాయిలో ఉన్న ఫంటర్స్, సబ్ బుకీలు, వారి కింద ఉండే బుకీలతో ఒప్పందాలు కుదుర్చుకొని బెట్టింగ్స్ కాస్తుంటారు. ఒప్పందాలు చేసుకొనేటప్పుడే కొంత డబ్బు డిపాజిట్ చేయించుకొని.. సంబంధాల కోసం సెల్‌ఫోన్ చేతికి ఇస్తారు. కొందరు మ్యాచ్ మ్యాచ్‌కు బెట్టింగ్స్ కాస్తుంటే, మరికొందరు ఓవర్‌కు, బంతి బంతికి బెట్టింగ్స్ కాస్తుంటారు. ఉదాహరణకు భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరుగుతుంటే భారత్‌పై ఫంటర్స్ మొగ్గు చూపుతారు. భారత్ గెలిస్తే రూ. 10వేలుకు రూ.5వేలు ఇస్తారు. దీనిని ‘ఈటింగ్’ లేక తక్కువకు ఎక్కువ అని అంటారు. అదే పాకిస్తాన్ గెలిస్తే రూ. 5వేలకు రూ.10వేలు ఇస్తారు. దీన్ని ‘ప్లేయింగ్’ లేక ఎక్కువకు తక్కువ అని అంటారు. ఇక..మ్యాచ్‌లో విన్నర్, లూసర్ టీమ్‌ల వైపు నిలిచి ఆడేది ‘ఫ్యాన్సీ’. ఇందులో ఎక్కువగా పంటర్లు నష్ట పోతున్నారు. డబ్బులు పోగొట్టుకున్న యువత దొంగతనాల వైపు మళ్లడమో, ఆత్మహత్య చేసుకోవడమో జరుగుతోంది. ఒకవేళ ఫంటర్ గెలిస్తే నగదు రూపంలో డబ్బు చెల్లిస్తారు.

బెట్టింగ్ డొంక

కదులుతోంది..!

- పోలీసుల అదుపులో 60 మంది బెట్టింగ్ రాయుళ్లు
- నెల్లూరు కార్పొరేషన్ వైసీపీ ఫ్లోర్ లీడర్ రూప్‌కుమార్‌ను విచారిస్తున్న పోలీసులు

అమరావతి/నెల్లూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్‌తో సామాన్యుల జీవితాలు రోడ్డున పడుతుంటే.. మరోవైపు బెట్టింగ్ డబ్బులతో రాజకీయ నేతలు తమ జేబులు నింపుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్‌తో సంబంధమున్న వైసీపీ నేత, నెల్లూరు కార్పొరేషన్‌లో వైసీపీ ఫ్లోర్ లీడర్ రూప్‌కుమార్ యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. బెట్టింగ్ నిర్వాహకులకు రూప్‌కుమార్ ఫైనాన్స్ చేశారన్న ఆరోపణలపై పోలీసులు ఆయన్ను విచారిస్తున్నారు. గతంలో స్వయంగా బెట్టింగ్‌లకు పాల్పడి రూప్‌కుమార్ భారీగా నష్టపోయినట్లు పోలీసువర్గాలు తెలిపాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకొనేందుకు బెట్టింగ్ నిర్వాహకులకు రూప్‌కుమార్ తన బంధుమిత్రుల పేరుతో భారీ వడ్డీలకు ఫైనాన్స్ చేస్తున్నాడని ఆ వర్గాలు వివరించాయి. మరోవైపు అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణ సింగ్ పోలీసుల విచారణలో పలువురు పోలీసు సిబ్బంది, రాజకీయ నాయకుల పేర్లను వెల్లడించినట్లు సమాచారం. ఇందులో వైసీపీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల బంధుమిత్రులు, అధికార పార్టీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, వారి అనుచరులు ఉన్నారు. కృష్ణ సింగ్ ఇచ్చిన సమాచారం ఆధారంగా.. పొదలకూరుకు చెందిన మన్నం శ్యాం ప్రసాద్, బుచ్చికి చెందిన అరుణ్‌కుమార్, నెల్లూరుకి చెందిన నాగార్జునరెడ్డి, జయ, రవి, షంషీర్, శభాష్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, గతంలో జిల్లా పోలీసు బాస్‌గా పని చేసి న ఐపీఎస్ అధికారి అండదండలతో జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ లు, పేకాటలు జోరుగా సాగాయనే విమర్శలు ఉన్నాయి. కాగా, బుకీలు, పంటర్లను గురవారం అరెస్టు చూపే అవకాశం ఉంది.

పరారీలో క్రికెట్ బుకీ రవి!



క్రికెట్ బుకీ కృష్ణ సింగ్ (పసుపు టీ షర్టు), రవి(పసుపు చొక్కా)

అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణ సింగ్‌ను అరెస్ట్ చేసిన నెల్లూరు పోలీసులు అతని ప్రధాన అనుచరుడు రవి కోసం గాలిస్తున్నారు. కృష్ణ సింగ్‌ను నెల్లూరు పోలీసులు బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారని తెలియగానే రవి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. పోలీసుల విచారణలో కృష్ణ సింగ్ వెల్లడించిన వివరాలతో నెల్లూరు జిల్లాకు చెందిన అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు వణికిపోతున్నారు. ఇప్పటికే 67మంది జాతకాలు పోలీసుల చేతిలో ఉండగా కృష్ణసింగ్‌కు ప్రధాన అనుచరుడైన రవి పట్టుబడితే మరికొంత మంది పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు.

---

75 వేల మంది టీచర్లకు స్థానచలనం

సెకండరీ గ్రేడ్ వారే ఎక్కువ

బాలికా విద్యాలయాలకు పురుష టీచర్లు

40% అంగవైకల్యాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలు

అమరావతి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల బదిలీల పర్వం తుది అంకానికి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 75 వేల మందికి పైగా ఉపాధ్యాయులకు స్థాన చలనం కలగనుంది. దీనిలో సింహభాగం సెకండరీ గ్రేడ్ టీచర్లే ఉండడం గమనార్హం. ఒక ప్రదేశంలో 8 విద్యా సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన టీచర్లు, 5 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన హెడ్మాస్టర్లు తప్పనిసరిగా బదిలీ కావాలన్న నిబంధన ఉండటంతో వారందరికీ స్థానచలనం కలుగనుంది. అలాగే రేషనలైజేషన్ కారణంగా పోస్టులు రద్దు కావడంతో సంబంధిత టీచర్లకు కూడా స్థానచలనం అనివార్యంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ కోసం 1,05,957 మంది ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు దరఖాస్తు చేసుకున్నారు. దీనిలో తప్పని సరి బదిలీ అయ్యే వాళ్లు, రేషనలైజేషన్ కారణంగా బదిలీ అయ్యే వాళ్లు సుమారు 59,970 మంది ఉన్నారు. రిక్వెస్ట్ బదిలీ కోసం 45,987 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే వీరిలో చాలా తక్కువ మందినే బదిలీ చేశారు. విశాఖ, విజయనగరం, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో అన్ని సబ్జెక్టుల్లో టీచర్ల కౌన్సెలింగ్ పూర్తయింది. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో బుధవారం రాత్రికి కౌన్సెలింగ్ పూర్తవుతుందని సమాచారం. ఇక, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో గురువారం నాటికి బదిలీల వ్యవహారం ముగియనుంది. అంటే, 11 జిల్లాల్లో టీచర్ల బదిలీ లు పూర్తయ్యాయి.

ఒకే ప్లేస్‌కు ఇద్దరు ముగ్గురు!: కొన్ని చోట్ల ఒకే స్థానానికి ఇద్దరు లేదా ముగ్గురు టీచర్లు వెళ్లినట్లు తెలిసింది. ఒక ఖాళీని ఓ టీచర్‌కు కేటాయించిన వెంటనే దాన్ని రద్దు చేయాల్సి ఉంది. కాగా పొరపాటున ఆ ఖాళీని బ్లాక్ చేయకుండా అలాగే ఉంచడం వల్ల మరికొందరు సదరు ప్లేసుని కోరుకునేందుకు అవకాశం ఏర్పడింది. మరికొన్ని చోట్ల బాలికల ఉన్నత పాఠశాలలకు పురుష ఉపాధ్యాయులను కేటాయించినట్లు వార్తలు వచ్చాయి. ఉదాహరణకు గుంటూరు జిల్లాలోని వినుకొండ, సత్తెనపల్లి, మాచెర్లల్లోని బాలికల ఉన్నత పాఠశాలలకు పురుష టీచర్లను కేటాయినట్లు సమాచారం. 40% అంగవైకల్యాన్ని అడ్డుపెట్టుకుని కొందరు టీచర్లు అక్రమ బదిలీలకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ తరహా కేసులు గుంటూరులో వెలుగు చూశాయి. రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్ కోరుకున్న అభ్యర్థులకు ప్లేసు కేటాయించిన సందర్భంలో ఏర్పడే ఖాళీలను డిస్‌ప్లే చేయాల్సి ఉంది. కానీ పలుచోట్ల ఆయా ఖాళీలు వెంటనే డిస్‌ప్లే కాలేదు. ఫలితంగా కొందరు టీచర్లు నష్టపోయినట్లు సమాచారం. కొందరు టీచర్లు కావాలని కౌన్సెలింగ్‌కు గైర్హాజరవుతున్నట్లు తెలుస్తోంది. సదరు టీచర్లు డీఈవో పూల్‌లోకి వెళతారు. బదిలీలు ముగిసిన తర్వాత డీఈవోలు వారికి ప్లేసు కేటాయించాలి. కానీ కడప, అనంతపురం జిల్లాల్లో కొందరు టీచర్లు కావాలని గైర్హాజరై.. తర్వాత డీఈవోలతో మాట్లాడుకుని మంచి స్థానం పొందుతున్నారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
విజయనగరం	24.0	34.0
హైదరాబాద్	24.3	33.7
అనంతపురం	25.0	37.0
విజయవాడ	25.2	35.2
కర్నూలు	25.8	35.5
గుంటూరు	26.0	34.0
విశాఖపట్నం	24.8	35.4

చెదురుమదురు వర్షాలు

విశాఖపట్నం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తమిళనాడుకు ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో తమిళనాడు, దానికి ఆనుకుని రాయలసీమ, దక్షిణ కోస్తాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. మిగిలిన ప్రాంతాల్లో చెదురుమదురు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత కొనసాగుతుంది. పడమర గాలులతో అనేకచోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. బుధవారం తిరుపతిలో 38 డిగ్రీలు నమోదైంది. ఇక కోస్తా పరిసరాల్లో వచ్చే మూడు నాలుగు రోజుల్లో ద్రోణులు బలపడే అవకాశం వుందని వాతావరణ అధికారి ఒకరు అంచనా వేశారు.



దేశంపై పట్టు కోసం మోదీ, ఆరెస్సెస్ యత్నం

కాంగ్రెస్, బీజేపీ-ఆరెస్సెస్ మధ్య ఓ ప్రధానమైన తేడా ఉంది. ఇలానే చేయాలి అని వారు చెబుతుంటారు. మనం వింటాం కానీ ప్రజలు చెప్పిందే చేస్తాం. పార్లమెంట్‌లో ఎంత తక్కువ చర్చ జరిగితే మోదీకి అంత ఇష్టం. దేశాన్ని గుప్పిట పెట్టుకొని నియంతృత్వం చలాయించాలన్నది ఆరెస్సెస్, మోదీ ఆలోచన.

-రాహుల్ గాంధీ



దేవుడు వదిలేసిన రాష్ట్రంలా కేరళ

కేరళలో గడచిన 17 నెలల్లో 17మంది బీజేపీ, ఆరెస్సెస్ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. రాజకీయ ప్రత్యర్థులను తాలిబన్ల తరహాలో హతమారుస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే దేవుడి స్వస్థలంలా ఉండే కేరళ.. దేవుడు వదిలేసిన రాష్ట్రంగా మారిపోయింది.

- మీనాక్షి లేఖి

న్యుమోనియా, సెప్సిస్ ఇన్ఫెక్షన్లతో గుండెపోటు

లండన్, ఆగస్టు 2: న్యుమోనియా(ఊపిరితిత్తులలో మంట), సెప్సిస్ ఇన్ఫెక్షన్లతో గుండె పోటు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని స్వీడన్‌కు చెందిన ఒరెబ్రో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యాధుల ఇన్ఫెక్షన్లు సోకిన వారిలో రెండో ఏడాది 2.47రెట్లు హృద్రోగ ముప్పు ఎక్కువ అవుతుందని, మడో ఏడాది 2.12 రెట్లు మరింత అధికమవుతుందని తమ పరిశోధనల్లో తేలిందని వెల్లడించారు. 1952 నుంచి 1956 మధ్య జన్మించిన 2,36,739 మందిని అధ్యయనం చేశామని వివరించారు.

డైటింగ్ చేస్తున్నారా.. కృత్రిమ స్వీట్‌నర్లు వద్దు!

మెల్‌బోర్న్, ఆగస్టు 2: ఆహార నియంత్రణ(డైటింగ్) పాటించే వాళ్లు కృత్రిమ స్వీట్‌నర్లను వాడొద్దని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వాటితో ఒంట్లోకి అధిక కేలరీలు చేరతాయని ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. తమ పరిశోధనల్లో కృత్రిమ తీపినిచ్చే పదార్థాల వల్ల శరీర బరువు ఎక్కువగా పెరిగినట్లు వెల్లడైందని తెలిపారు. ఈ స్వీట్‌నర్లు జీవక్రియపై తీవ్ర ప్రభావం చూపుతాయని వెల్లడించారు.

ఏపీ భవన్ ఆర్సీగా ప్రవీణ్ ప్రకాశ్

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1994 బ్యాచ్‌కు చెందిన ప్రవీణ్ రాష్ట్రంలో అనేక కీలక పోస్టుల్లో పనిచేసి రెండేళ్ల క్రితం డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసుల్లో చేరారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖలో సంయుక్త కార్యదర్శి హోదాలో స్వచ్ఛ భారత్ పథకానికి ఇన్‌చార్జిగా ఉన్న ఆయనను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే తిరిగి రాష్ట్ర సర్వీసుకు పంపించింది.

విశాఖలో సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్రం

అమరావతి, ఆగస్ట్ 2 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో సైన్స్ అండ్ టెక్నాలజీ డిమానిస్ట్రేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. రూ.100కోట్ల ఖర్చుతో ఏర్పాటయ్యే ఈ సెంటర్‌కు మొత్తం నిధులు కేంద్రమే భరిస్తుందని చెప్పారు. ఇప్పటి వరకూ పంజాబ్, కర్ణాటకలో మాత్రమే ఇలాంటి కేంద్రాలున్నాయని, రాష్ట్రానికి వస్తున్న ఈ సెంటర్ దేశంలో మూడోది అవుతుందన్నారు. వాతావరణం, జల సంరక్షణ తదితర అంశాలకు సంబంధించిన పరిస్థితులను ఎప్పటికప్పుడు ఈ కేంద్రం ద్వారా అంచనా వేయవచ్చని మంత్రి వివరించారు.

అన్ని నియోజకవర్గాల్లో బీసీ హాస్టళ్లు

- సీఎం అంగీకారం: అచ్చెన్నాయుడు
- వసతి గృహాల మెస్ చార్జీల పెంపుపై త్వరలో ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్న

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో బీసీ సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపినట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి బీసీ సంక్షేమశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటికే 34 రెసిడెన్షియల్ వసతి గృహాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే మరో 81 అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. వెనుకబడిన తరగతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు విస్తృత స్థాయిలో అవగాహన పెంపొందించాలని అధికారులకు పిలుపునిచ్చారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వసతి గృహాల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని నూరు శాతం తప్పనిసరిగా అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 25 శాతం హాస్టళ్లలో ఈ విధానాన్ని అమలు చేస్తుండగా కృష్ణాజిల్లాలో 45శాతం బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమం, కాపు సంక్షేమంతో పాటు వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ అధ్యక్షులు ఒకే వేదికపైకి రావడం ఆనందంగా ఉందన్నారు. వసతి గృహాల మెస్ చార్జీల పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులకు కూడా జిల్లా స్థాయిల్లోనే శిక్షణ కార్యక్రమాల ఏర్పాటుకు చొరవ చూపాలని ఆ శాఖ కార్యదర్శికి మంత్రి సూచించారు.



విద్యార్థులతో మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ మోహన్

సీఏ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ ప్రభంజనం

గుంటూరు(విద్య), ఆగస్టు 2: జాతీయ స్థాయిలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ అఫ్ ఇండియా(ఐసిఎఐ) ప్రకటించిన సీఏ ఐపీసీసీ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో తొలి 50 ర్యాంకుల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు 9 ర్యాంకులు కైవసం చేసుకున్నారని వెల్లడించారు. బి. నీరజ్ 16వ ర్యాంకు, నవీన్‌కుమార్ 23, నిఖిల్‌కుమార్‌రెడ్డి 27, కె. వెంకటేశ్వరరెడ్డి 32, ఇ. నరేష్ బాబు 34, కె. గిరిష్‌నాగ 35, బి. రవితేజ 39, బి. సుభాష్ 40, ఎం. అభిషేక్ 42 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జాతీయ స్థాయిలో 20 శాతం ర్యాంకులు మాస్టర్‌మైండ్స్ విద్యారులవే అన్నారు.

'వ్యాట్ వసూలు చేయొద్దు'

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాల రిజిస్ట్రేషన్లకు వ్యాట్‌ను వసూలు చేయవద్దని వాణిజ్య పన్నులశాఖ రిజిస్ట్రేషన్ల శాఖకు సూచించింది. జీఎస్టీ అమల్లోకి రాకముందు (2017 జూన్ 30లోపు) పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, వాణిజ్య భవనాలపై మాత్రమే వ్యాట్ వసూలు చేయాలని పేర్కొంది.

జూనియర్ కాలేజీల అఫిలియేషన్ ఫీజు తగ్గింపు

ప్రైవేట్ జూనియర్ కాలేజీల అఫిలియేషన్, ఇన్‌స్పెక్షన్ ఫీజులను ప్రభుత్వం తగ్గించింది. గతంలో వీటిని ఏకంగా 300 శాతం వరకూ పెంచగా.. ఇప్పుడు దాన్ని 50 శాతానికి తగ్గించారు. దీంతో 2016-17 విద్యా సంవత్సరంలోని ఫీజులతో పోలిస్తే ఈ పెరుగుదల 50 శాతమే. అఫిలియేటెడ్ ప్రైవేట్ జూనియర్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అభ్యర్థనమేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి గంటా తెలిపారు.

కాలేజీల స్టేటస్ చూసుకుని చేరండి

- ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో చేరే విద్యార్థులకు ఎంసీఐ సూచన

విజయవాడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీలు క్యాపిటేషన్ ఫీజు అడగడం, కామన్ కౌన్సెలింగ్ లేకుండా ఎంబీబీఎస్, బీడీఎస్‌లో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం చట్టవిరుద్ధమని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) వెల్లడించింది. క్యాపిటేషన్ ఫీజు అడిగిన కాలేజీలపై వేటు వేస్తామని హెచ్చరించింది. ఇదే సమయంలో కాలేజీల్లో చేరేముందు వాటి స్టేటస్‌ను తెలుసుకోవాలని, అనుమతి ఉందా, ఎన్నిసీట్లు ఉన్నాయనే దానిపై అవగాహన కల్పించుకోవాలని విద్యార్థులకు సూచించింది. మోసపోకుండా ఉండేందుకు తమ వెబ్‌సైట్‌లో ఎంసీఐ సూచించింది.

నేటి నుంచి ముద్రగడ పాదయాత్ర!

- అడ్డుకుంటామంటున్న పోలీసులు

జగ్గంపేట/కిర్లంపూడి, ఆగస్టు 2: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మళ్లీ సిద్ధమయ్యారు. చలో అమరావతి పేరుతో గత నెల 26న తలపెట్టిన ముద్రగడ పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ఆగస్టు 2వ తేదీ వరకు జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. నిషేధాజ్ఞలు ముగిసిన మరుసటి రోజు నుంచే తన పాదయాత్ర ఉంటుందని ముద్రగడ ప్రకటించారు. అప్పటి నుంచి ముద్రగడ స్వీయ గృహ నిర్బంధంలో ఉంటున్నారు. కాపులకు రిజర్వేషన్ల కోసం జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేయాలని కాపు నాయకులకు ముద్రగడ పిలుపునిచ్చారు. ఆయన కూడా రోజూ తన ఇంటి బయట కంచంపై గరిటెతో వాయిస్తూ మధ్యాహ్నం పూట నిరసన వ్యక్తం చేస్తూ వచ్చారు. ముద్రగడ పిలుపు మేరకు జిల్లాలో కోనసీమతో పాటు పలుచోట్ల వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగాయి. ఇదిలా ఉండగా, గురువారం నుంచి ముద్రగడ తలపెట్టిన పాదయాత్రకు అనుమతి లేదని, ఈ కారణంగా యాత్రను అడ్డుకుంటామని పోలీసులు చెబుతున్నారు. ముద్రగడ మాత్రం పాదయాత్రకు అనుమతి కోరానని, పోలీసులే అనుమతి ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. యాత్ర చేసి తీరుతానని ప్రకటించారు. గురువారం ఉదయం 9 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని ముద్రగడ అనుచరులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు.


తన ఇంటి వద్ద కంచం వాయిస్తున్న ముద్రగడ

ముద్రగడకు మద్దతు తగ్గింది: చినరాజప్ప

కాకినాడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కాపు నేత ముద్రగడ పద్మనాభంకు ప్రజల మద్దతు తగ్గిందని డిప్యూటీ సీఎం, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప వ్యాఖ్యానించారు. ముద్రగడ పాదయాత్ర, ఆందోళనలపై ప్రజల్లో ఏమాత్రం సానుకూలత లేదన్నారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాపులను బీసీ జాబితాలో చేరుస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినా ముద్రగడ లేఖలు రాయడం సరికాదన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం జిల్లాలో పోలీసు బలగాలను తగ్గించే విషయమై ఆలోచిస్తామన్నారు. ఇప్పటికైనా ముద్రగడ పాదయాత్రకు దరఖాస్తు చేసుకుంటే అనుమతి ఇస్తామన్నారు.

3 నెలలు ఆగలేరా?: నారాయణ

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): 'కాపులకు రిజర్వేషన్ అంశంపై 35 ఏళ్లు నిరీక్షించిన ముద్రగడ పద్మనాభం మూడు నెలలు ఆగలేకపోతున్నారా?' అని మంత్రి నారాయణ ప్రశ్నించారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాపుల రిజర్వేషన్ అంశానికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని చెప్పారు. అందుకే కమిషన్ వేశారన్నారు. కమిషన్ రిపోర్టు రెండు, మూడు నెలల్లో వస్తుందన్నారు. కమిషన్ నివేదిక వచ్చే దాకా ముద్రగడ ఆగలేకపోతున్నారని నారాయణ వ్యాఖ్యానించారు.

వైద్యురాలి అపహరణ!

- మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై అనుమానం
- మాచవరంలో కేసు నమోదు

విజయవాడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): విజయవాడకు చెందిన వైద్యురాలు అపహరణకు గురైంది. దీని వెనుక మాజీ ఎమ్మెల్యే కుమారుడి హస్తం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాచవరంలో నివాసం ఉంటున్న స్వరూప విసన్నపేటలో వైద్యురాలిగా పనిచేస్తోంది. ఆమె తండ్రి కర్ణాటకకు చెందిన ఐఏఎస్ అధికారి అని తెలుస్తోంది. మూడు రోజుల నుంచి స్వరూప కనిపించడం లేదు. దీంతో ఆమె తల్లిదండ్రులు మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు మాజీ ఎమ్మెల్యే జయరాజు కుమారుడు విద్యాసాగర్‌పై అనుమానం ఉందని వారు తెలిపారు. అయితే ఈ కేసు వివరాలు వెల్లడించడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు.

రాష్ట్రానికి ప్రపంచబ్యాంక్ బృందం?

- అమరావతిపై వచ్చిన ఫిర్యాదుల పరిశీలన
- స్వాగతించడానికి సిద్ధమవుతున్న సీఆర్డీయే
- రుణానికి చిక్కులు తొలుగుతాయని ధీమా

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వచ్చే వారం, పది రోజుల్లో ప్రపంచ బ్యాంకు ఉన్నతాధికారుల బృందం అమరావతిలో పర్యటించనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.. అమరావతి రూపకల్పనలో యధేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ అందిన ఫిర్యాదుపై నిజనిర్ధారణ కోసమే వారు వస్తున్నారు. వీరి పర్యటనని సీఆర్డీయే స్వాగతించింది. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టుకు రుణాలిచ్చే ముందు అన్ని అంశాలను ప్రపంచబ్యాంకు కూలంకషంగా అధ్యయనం చేస్తుంది. అందులో భాగంగా ఇప్పటికే అమరావతి నిర్మాణం తీరుతెన్నులపై ప్రపంచ బ్యాంక్ నిశిత అధ్యయనం జరిపింది. పలు ప్రతినిధి బృందాలు పలు మార్లు ఇక్కడకు వచ్చాయి. అవి ఇచ్చిన నివేదికలను పురస్కరించుకుని, రాజధానికి 1 బిలియన్ అమెరికన్ డాలర్లు (సుమారు రూ.6400 కోట్లు) రుణంగా ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ మొత్తాన్ని ఈ ఏడాది సెప్టెంబరు నుంచి దఫాలవారీగా అందజేసేందుకు నిర్ణయించింది. అంతా సవ్యంగా సాగుతున్న ఈ దశలో 'కొందరు రైతులు' పేరిట అమరావతిపై ప్రపంచబ్యాంకుకు ఫిర్యాదు చేశారు. అన్నింటిలాగే దీనిపైనా సందేహ నివృత్తి కోసం ప్రతినిధుల బృందం వస్తోంది. రాజధాని రూపకల్పనకు సంబంధించిన అన్ని అంశాల్లోనూ తాము నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించిన వైనాన్ని ఈ బృందానికి ఆధారసహితంగా విశదపరిచేందుకు సీఆర్డీయే సన్నద్ధమవుతోంది. అమరావతి నిర్మాణ ప్రక్రియలో భాగస్వాములైన రాజధాని రైతులు, ఇతర వర్గాలతో ప్రపంచబ్యాంకు ప్రతినిధులు నేరుగా మాట్లాడే ఏర్పాటు చేయనున్నారు.


యాగం చేస్తున్న రుత్విక్కులు, చెక్కు అందజేస్తున్న వైవీ.సుబ్బారెడ్డి

'జగన్ యాగం'లో వైవీ సుబ్బారెడ్డి

- నిర్వాహకులకు రూ.లక్ష చెక్కు అందజేత

కొత్తపేట/హైదరాబాద్, ఆగస్టు 2: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ సీఎం కావాలన్న సంకల్పంతో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మహా రుద్ర సహిత సహస్ర చండీ యాగంలో బుధవారం ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. యాగశాలను సందర్శించి, నిర్వాహకులకు రూ.లక్ష చెక్కును అందజేశారు. యాగంలో భాగంగా చేపట్టిన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర చండీ పారాయణ హోమం, మహా విద్యాపారాయణ హోమం, ప్రత్యంగిరా హోమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ హయాంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని, మళ్లీ ఏపీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేదుకు జగన్ సీఎం కావాలని యాగం తలపెట్టామని ఆయన పేర్కొన్నారు. 2019లో ఎన్నికలు జరిగే వరకు యాగం కొనసాగుతోందన్నారు.

ప్రజా శాస్త్రవేత్త

ప్రఖ్యాత శాస్త్రవేత్త, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయోలజీ (సీసీఎంబీ) వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ కన్నుమూత సమాజానికి తీరనిలోటు. వృత్తిగతంగానే కాక, ప్రవృత్తిపరంగా విస్తరించిన రంగాలన్నింటా అంతే ఉత్సాహంతో కృషిచేసి తొమ్మిదిపదుల జీవితాన్ని సంపూర్ణంగా సమాజహితం కోసం వెచ్చించిన మహోన్నతుడు ఆయన. సమాజంపట్ల, అది ఎదుర్కొంటున్న సంక్షోభాలపట్ల అంతటి బాధ్యత, బాధ ఉన్న శాస్త్రవేత్తలు బహు అరుదు. తన చుట్టూ ఉన్న ప్రపంచం దారితప్పుతున్నదని అనిపించినప్పుడు, నిస్తేజంగా, నిర్లిప్తంగా, నిర్వేదంగా ఉండటం ఆయన వల్లకాలేదు. కుండబద్దలు కొట్టడం, ఎదురొడ్డి పోరాడటం, ఎదురుదెబ్బలు తినడం ఆయన సహజ స్వభావం. ఆయనలో ఒక సున్నితమైన కళాకారుడు, ప్రకృతి ప్రేమికుడూ ఉన్నాడు, దేశ కోసం, ప్రజల కోసం ఆగ్రహంతో ప్రతిస్పందించే ఉద్యమకారుడూ ఉన్నాడు. దిక్సూచిగా నిలిచిన ఇటువంటి అభ్యుదయ శాస్త్రవేత్తను ఇటువంటి సంక్షుభిత కాలంలో కోల్పోవడం జీర్ణించుకోలేనిది.

ఈ దేశం ప్రపంచపటంలో నిలిచేందుకు ఆధునిక జీవశాస్త్ర పితామహుడిగా ఆయన చేయగలిగినంతా చేశారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) భవనంలోని ఓ రెండు గదులనుంచి ప్రపంచస్థాయి జీవశాస్త్ర పరిశోధనలకు వీలుగా సీసీఎంబీ ఏర్పాటుకోసం ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించడంలో ఆయన కృషి తెలిసిందే. యూరప్, అమెరికాలకు వలసపోయిన మెరికల్లాంటి భారతీయ శాస్త్రవేత్తలను ఒప్పించి దేశానికి తిరిగి రప్పించిన అసలు సిసలు దేశభక్తుడు ఆయన. ఐదేళ్ళకాలంలో అత్యాధునికమైన లాబరేటరీలను నిర్మించి దేశానికి అందించడం ఒకెత్తు, ఆ నిర్మాణాన్ని అమితంగా ప్రేమించి, తన కళా దృష్టితో దానికి అడుగడుగునా సొబగులు అద్దడం మరొక ఎత్తు. కేంద్రప్రభుత్వ నిబంధనల మేరకు సాగినందున ఈ నిర్మాణంలో తాను అనుకున్నది పూర్తిగా చేయలేకపోయాయని ఆయన బాధపడినప్పటికీ, విశాలమైన సీసీఎంబీ ఆవరణలోకి అడుగుపెట్టినవారికి రూపకల్పనలో ఆయన ముద్రస్పష్టంగా కనిపిస్తూనే ఉంటుంది. ఎం.ఎఫ్.హుస్సేన్ వెంటపడి సంస్థ కోసం ఓ పెయింటింగ్ వేయించారాయన. సుప్రసిద్ధ కళాకారుడు సూర్యప్రకాశ్‌కు 'ఆర్టిస్ట్ ఇన్ రెసిడెన్స్' హోదా ఇచ్చి గౌరవించారు. ఏ పరిశోధనా సంస్థల్లోనూ లేనివిధంగా పెయింటింగ్ ఎగ్జిబిషన్లతో సీసీఎంబీ కళకళలాడుతూ, ఎంతో మంది ఆర్టిస్టులకు ఒక వేదికగా ఉపకరించింది. సీసీఎంబీ నుంచి తరువాతి కాలంలో మరికొన్ని కొత్త సంస్థలు పుట్టుకురావడమే కాక, దాని ఏర్పాటుతో హైదరాబాద్ ఒక బయోటెక్నాలజీ కేంద్రంగా విస్తరించడానికి వీలుకలిగింది. బయోటెక్నాలజీ పరిశోధనతో సామాన్యుడికి మేలుచేకూర్చాలన్నది భార్గవ లక్ష్యం. వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా సాగే పరిశోధనలను ఆయన వ్యతిరేకించేవారు. విధానం పేరిట పారిశ్రామికవేత్తల ప్రయోజనాలను ప్రభుత్వాలు కాపాడబోయినప్పుడు తక్షణమే వ్యతిరేకించడం, అవసరమైతే హోదాలను, పదవులను తృణప్రాయంగా త్యజించడం భార్గవ వృత్తిజీవితంలో అనేకం. ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఆయన సహించేవారు కాదు. జన్యుపరివర్తత వంకాయ, ఆవాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల్లో ఆయన పాత్ర విశేషమైనది. భోపాల్‌గ్యాస్ బాధితుల పక్షాన నోరువిప్పేందుకు కూడా శాస్త్రవేత్తల లోకం సిద్ధంగా లేనప్పుడు, సుదీర్ఘకాలం వారిపక్షాన పోరాడి, ఒక ట్రస్టు ఏర్పాటుతో వైద్యసహాయం అందించిన మనసున్న శాస్త్రవేత్త భార్గవ.

దేశప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచవలసిన బాధ్యత తనమీద ఉన్నదని విశ్వసించి, అందుకు ఒక సంస్థను ఏర్పాటు చేసి సదస్సులు, సమావేశాలతో విశేషమైన కృషిచేసి చేసిన శాస్త్రవేత్త భార్గవ. ఆచారాలు, సంప్రదాయాల పేరిట ఆచరణలో ఉన్న మూఢనమ్మకాలను వ్యతిరేకించారు. హేతువు, తర్కం ఆధారంగా సమాజం నడవాలని అభిలషించారు. మురళీమనోహర్ జోషీ యూనివర్సిటీల్లో జ్యోతిషాన్ని కోర్సుగా ప్రవేశపెట్టబోయినప్పుడు సుప్రీం కోర్టుకు పోయి పోరాడారు. చేపమందు నుంచి హోమియోవైద్యం వరకూ పలు అంశాలపై పోరాడారు. సైంటిస్టుల్లోనే మూఢనమ్మకాలుంటే ఎలా అన్న ఆవేదనతో వారికోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసేవారు. ఇటీవలి బెంగుళూరు, తిరుపతి సైన్సు కాంగ్రెస్ సమావేశాలు ఆయనకు ఎంతో ఆగ్రహాన్నీ, ఆవేదననీ కలిగించాయి. వాటిలో సైన్స్ లేదనీ, సూడో సైన్స్ ప్రచారం చేస్తున్న ఈ శాస్త్రవేత్తల డిగ్రీలు వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు ఆయన. విజ్ఞానశాస్త్రాన్ని ఎగతాళి చేస్తూ, మూఢనమ్మకాలను పెంచడమే సైన్స్ కాంగ్రెస్ లక్ష్యాలుగా మారిపోయాయనీ, ప్రధాని, ప్రభుత్వం వీటిని ప్రోత్సహిస్తూ 1950ల నాటి సమావేశాలకంటే వీటిని దిగజార్చారని విమర్శించారు. మోదీ ప్రభుత్వం ఏలుబడిలో హేతువాదుల మీద దాడులు హెచ్చడం, హత్యలు జరగడంతో ఈ అసహన వాతావరణానికి ఆయన మనసు ఆవేదన చెందింది. 1986లో భారత ప్రభుత్వం ఇచ్చిన పద్మ విభూషణ్‌ను తిరిగి ఇచ్చేస్తూ, దేశభవిష్యత్తు పట్ల ఆవేదన వెలిబుచ్చుతూ కేంద్ర హోంశాఖకు సుదీర్ఘ లేఖరాశారు. దళితుల్లోనూ, మైనారిటీల్లోనూ అభద్రతాభావాన్ని రేకెత్తిస్తున్న ఆరెస్సెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. అవార్డు తిరిగి ఇచ్చేయడంతో తన మనసు ఎంతో తేలికపడిందని వ్యాఖ్యానించారాయన. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది శాస్త్రీయ దృక్పథమేనని ఆయన విశ్వాసం. అధికారం కోసమో, పదవుల కోసమో కాక ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేసినవారు భార్గవ. దేశంలో పలుమార్పులు చోటుచేసుకుంటున్న తరుణంలో అటువంటి ప్రజాపక్షపాతి, ధీశాలి నిష్క్రమించడం పెద్దలోటు. అటువంటి వ్యక్తులు అరుదైపోతున్న కాలం ఇది.

యువతను ముంచెత్తుతున్న మత్తు

గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలు యువత మాదకద్రవ్యాలకు ఎలా బానిసలయ్యారో చూస్తున్నాం. ఈ పరిణామాలు ఒక ధోరణిని వెల్లడిస్తున్నాయి. పతనమవుతున్న విలువలు విశృంఖలమైన అనైతిక ఆనందాలతో గత కొన్నేళ్ళుగా మానవ సంబంధాలు ముఖ్యంగా యువతలో నైతిక విలువలు క్షీణించడం చూస్తున్నాం. దీని ఫలితంగా పెరుగుతున్న ఆత్మహత్యలు, మానభంగాలు, దోపిడీలు, దిగజారుడు సంబంధాలు పెట్రేగిపోతున్నాయి. మన సమాజంలో ఎప్పటి నుంచో వేళ్ళూనుకున్న సాంప్రదాయిక విలువలకు తిలోదకాలిచ్చి నూతన ధోరణులను, విలువలను ప్రజలు పాటిస్తున్నారు. పెట్రేగిపోతున్న అసాంఘిక కార్యక్రమాలను నిరోధించలేని, నిస్సహాయ స్థితిలోకి ప్రజలు నెట్టబడుతున్నారు. అయితే ఈ నూతన ధోరణులను మనం విస్మరించలేం. వాటిని అలాగే వదిలేస్తే జరగబోయే పరిణామాలకు ఎవరు బాధ్యులు? మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ యువత గురించి ప్రస్తావించినప్పుడల్లా యువత అలా మారడానికి కారణం తల్లిదండ్రులని, సమాజమని ఎత్తిచూపడంతో సరిపెట్టుకుంటున్నాం. ఇలాంటి సంఘటనలు వెలుగులోకొచ్చినప్పుడు ప్రతిఒక్కరూ ఇంకొకరిని నిందించడం పరిపాటి. ఇలాంటి సంస్కృతి నుంచి బయటపడి నివారణ, పరిష్కరణ మార్గాలు గురించి చర్చించాలన్న వివేకం అవసరం. ఎందుకంటే ఈ రుగ్మతను అశ్రద్ధ చేయడం సమాజానికి పెద్ద ముప్పును తెచ్చిపెట్టడమే అవుతుంది.

ప్రప్రథమంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు వీటి మీద అవగాహన కల్పించాలి. మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న పిల్లలు/యువతలో స్థూలంగాను, సూక్ష్మంగానూ మనం కొన్ని లక్షణాలను గుర్తించవచ్చు. ముఖ్యంగా మాదకద్రవ్యాల ప్రభావం వలన వీళ్ళ నిద్రలో తేడా కనబడుతుంది. ఆ సమయంలో నిద్రపోవడం, మొద్దు నిద్రపోవడం, నిద్రలేచిన తర్వాత కూడా మత్తుగా లేక మందకొడిగా ఉండడం గమనించగలం. వాళ్ళ ప్రవర్తనలో కనబడే మార్పుని సాధారణంగా తల్లిదండ్రులు, ఇతరులు ఏదేదో అనుకొని అశ్రద్ధ చేసే ప్రమాదాలు ఎక్కువ. ఎందుకంటే ఇలాంటి మార్పులు నెమ్మదిగా తక్కువ ప్రమాణాలతో మొదలై పురోగతి చెంది చాపకింద నీరులా ఉధృతమయ్యే అవకాశాలెక్కువ.

విచ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ, పతనమవుతున్న మానవీయ విలువలు నేపథ్యంలో యువతకు మనం ఎలాంటి భవిష్యత్తును ఇవ్వగలుగుతున్నామన్నది మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. అత్యాశ వలన అందిందల్లా హద్దుల్లేకుండా ఆస్వాదించాలన్న ప్రగాఢమైన కోరిక, చివరకు మనల్ని మనమే అంతం చేసుకుంటున్నామన్న స్పృహ కూడా లేకుండా చేస్తోంది.

మాదకద్రవ్యాల అలవాటుకు నెమ్మదిగా మరుగుతున్నప్పుడు వీళ్ళలో నెమ్మదిగా అసహనం, చిరాకు, నిద్రలేమి చోటుచేసుకుంటాయి. వాళ్ళకి కావలసిన ద్రవ్యాలని సేకరించడం, సేవించడం కోసం కుటుంబ సభ్యులు, గురువర్యుల నుంచి దూరం వెళ్ళడం పరిపాటి. హఠాత్తుగారు ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్ళడం, ఆ సమయంలో బయటికి వెళ్ళడం, ఇంటికి రావడం వంటివి చేస్తుంటారు. తల్లిదండ్రులను తరచుగా ఒప్పించి/మెప్పించి, అవి కుదరకపోతే తప్పించి, అదీ కాకపోతే ఇంట్లో గొడవపడి, మానసికక్షోభకి గురిచేసి, ఏదోవిధంగా కావలసిన డబ్బు రాబట్టుకొంటారు. ఖర్చు దేని కోసం అనే ప్రశ్నకి రకరకాల అవసరాలు ప్రస్తావించడం కూడా గమనించవచ్చు. అసాధారణమైన బద్ధకం, ఫోన్‌లో ఏకాంతంగా మాట్లాడుతున్నప్పుడు ఇతరుల ప్రవేశంతో కాస్త కలవరపాటు, ఆహారం విషయంలో నిరాసక్తి, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో అశ్రద్ధ వంటి లక్షణాలు కూడా గమనించగలం. పని/చదువు పట్ల ఇదివరకు కంటె తగ్గిన ఏకాగ్రత, పనిలో చురుకుదనం లోపించడం మెల్లగా చోటుచేసుకొంటుంది. అయితే మాదకద్రవ్యాలకు అలవాటు పడిన/పడుతున్న ప్రతివారిలో పైన చెప్పిన ప్రతి లక్షణాలు కనబడకపోవచ్చు. పైవాటిలో కొన్నింటిని గమనించినా అశ్రద్ధ చేయడం భావ్యం కాదు. పైన చెప్పిన లక్షణాలు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కేవలం సూచనలే. ఇందులో ఏకొన్ని లక్షణాలు గమనించినప్పటికీ పిల్లలు/విద్యార్థులలో సన్నిహితంగా మాట్లాడి సమస్యని మరింత దగ్గరగా పరిశీలించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులదే. విద్యార్థులను కేవలం వినియోగదారులుగానే పరిగణించిన గురువుల కాస్త చొరవతీసుకొని క్రింది లక్షణాలలో ఏ కొన్ని గమనించినా ఆ విద్యార్థులపై నిశితంగా దృష్టిసారించాలి. (1) క్రమంగా విద్యార్థి నీరసించిపోవడం. (2) బాగా, సరాసరిగా మార్కులొచ్చే విద్యార్థికి క్రమేపీ మార్కులు తక్కువ రావడం. (3) తరగతులకు రాకపోవడం / ఆలస్యంగా రావడం. (4) వ్యక్తిగత దుస్తులు / శుభ్రత పట్ల అశ్రద్ధ. (5) చురుకుదనం తగ్గడం – నిద్రపోవడం (6) తరగతిలో అన్యమనస్కంగా ఉండటం. (7) ఇతరులకు దూరంగా ఉండడం. (8) జ్ఞాపకశక్తి తగ్గడం. (9) ప్రతి విషంలోనూ నిరాశక్తత/ నిస్సహాయత. (10) పెరిగే నిర్లక్ష్యం.

ఈ విపరీత పోకడలకు ప్రధాన కారణాలు ఆధునిక సమాజం విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. విచ్ఛిన్నమవుతున్న కుటుంబ వ్యవస్థ, పతనమవుతున్న మానవీయ విలువలు యువతకు మనం ఎలాంటి భవిష్యత్తును ఇవ్వగలుగుతున్నామన్నది మనల్ని మనం ప్రతి ఒక్కరం ప్రశ్నించుకోవాలి. ఈ ధోరణులు కేవలం అత్యాశ వలన అందిందల్లా హద్దుల్లేకుండా ఆస్వాదించాలన్న ప్రగాఢమైన కోరిక, చివరకు మనల్ని మనమే అంతం చేసుకుంటున్నామన్న స్పృహ కూడా లేకుండా చేస్తోంది. యువతలోని కొన్ని బలహీనతల్ని ఆసరాగా చేసుకుని ఆ బలహీనతల్ని సొమ్ము చేసుకోవాలన్న కొందరి దురాశ మొత్తం సమాజాన్నే వినాశనం చేస్తుంది. కొన్ని దేశాల్లో మత్తుమందుల వాడకం వలన ప్రపంచం మొత్తం వారిని దూరం పెట్టిన మాట మనకు కనువిప్పు కావాలి. మెక్సికో లాంటి కొన్ని దేశాలు, ఆఫ్రికన్ దేశాల్లో కేవలం గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి మత్తుమందుల సరఫరా ద్వారానే ఉపాధి పొందుతున్న వారు అధికంగా ఉన్నారు. భారతదేశం లాంటి జనాభా అధికంగా ఉన్న దేశాలపై ఇలాంటి మాదకద్రవ్యాల ప్రభావం పడితే భవిష్యత్ పరిణామాలు ఊహించడానికే కష్టం. హైదరాబాద్ లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో యువత ఆధునిక పోకడలను అత్యంత వేగంగా వంటబట్టించుకుంటుంది. దాన్ని నిరోధించాల్సిన బాధ్యత విద్యావ్యవస్థపైనే ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా మేల్కొని నిజాయితీగా, నిబద్ధతగా మాదక ద్రవ్యాల వాడకం, సరఫరాలను అరికట్టాల్సిన సామాజిక బాధ్యతను మనం తీసుకోవాలి.

■ ప్రొఫెసర్ మీనా హరిహరన్
హెడ్, హెల్త్ సైకాలజీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ

విజ్ఞత విడిచి విన్యాసాలు


మాకు అధికారం ఇవ్వండి అని కోరుతూ పాదయాత్ర కానీ, మరొక యాత్ర కానీ చేస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. అలా కాకుండా తామే ప్రజలను ఉద్ధరించడానికి పుట్టినట్లు, తామే అసలైన నిజాయితీపరులు అయినట్లు తమ అక్రమాలకు, అవినీతికి ముసుగులు వేయడానికి ప్రయత్నించడం విజ్ఞత విడిచి విన్యాసాలు చేయడమే అవుతుంది. బ్రతుకు అనేది భారతీయుడి దృష్టిలో పవిత్ర బాధ్యత. కట్టెలు కొట్టి సంపాదించిన ధనానికి కడుపులు కొట్టి సంపాదించిన సొమ్ముకు స్వభావంలో చాలా తేడా ఉంది. అధికార పగ్గాలు చేపట్టాలన్నది జగన్ ఏకైక లక్ష్యం. అందుకోసం ఎంత దూరమైనా వెళ్లాలన్నది జగన్ ఆలోచన. అధికారం అందకపోతే అక్రమ పునాదులపై నిర్మితమైన తన వ్యాపార సామ్రాజ్యానికి ముప్పు తప్పదని జగన్ ఆందోళన. అందుకే ప్రజలను దశలవారీగా దగా చేయడానికి జగన్ అండ్ కో పలు అస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది.

స్వతంత్ర భారతావనిలో ఇంత బాహాటంగా మరే ఇతర రాజకీయ నాయకుడు ఇంతగా బరితెగించలేదు. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో క్విడ్ ప్రోకో విధానాన్ని ప్రవేశపెట్టి తెల్లవారే సరికి ఒక మాయా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన ఘనుడు జగన్. చట్టబద్ధ పద్ధతుల్లో న్యాయబద్ధంగా ఎవరు ఎదిగినా ఎవరికీ అభ్యంతరం ఉండదు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి తన విద్యుక్త ధర్మాన్ని విస్మరించి వేలకోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఉదంతాలు చూసి దేశ ప్రజలు నివ్వెరపోవాల్సి వచ్చింది. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించిన వారు నేడు రాష్ట్రాభివృద్ధికి పాటుపడతాం అంటే జనం ఎట్లా విశ్వసించేది? ఐదున్నర ఏళ్ల వైఎస్ ఏలుబడిలో ఇతమిద్ధంగా ఉద్ధరించింది ఏమి లేక నేడు జనం దృష్టి మళ్లించేందుకు కుల, మత, ప్రాంత సెంటిమెంటు మంటల్ని ఎగదోసి రాజకీయంగా చలికాగాలనుకుంటుంది వైసీపీ. ఏదైనా సమస్య కోసం వెతకటం అది సమస్య అవునో, కాదో తెలుసుకోకుండా తప్పులు తడకగా నిర్ధారించటం, ప్రభుత్వంపై విషం చిమ్మటం, రాష్ట్ర ప్రభుత్వంపై, చంద్రబాబుపై సొంత మీడియాలో అసత్య కథనాలు వండి వార్చడం వైసీపీ రాజకీయ కళగా మారింది. ప్రతి విషయాన్ని వక్రీకరించి వార్తలు రాయిస్తూ అధికారానికి అబద్ధాల్ని ఆధారంగా ఎంచుకున్నారు. అధికారం కోసం విజ్ఞత విడిచి నేలబారు విన్యాసాలు చేస్తున్నారు. వీళ్లా రాజకీయ నాయకులు అని విసుగుపోయే పరిస్థితులు కల్పిస్తున్నారు.

మాటిమాటికీ రాజన్న రాజ్యం తెస్తానని అంటూ జగన్ జనాన్ని మభ్యపెడుతున్నారు. కానీ ప్రజాస్వామ్యాన్ని, పాలనా వ్యవస్థలను, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడమా రాజన్న రాజ్యం అంటే? అంటున్నారు ప్రజలు. అభివృద్ధికి వేయాల్సిన ప్రణాళికలు అవినీతికి వేసి వేలకోట్లు ప్రజాధనం లూటీ చేయడమా రాజన్న రాజ్యం అంటే? రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాల్సిన వనరులతో హవాలా నడిపి, బినామీ కంపెనీలు సృష్టించి చట్టం కళ్లుగప్పి నేరపూరిత కుట్రలకు పాల్పడటమా రాజన్న రాజ్యం అంటే? గనులు, గ్రానైట్స్, ఇసుక, భూములు, జలయజ్ఞం, సెజ్‌లు ఇలా ఐదున్నర ఏళ్ళు అవిరామంగా త్రవ్వి తనయుడికి తలకెత్తడమా రాజన్న రాజ్యం అంటే? చిన్న వయసులోనే ఐఎఎస్ సాధించిన శ్రీలక్ష్మి వంటివారు జైలుకి వెళ్లటం, తండ్రికొడుకుల పాపకర్మల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాలు పంచుకున్న నేరానికి ఐఎఎస్ అధికారులు సీబీఐ దర్యాప్తు ఎదుర్కోవాల్సి రావటం, జైలుకి వెళ్లటం రాజన్న రాజ్యమా? మీగడ తాను, తనవాళ్లు తిని, కిలో రెండు రూపాయలు బియ్యం, పించన్లు, ఇళ్లు, ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ వంటి పథకాల పేరిట పేదలకు మజ్జిగ పోయటమా రాజన్న రాజ్యం అంటే? అంటున్నారు ప్రజలు.

అట్లాగే నీరుపల్లమెరుగు నిజం దేవుడెరుగు అని చెప్పుకుంటాం. కానీ వైఎస్ పాలనలో నీరు దేవుడెరుగు, నిజం ప్రాజెక్టులెరుగు అని చెప్పుకోవాల్సి వచ్చింది. వైఎస్ కట్టుకున్న జలయజ్ఞం కంకణం ఎక్కడా నీరు పారించలేదు. నిధులు పారించింది. భారీ ప్రాజెక్టులు ప్రకటించడం, శిలాఫలకాలు ఆవిష్కరించడం, రాత్రికి రాత్రి అంచనాలు పెంచి రాజమార్గాన ప్రజాధనాన్ని యథేచ్ఛగా కొల్లగొట్టారు. ఇటువంటి రాజన్న రాజ్యాన్ని మళ్ళీ తెస్తాను అంటున్నారు జగన్.

వైఎస్ పరిపాలన బ్రహ్మాండం అంటూ ప్లీనరీలో జగన్ కితాబులు ఇచ్చుకున్నారు. కానీ ఎందులో బ్రహ్మాండం? విద్యుత్ వ్యవస్థ కుప్పకూలి రాష్ట్రం అంధకారమై పారిశ్రామిక రంగం పతనమైంది. వ్యవసాయరంగం సంక్షోభంలోకి నెట్టబడి 14వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చింది. పల్లె పల్లెలో వలస వేదనే మిగిలింది. అతకని అంకెలతో నిరుద్యోగులను వంచించారు. గ్రామీణ వైద్యం గాలిలో దీపం అయింది. మద్య నిషేధంపై జనాన్ని జగన్ చైతన్యవంతుల్ని చేశారు అని చెప్పుకుంటున్నారు వైసీపీ నాయకులు. 2004లో అంచెలంచెలుగా మద్యనిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రూ. 2092 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని రూ.30వేల కోట్లకి పెంచి మందుబాబుల రక్తాన్ని కాసులుగా పిండి బూటకపు సంక్షేమంతో బురిడీ



కొట్టించారు. ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బెల్టుషాపులు ప్రారంభించి లక్షల కుటుంబాలను వీధుల పాలు చేసినవారు నేడు బెల్టుషాపులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. వైఎస్ హయాంలో పెద్దలకు ఉదారంగా పంచిపెట్టిన భూమిలో పదో వంతు అమ్మినా రాష్ట్ర ప్రజలను వేదిస్తున్న మౌలిక సమస్యలు పరిష్కరించబడేవి. వారి ఐదున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు అయిన మరుగుదొడ్లను కూడా నిర్మించలేదు. సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు కల్పించలేదు.

అక్రమార్జనలో గతంలో ఏ రాజకీయ నాయకుడు వ్యవహరించిన విధంగా జగన్ వ్యవహరించారు. ఇప్పటికీ దేశ రాజకీయాల్లో గానీ, రాష్ట్ర రాజకీయాల్లో గానీ ఇన్ని చార్జిషీట్లు వేయబడిన నాయకుడు దేశ రాజకీయ చరిత్రలో లేరు. వైఎస్ ఐదేళ్ల పాలనలో 70జీవోలు, 32 కంపెనీల ద్వారా వేలకోట్ల రూపాయల అక్రమ సంపాదన జగన్ సొంత ఖజానాకు చేరిన విషయం జగమంతా తెలుసు. దాదాపు రూ. 43వేల కోట్ల అక్రమ సంపాదనకు ప్రాథమిక ఆధారాలున్నాయని దేశ సర్వోన్నత న్యాయస్థానానికి ఆధారాలతో సహ సీబీఐ సమర్పించిన విషయం విదితమే. ఇన్ని కోణాలున్న జగన్ లాంటి కేసును చూడటం నా సర్వీసులో ఇదే మొదటిసారి అని ఆనాటి సీబీఐ డైరెక్టర్ ఎ.పి.సింగ్ వ్యాఖ్యానించారు. అయినా ఆనాటి సత్యహరిశ్చంద్రుడు నిజాయితీ కన్నా మా నిజాయితీ గొప్పదిగా జగన్ చెప్పుకుంటున్నారు. తాను ఏమి మాట్లాడినా చెల్లుబాటు అవుతుందన్న భావనతోనే తాను నీతి నిజాయితీలకు ప్రతీక అని జనం చెవిలో పూలు పెడుతున్నారు. కానీ నమ్మేవారు వినేవారు ఉన్నంతకాలం ఇటువంటి నాయకులు పుట్టుకొస్తూనే ఉంటారు, మోసం చేయాలని చూస్తూనే ఉంటారు. చట్టబద్ధ పాలనకు సమాధి కట్టి అవినీతే రాజనీతిగా చెలరేగిపోయి నేడు తాను, తన తండ్రి నిజాయితీకి నిలువుటద్దాలుగా కనికట్టు చేస్తున్నారు జగన్. అధికార దాహం, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించినవారు నేడు రాష్ట్రాభివృద్ధికి పాటుపడతారు అనుకోవడం అత్యాశే అవుతుంది.

వ్యవస్థలను ధ్వంసం చేసి, ప్రజాధనం లూటీ చేసి కుబేరులుగా మారి రాజకీయ వేత్త అవతారం ఎత్తగానే నాయకుడు అనిపించుకోడు. నాయకుడు అనేవాడు జనంలో నుంచి రావాలి తప్ప ధనంలో నుంచి కాదు. పది మందికి మార్గదర్శకుడై ఆదర్శవంతంగా మంచి కోసమే శ్రమించేవారే నాయకులు. సంకుచిత రాజకీయం నూరిపోసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న స్వార్థ రాజకీయ శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్రాభివృద్ధికి, సమాజాభివృద్ధికి ఆటంకంగా మారిన వారిని రాజకీయాల నుంచి దూరం చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నవారు నేడు మళ్ళీ ఆదర్శాలు వల్లిస్తూ అధికారం కోసం అబద్ధాలతో వస్తున్నారు. ముందు వారి పరిపాలనలో ఏం జరిగిందో, వారిపై 12 చార్జిషీట్లు సీబీఐ ఎందుకు వేయాల్సి వచ్చిందో, ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) వారి ఆస్తులు ఎందుకు అటాచ్ చేయాల్సి వచ్చిందో, వారు ప్రతి శుక్రవారం కోర్టుకు ఎందుకు వెళ్లాల్సి వస్తుందో, వారు 16నెలలు జైలు జీవితం ఎందుకు గడపాల్సి వచ్చిందో వీటన్నిటికి సమాధానం చెప్పాలని ప్రజలు నిలదీయాల్సి ఉంది. అధికారం కోసం ఆదర్శాలు నూరిపోస్తూ జనాన్ని బురిడీ కొట్టించాలని చూస్తున్న దగా నాయకుడి చరిత్ర మరోసారి ప్రజలు తెలుసుకోవాల్సి ఉంది.

ప్రజల వల్లన, ప్రజల చేత, ప్రజల కొరకు అంటున్న ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆ ప్రజల్నే దోచి ధనరాశులు పోగేసుకొని ఆ ప్రజల్నే ఉద్ధరిస్తాను అంటూ ప్రజల్లోకి వస్తున్నారు. పాదయాత్రలు చేస్తామంటున్నారు, అబద్ధాలతో అమాయకులను నమ్మించి అందలం ఎక్కడానికి అర్రులు చాస్తున్నారు. చరిత్ర ఎరుగని అత్యాశ, అవినీతి సామ్రాట్ అందలం ఎక్కితే రాష్ట్రంలో ప్రజలకు మిగిలేది ఏముండదు. పదేళ్లకు పైగా శిక్షలు పడే నేరాల్లో నిలువునా కూరుకుపోయిన జగన్ ఆపద మొక్కులుగా ఇచ్చే సాధ్యంకాని హామీలు ఇస్తున్నారు. తన అవినీతి సామ్రాజ్యం కూసాలు కదలకుండా ఉండటం కోసం జగన్ ముఖ్యమంత్రి పీఠం కోసం కలవరిస్తున్నాడు. కానీ రాజకీయ నాయకుడి క్యారెక్టర్, నిబద్ధత, నిజాయితీ, సమర్థత నిరూపించుకోవాలి, జనం విశ్వసించాలి. అవి లేకుండా నవరత్నాలు కురిపించినా, పాదయాత్రలు చేసినా, యజ్ఞాలు చేసినా వృథా ప్రయాసే అవుతుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన వారెవరైనా పార్టీ సిద్ధాంతం, విధి విధానాలు, లక్ష్యాలు వెల్లడిస్తారు. కానీ సిద్ధాంతాలు వెల్లడించలేని పార్టీ ప్రజలను ఏం ఉద్ధరిస్తారో వారే చెప్పాలి. ఏది ఏమైనా అధికారం కోసం విజ్ఞత విడిచి నేలబారు విన్యాసాలు చేస్తూ ప్రజలను నివ్వెరపరుస్తున్నారు వైసీపీ పార్టీ వారు.

■ దేవినేని ఉమా మహేశ్వరరావు
జలవనరుల శాఖా మాత్యులు

జనవాక్యం | వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com


'మూఢ నమ్మకాల' చట్టం ఎప్పుడు?

మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం అంటూ కేంద్ర ప్రకటించడం సంతోషం. ఆ వెంటనే మేమూ రడీ అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చకాచకా జరిగిపోయింది. కానీ, నెలలు గుడుస్తున్నా మళ్లీ ఆ ఊసు ఎత్తకపోవడంతో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే మతతత్వ ముద్ర పడిన బీజేపీ ప్రభుత్వం, యజ్ఞ యాగాదులతోనే అన్ని విజయాలు సాధించాలని భావిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాల గతాన్ని పరిశీలిస్తే ఇవి వట్టి ప్రకటనలుగానే మిగిలిపోతాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఒక వైపు అంతరిక్షానికి రాకెట్ ప్రయోగాలు చేస్తూ ప్రపంచంలోనే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకువెళుతూనే, ఆ ప్రయోగాలు విజయవంతం కావాలని దేవుళ్ళు, దేవతలకు మన శాస్త్రవేత్తలు, పరిశోధన సంస్థలు అధికారికంగా మొక్కులు చెల్లిస్తుండడం దురదృష్టకరం. ఎలా చేస్తే ఏమి? ప్రయోగాలు విజయవంతమయ్యాయి కదా అని వాదించే వారికి కొదవలేదు. కానీ దీనివల్ల మూఢనమ్మకాలు సమాజంలో రెండింతలై ప్రగతి కుంటుపడడమే కాక, మూఢ భక్తి, నమ్మకాల పేరున అనేక అన్యాయాలు, అక్రమాలు, అకృత్యాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. గుప్తనిధుల కోసం అక్కడక్కడా నరబలులు చోటుచేసుకుంటున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వెనుకబడిన వర్గాలు చేతబడి, బాణామతి పేరున అమాయకులెంతోమంది బలైపోతున్నారు. మూఢనమ్మకాలు, ఆచారాలు, క్షుద్రపూజలను నమ్మవద్దన్నందుకు మహారాష్ట్రలో నరేంద్ర దభోల్కర్‌ను, గోవింద పన్సారేను హతమార్చారు. మూఢనమ్మకాలు, మత మూఢత్వం పెరిగిపోతున్న నేపథ్యంలో మూఢ నమ్మకాల నిర్మూలనా చట్టం ఎంతో అవసరమని కేంద్రం, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఆస్తికవాద, హేతువాద, నాస్తిక, భౌతికవాద సంఘాలు, వ్యక్తులతో జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి.

- కన్నెబోయిన అంజయ్య
హేతువాద సంఘం

పాలస్తీనాను వదిలివేయటం న్యాయమా?

చరిత్రను వక్రీకరించటం, చరిత్రను తమకు అనుకూలంగా మరల్చుకోటానికి ప్రయత్నించడం, ఈ మధ్య కొందరు నాయకులు, వ్యాసకర్తలు ప్రయత్నిస్తున్నప్పటికీ చరిత్ర సజావుగానే ఉంటుందని, చరిత్ర నుంచి గుణపాఠాలు నేర్చుకోకుంటే చరిత్రహీనులమవుతామనే నానుడి ఉందని తెలిసి నడుచుకోవాలి. అందుకనే మహాకవి శ్రీశ్రీ "ఇతిహాసపు చీకటి కోణం / అట్టడుగున పడికన్పించని/ కథలన్నీ కావాలిప్పుడు / దాచేస్తే దాగని సత్యం" అన్నారు. "ఇజ్రాయిల్ ముస్లిం వ్యతిరేకి గనుక హిందువులంతా ఇజ్రాయిల్‌ను సమర్థించాలనే" ఒక కొత్తవాదనను తీసుకువచ్చి ప్రధాని మోదీ ఇజ్రాయిల్ పర్యటనకు వెనకేసుకొచ్చే వారి ప్రచారంలో భాగమే ఇది. వాస్తవానికి మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిల్ జననం పాలస్తీనా భూభాగంలో జరిగిందని అట్టి జన్మ స్థలాన్ని పాలస్తీనా తల్లిని, బిడ్డల్ని క్రూరంగా హింసిస్తున్న విషయాన్ని మాత్రం ఈ చరిత్రను వక్రీకరించే వారు తమ అభిప్రాయాల్లో వెలిబుచ్చటం లేదు. ప్రపంచ మన్ననలు పొందిన మన అలీనోద్యమాన్ని నీరుగార్చటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అనాది నుంచి వలసవాద విముక్తి ఉద్యమాలకు మనం తెలుపుతున్న సంఘీభావాన్ని కాదని నూతన ముసుగులోని సామ్రాజ్యవాద కూటమిలోకి ప్రవేశించటానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అటువంటి ప్రయత్నాల్లో భాగమే పెద్దలు బీజేపీ సీనియర్ నాయకుడు బల్బీర్‌పుంజ్ జూలై 14న ఆంధ్రజ్యోతి దినపత్రికలో రాసిన రైట్‌పాయింట్ లోని 'రాంగ్ పాయింట్'.



పాలస్తీనా భూభాగం 19వ శతాబ్ది ప్రారంభం వరకూ శాంతితో వర్ధిల్లింది. ప్రపంచవ్యాప్తంగా 18వ శతాబ్ది చివరిలో, 19వ శతాబ్దం ప్రారంభంలో జాతీయ సమస్యలు తలెత్తినపుడు యూదు జాతికి ఒక ప్రత్యేక దేశం కావాల్సి వచ్చింది. రష్యా జారు చక్రవర్తుల కాలంలో యూదు మత వ్యతిరేకత తలెత్తింది. తూర్పు యూరప్‌నకు, మధ్య ప్రాచ్యానికి వలసలుగా యూదులు వెళ్లారు. తదనంతర పరిసర గ్రామాల్లో యూరప్‌లో ముఖ్యంగా జర్మనీలో ఫాసిస్టు శక్తులు విజృంభించి యూదులను నిర్బంధించడం, గ్యాస్ చాంబర్లలో ఉంచి చంపటంతో బతికుండి తప్పించుకున్న యూదులు శరణార్థులుగా ఇతర దేశాలకు, అమెరికాకు, మధ్య ప్రాచ్యదేశాలకు వలసలు పోయారు. ఇంచుమించు ఈ పరిణామాలకు సమానంగా మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో టర్కీకి వ్యతిరేకంగా పోరాడిన బ్రిటిషు దళాలు, అరబ్ సేనలు పాలస్తీనా దేశాన్ని వారి ఒప్పందంలో భాగంగా ప్రకటించాయి. ఇది 1916లో జరిగిన సైక్ – పీకోట్ ఒప్పందంలో భాగమే. బాల్ఫోర్ ఒప్పందం ప్రకారం పాలస్తీనాలో ప్రత్యేక భూ భాగాన్ని ఇజ్రాయిల్‌కు కేటాయించారు. తొలుత ఇది పాలస్తీనాలో సమస్య కానప్పటికీ క్రమక్రమంగా పాలస్తీనాలో యూదుల వలసలు పెరిగాయి. ధనవంతులైన, తెలివైనటువంటి యూదులు కారుచౌకగా పాలస్తీనా భూభాగాల్ని, పంట పొలాల్ని కొనటం ప్రారంభించారు. యూదుల చొరబాటు పెరిగింది. దీంతో రెండు వర్గాల ప్రజల మధ్య ఆధిపత్య పోరు పెరిగి చివరికి జాతుల సమస్యలుగా మారింది. భూ వివాదాలతో ప్రతినిత్యం అల్లర్లు, ఘర్షణలు, మారణహోమాలు జరిగాయి. ఘర్షణలను నివారించటానికి 1947లో ఐక్యరాజ్యసమితి ఆస్ట్రేలియా, కెనడా, చెకోస్లోవేకియా, భారత్, స్వీడన్, యుగోస్లావియా తదితర దేశాలతో ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సుల మేరకు సెప్టెంబర్‌లో పాలస్తీనాను విభజించి ఒక ప్రాంతాన్ని పాలస్తీనాకు, మరొక ప్రాంతాన్ని ఇజ్రాయిల్‌కు కేటాయించారు. 55 శాతం భూభాగాన్ని ఇజ్రాయిల్‌కు ఇవ్వటానికి నిర్ణయించడమైంది. గాజా, వెస్ట్ బాంకులను పాలస్తీనాకు ఇచ్చి, జెరూసలేం, బెత్లహేమ్‌లకు ప్రత్యేక హోదాను కల్పించి ఐక్యరాజ్యసమితి పరిధిలోకి తెచ్చారు. ఈ సమంజస నిర్ణయాన్ని పాలస్తీనా, అరబ్ దేశాలు వ్యతిరేకించాయి. అయినప్పటికీ 1947 నవంబరు 29 న ఐక్యరాజ్యసమితిలో తీర్మానాన్ని ఆమోదించారు. బలమైన అమెరికా మద్దతు కలిగిన ఇజ్రాయిల్‌తో జరిగిన యుద్ధంలో అరబ్ దేశాలు ఓడిపోయాయి. చాలా వరకు పాలస్తీనియన్లను సొంత గడ్డ నుంచి ఇజ్రాయిల్ తరిమివేసింది.

ఇజ్రాయిల్ ఆక్రమణలు ఇప్పటికీ తరచూ జరుగుతూనే ఉన్నాయి. కాలక్రమేణా అనేక యుద్ధాలు చేసింది. అమెరికా కనుసన్నల్లో తన అజమాయిషీలోని ఇజ్రాయిల్ అరబ్ దేశాలపై ఆధిపత్యానికి, చమురు మార్కెట్లో దోపిడీలకు చేసిన యుద్ధాలే ఇవి. ప్రతి యుద్ధంలో పాలస్తీనా భూమి ఆక్రమణకు గురవుతూనే ఉంది. ప్రస్తుతం అరకోటికి పైగా పాలస్తీనియన్లు విదేశాల్లోనే తలదాచుకొంటున్నారు. ఇజ్రాయిల్ యుద్ధాల్లో లక్షన్నర మందికి పైగా చనిపోయారు. సొంత భూభాగంలో బందీలుగా బతుకుతున్నారు. సొంత భూమికై పోరాడుతున్న పాలస్తీనియన్లను టెర్రరిస్టులుగా ముద్రవేసి, ఇప్పుడు టెర్రరిజాన్ని నిర్మూలించటానికి ప్రయత్నం చేస్తున్నట్లు ప్రపంచాన్ని నమ్మించటానికి అమెరికా, ఇజ్రాయిల్‌లు ప్రయత్నిస్తున్నాయి.

ఇజ్రాయిల్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ పాలస్తీనా న్యాయపోరాటానికి భవిష్యత్‌లో ఏ విధంగా మద్దతిస్తారు? పాలస్తీనా విముక్తి ఉద్యమానికి సంఘీభావంగా ఇజ్రాయిల్‌పై ఎలా ఒత్తిడి తేగలరో ప్రజలకు వివరించాలి.

మనదేశ స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ నిరంకుశత్వానికి, వలస వాదానికి వ్యతిరేకంగా, అంతర్జాతీయంగా జాతీయ విముక్తి ఉద్యమాలకు, స్వాతంత్ర్య పోరాటాలకు మద్దతు పలుకుతూ వచ్చిన చరిత్ర మనది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి డాక్టర్ మన్మోహన్ సింగ్ వరకూ ఇజ్రాయిల్ విషయంలో జాగ్రత్త వహిస్తూ వారెవ్వరూ ఆ దేశంలో పర్యటించలేదనే విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవాలి. దీని వెనుక పాలస్తీనా కన్నీటి గాథ, ఇజ్రాయిల్ దురహంకార దురాక్రమణ దాగి ఉండటమే కారణం. పాలస్తీనా ప్రజానీకంతో మనదేశం ఎల్లవేళలా సంఘీభావాన్ని ప్రకటిస్తూనే ఉంది. మన జాతీయ నాయకులందరూ వారివారి ఉపన్యాసాలలో, రాతలలో, చేతలలో పాలస్తీనాకు చేయూతనిస్తూ ఉండటమేగాక, ఐక్యరాజ్యసమితి, పలు అంతర్జాతీయ సదస్సుల్లో బాసటగా ఉంటూ ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండిస్తూ వచ్చారు. పాలస్తీనా నాయకుడైన యాసర్ అరాఫత్‌కు టెర్రరిస్టు నాయకునిగా ముద్రవేసి ప్రపంచాన్ని నమ్మించేందుకు అమెరికా, ఇజ్రాయిల్‌లు ప్రయత్నించాయి. పాలస్తీనాకు గుర్తింపునిచ్చి ఢిల్లీలో దౌత్య కార్యాలయాన్ని ప్రారంభించిన ఘనత మన దేశానికి దక్కింది. 70వ దశకంలో పాలస్తీనా ప్రతినిధి బృందం మనదేశం వచ్చినప్పుడు అన్ని పార్టీలు హృదయ పూర్వక స్వాగతం పలుకగా, ఒక్క జనసంఘ్ (ఇప్పటి బీజేపీ) మాత్రమే నిరసనలు తెలిపి ఇజ్రాయిల్ పక్షాన నిలిచింది. 1990 ఓస్లో ఒడంబడికల్లో భాగంగా ఇజ్రాయిల్ పాలస్తీనాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఇప్పటికీ ఇజ్రాయిల్ అమలుపర్చటం లేదు. ఒప్పందం తర్వాత మాత్రం శరవేగంగా ప్రపంచంలోని పలు దేశాల్లో దౌత్య సంబంధాలను ఏర్పరచుకొంది. ఇజ్రాయిల్ శాంతిని గానీ, ఆక్రమిత భూభాగాన్ని గానీ పొందగలదు. అంతేగాని ఎప్పటికీ రెండింటినీ కలిపి పొందలేదు అని జోర్డాన్ రాజు హుస్సేన్ అనటం వెనుక అంతరార్థం లేకపోలేదు. యాసర్ అరాఫత్‌ను ఇజ్రాయిల్ ముట్టడించి గృహ నిర్బంధంలో ఉంచగా, ఎన్డీయే ప్రభుత్వం వివాదస్పదంగా (2003) అప్పటి ఇజ్రాయిల్ ప్రధాని ఏరియల్ షరోన్‌ను ఆహ్వానించి దేశంలో నిరసనలను ఎదుర్కొంది.

అంతర్జాతీయ అమెరికా యుద్ధ కూటాల్లో భాగంగా మధ్య ప్రాచ్యంలో సిరియా, ఇరాన్‌లకు వ్యతిరేకంగా, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనాకు వ్యతిరేకంగా మిలిటరీ కూటములను అమెరికా తయారుచేస్తుంది. ఇప్పటికే రష్యా వ్యతిరేక నాటో కూటమి యూరప్‌లో ఉంది. ఈ వ్యవహారాల్లో భాగంగా భారత్‌ను అమెరికా మచ్చిక చేసుకొని ముందుకు పయనిస్తోంది. అమెరికా యుద్ధ కూటమిలో భారత్‌ను ఒప్పించి, వ్యూహాత్మక సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోటానికి, అమెరికా యుద్ధ నౌకలు మనదేశంలో స్థావరాన్ని కల్పించుకోటానికి లాజిస్టిక్స్ ఒప్పందం కుదిరింది. 70వ దశకాలలో పాకిస్థాన్‌కు సహకరించిన అమెరికా యుద్ధ నౌకలు ఇప్పుడు మనదేశానికి వస్తుంటే వాటికి ఎందుకు ఆశ్రయం కల్పిస్తున్నారో రైట్‌పాయింట్ రచయిత గారికి తెలియాలి! మరి ముస్లిం దేశ స్నేహితునిగా ఒకప్పుడు వ్యవహరించిన అమెరికాను నేడు ఎందుకు మచ్చిక చేసుకొంటున్నారో సమాధానమివ్వాలి. మన కశ్మీర్‌ను భారత పాలిత కశ్మీర్‌గా అమెరికా సంబోధిస్తుంటే మోదీజీ అమెరికాలో ఎందుకు నిరసన తెలపలేదు?

ప్రధాని మోదీ ఇజ్రాయిల్ పర్యటనలో భాగంగా పాలస్తీనా నాయకులను ఎవర్నీ కలవటం లేదు అని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ పర్యటన ముందురోజు మనదేశం తరపున ప్రకటించటం, మన సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించటమే, మన విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటమే. ఈ విషయాన్ని రైట్‌పాయింట్ రచయిత మరిచారు. సాక్షాత్తు అమెరికా అధ్యక్షుడే ఇజ్రాయిల్‌లో పర్యటించినపుడు పాలస్తీనా నాయకుల్ని కూడా వారి భూభాగంలో కలుసుకొన్నారు. కనీసం ఈ తీరిక కూడా మన ప్రధానికి దొరకలేదు. ఇజ్రాయిల్‌ను సందర్శించిన మోదీజీ పాలస్తీనా న్యాయపోరాటానికి భవిష్యత్‌లో ఏ విధంగా మద్దతిస్తారు? పాలస్తీనా విముక్తి ఉద్యమానికి సంఘీభావంగా ఇజ్రాయిల్‌పై ఎలా ఒత్తిడి తేగలరో ప్రజలకు వివరించాలి. మోదీ పర్యటన ఇజ్రాయిల్‌కు నూతన శక్తినిచ్చి పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఆగడాలు పెరుగుతాయనే కోణంలో పరిశీలించాలి.

మన విదేశాంగ విధానం నానాటికీ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజలకు సమ్మతమైనది గాకుండా కేవలం ఒక్క అధికార బీజేపీ, దాని అనుబంధ శక్తులకు ఆమోదయోగ్యంగా మారుతోంది. దీర్ఘకాలంలో ఇది, మనం మరిన్ని సమస్యలను పెంచుకోవటానికి మాత్రమే ఉపయోగపడుతుంది.

■ బుడ్డిగ జమిందార్
కార్యవర్గ సభ్యులు, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరమ్

నవ్య
కుటుంబ కదంబం
ఆంధ్రజ్యోతి



న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చదివాక ఉన్నత చదువుల కోసం యుఎస్ వెళ్లాలనుకున్నారు. కానీ అది వీలుపడలేదు. ఆ తరువాత పెళ్లయిపోయింది. అలాగని కుటుంబానికే పరిమితం కాలేదు. భర్త ప్రోత్సాహంతో ఎంబిఎ ఫైనాన్స్ చదివారు. ఫైనాన్స్ రంగంలో కొన్నాళ్లు పనిచేశారు. ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌గా మునగాకుతో మరో కెరీర్ జర్నీ మొదలుపెట్టారు. మునగతో డైటరీ సప్లిమెంట్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ తయారుచేస్తున్న గౌతమ వెంకట మాధురి ప్రయాణంలో బోలెడు మలుపులున్నాయి. "రోజూ రెండు గ్రాముల మునగని ఆహారంలో చేరిస్తే మాయరోగాలెన్నింటినో దూరంగా ఉంచొచ్చు" అంటున్న ఆమె మాటల్లోనే మరిన్ని మునగ ముచ్చట్లు..

ఆ మూడు మాటలే నడిపించాయి

"నేను ఈ రోజున ఈ రంగంలోకి అడుగుపెట్టానంటే... నా చదువు, మా కుటుంబ నేపథ్యాలు దోహద పడ్డాయని చెప్పొచ్చు. మా నాన్న వాళ్లది గుంటూరు జిల్లా పొన్నూరు దగ్గర కొండముది. అమ్మవాళ్లది చీరాల. అత్తారిల్లు బాపట్ల. నాన్న వీరయ్య ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా, అమ్మ వసుంధరా దేవి 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్'లో ఫార్మసిస్టుగా పనిచేశారు. నాన్న ఉద్యోగరీత్యా ఏలూరులో ఉన్నప్పుడు సెయింట్ థెరెసా హైస్కూల్‌లో పాఠశాల విద్య చదివాను. ఇంటర్మీడియెట్ విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీలో చేశాను. ఆ తరువాత హైదరాబాద్‌లోని హోమ్‌సైన్స్ కాలేజీలో 'న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్'లో గ్రాడ్యుయేషన్ చదివాను. డిగ్రీ పూర్తయ్యాక అమెరికాకి వెళ్లి 'థెరపటిక్ న్యూట్రిషన్' చేయాలనుకున్నాను. అలా వెళ్లాలంటే పదహారేళ్ల చదువు ఉండాలన్నారు. మేం చేసినప్పుడు హోమ్ సైన్సులో డిగ్రీ మూడేళ్లే. దాంతో ఒక ఏడాది తక్కువ పడిందని ఉస్మానియా నుంచి 'న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్'లో పిజి డిప్లొమా చేశాను. కానీ, స్టూడెంట్ వీసా రాకపోవడంతో అమెరికాలో చదవాలన్న ఆశ తీరకుండా పోయింది.

నివారణ గురించి ఆలోచించరు

ఆ తరువాత ఇ. ఎల్. చంద్రశేఖర్‌తో పెళ్లయ్యింది. ఆయన 'వెటర్నరీ సర్జరీ అండ్ రేడియాలజీ'లో పిహెచ్‌డి చేశారు. చదువుకోవాలన్న నా ఉత్సాహాన్ని ఆయన ప్రోత్సహించారు. దానివల్లే పాప పుట్టాక జెఎన్‌టియు నుంచి ఎంబిఎ ఫైనాన్స్ చేశాను. డిస్టింక్షన్‌లో పాసయ్యాను. ఎంబిఎ చదువు పూర్తయ్యాక సాఫ్ట్‌వేర్ రంగంలో ఐదేళ్లు పనిచేశాను. బాబు పుట్టాక ప్రైవేట్ ఇన్సూరెన్స్ రంగంలో 'ఫైనాన్షియల్ అడ్వైజర్'గా చేరాను. ఈ రంగంలో పనిచేస్తున్నప్పుడు తక్కువ కాలవ్యవధిలోనే ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్(ఎండిఆర్‌టి)లో వరసగా మూడుసంవత్సరాలు పాల్గొన్నాను. ఇది ప్రీమియర్ అసోసియేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ ప్రొఫెషనల్స్‌కి సంబంధించిన సంస్థ. అలాగే న్యూయార్క్ లైఫ్ ఇన్సూరెన్స్ బిల్డింగ్‌లో బ్రాంజ్ ప్లేట్ మీద నా పేరు రాసి ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలో పనిచేస్తున్నప్పుడు క్యాన్సర్ వల్ల ఇబ్బంది పడుతున్న వాళ్లను చూశాను. గ్రాడ్యుయేషన్‌లో చదివిన డైటెటిక్స్... హెల్త్ ఇన్సూరెన్స్‌లో పనిచేస్తున్నప్పుడు ఆలోచించేలా చేసింది. అదేంటంటే... కాలుష్యం, జీవనవిధానాల వల్ల ఎక్కువమంది ప్రివెన్షన్ (రోగ నివారణ) మీద దృష్టి పెట్టడం లేదని అర్థమైంది. ప్రివెన్షన్, డైటరీ సప్లిమెంట్‌ల మీద ప్రజలకి ఎందుకు అవగాహన లేకుండా పోయిందనే ప్రశ్న నాలో తలెత్తింది. ఆ సమయంలోనే కేరళకు ఫ్యామిలీ టూర్ వెళ్లాం. అక్కడ 'మెడిసినల్ వ్యాలీ' అనే పర్యాటక ప్రదేశానికి వెళ్లాం. అక్కడి వాళ్లకి ఆయుర్వేదం మీద అవగాహన, ఆయుర్వేద ఉత్పత్తుల వాడకం ఎక్కువగా ఉందనిపించింది అది చూశాక! కానీ మన దగ్గర చూస్తే ప్రివెన్షన్ మీద, డైటరీ సప్లిమెంట్స్ మీద దృష్టే లేదు. జబ్బు వస్తే ఆసుపత్రికి వెళ్లడమే కానీ... రోగం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆలోచించరు. ఇది నన్ను బాగా ఆలోచింపచేసింది. ఇలా పలు అంశాలు కలిసి నన్ను ఈ దిశగా నడిపించాయి.

ఒక్క పూట తిండి కోసం...

మునగాకు ఎంతో శక్తిమంతమైనది. అది ఎంత సూపర్ ఫుడ్ అంటే... ఎన్నో వ్యాధుల నివారణకి పనిచేస్తుంది. వచ్చిన వ్యాధుల నుంచి ఉపశమనం కూడా కలిగిస్తుంది. అందుకని దాన్నే కీలకంగా చేసుకుని నా పని మొదలుపెట్టాను. అదీ కాక మా మామగారు స్వర్గీయ ఇ. నాగేశ్వరరావు మునగాకు మీద స్టడీ చేశారు. బాటనీలో పిహెచ్‌డి చేశారు. ఆయన్ని 'బాటనీ' నాగేశ్వరరావు అని పిలిచేవారంతా. అది కూడా నన్ను మునగాకు ఎంపిక చేసుకునేలా చేసిందనే చెప్పొచ్చు. అదీకాక నేను గ్రాడ్యుయేషన్ చదివేటప్పుడు 'ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్' అనే ప్రోగ్రాం ఒకటి ఉండేది. అందులో భాగంగా ఆరు నెలల పాటు పల్లెల్లో పనిచేయాలి. అప్పుడు నాకు అల్పాదాయ వర్గాల వాళ్లు పోషకాహారలోపంతో ఎంత ఇబ్బంది పడతారో తెలిసింది. తిండి దొరకడమే కష్టంగా ఉన్న వాళ్లకి పోషకాహారం గురించిన ఆలోచన ఎలా ఉంటుంది? పిల్లల్ని స్కూల్‌కి పంపిస్తే ఒక్కపూటైనా తిండి దొరుకుతుంది అనుకునే పరిస్థితి వాళ్లది. అది చూసినప్పుడు ఇటువంటి వాళ్లకి డైటరీ సప్లిమెంట్స్ అతి తక్కువ ధరలో అందించే ప్రయత్నం చేయాలనుకున్నా. మునగ ద్వారా అది సాధ్యమవుతుంది అనిపించింది. మూడేళ్లు దానికి సంబంధించిన విషయాల మీద పరిశోధించి 2015 జూన్‌లో 'బ్లిస్' పేరిట శ్రీకారం చుట్టాను.

అలాగైతే కుదరదని...

గొంగళిపురుగు రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలు మన వాతావరణంలో మునగ బాగా పెరుగుతుంది. ప్రజల్లో మునగ గురించి అవగాహన పెంచితే మనదేశంలో మహిళలు, పిల్లలు పోషకాహారలోపంతో బాధపడడం అనేదే ఉండదు. ఆయుర్వేదంలో ఉసిరి, మిగతా వాటి మీద దృష్టి పెట్టారే తప్ప మునగాకు మీద అంతగా దృష్టి సారించలేదు. ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో మునగాకుతో ఉత్పత్తులను తయారుచేసిన మొదటి దాన్ని నేనే. ముందు ట్యాబ్లెట్స్, క్యాప్సూల్స్. పౌడర్ వంటి డైటరీ సప్లిమెంట్స్ తయారుచేశాను. అయితే ఇక్కడో ఇబ్బంది వచ్చి పడింది. వీటితో వచ్చిన చిక్కేంటంటే ఎంత మోతాదు వాడాలి? ఎలా వాడాలి? - డాక్టర్ లేదా డైటీషియన్ చెప్తేనే కానీ వాడడం కుదరదు. కానీ మునగను అందరికీ చేర్చాలంటే ఏం చేయాలా అని ఆలోచించా...! ఆ ఆలోచనే ఆహార ఉత్పత్తుల తయారీకి బీజం వేసింది. మునగతో నల్లకారం, చిక్కీ, పాపడ్‌లను రుచికరంగా తయారుచేశాం. వీటికి మార్కెట్‌లో మంచి రెస్పాన్స్ వచ్చింది. పోషక విలువలు పోకుండా, రుచికరంగా తయారుచేసి, ప్యాకింగ్ చేయడం కోసం కాస్త ఎక్కువ సమయమే తీసుకున్నాం. అలా మొత్తం మీద మార్కెట్‌లోకి వచ్చేందుకు రెండేళ్లు పట్టింది. జనవరి 2017 నుంచి మార్కెట్‌లో వచ్చాం. మంచి స్పందన వస్తోంది. వ్యాపారంలో కాస్త స్థిరపడ్డాక గ్రామీణ ప్రాంతాలకు చౌకధరల్లో మా ప్రొడక్ట్ అందివ్వాలనుకుంటున్నా.



ఇదో యజ్ఞంలా చేస్తున్నా

ఈ ఉత్పత్తులు తయారుచేసేందుకు మునగాకుని ఎలా పడితే అలా పెంచకూడదు. ప్రత్యేక సేంద్రియ పద్ధతుల ద్వారా పంటపండిస్తున్నాం. సేకరణ విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు పాటించాలి. అలాగైతేనే పోషకవిలువలు పదిలంగా ఉంటాయి.

మునగాకు సర్వరోగనివారిణి. 300 వందల వ్యాధులను అరికట్టగలిగే నిధి. ఆర్థరైటిస్, క్యాన్సర్, హార్ట్, థైరాయిడ్ ప్రాబ్లమ్స్ .. ఇలా ఎన్నింటికో పనిచేస్తుంది. మా ఉత్పత్తులను ఆయా శరీరతత్వాలను బట్టి ఎంత వాడాలనే విషయం చెప్పడం కోసం న్యూట్రిషనిస్టుల బృందం సర్వీసులు అందిస్తోంది. మా క్లయింట్లకు ఈ సర్వీసులు ఉచితం! మా ఉత్పత్తులు బ్లిస్‌గ్రీన్ ఫామ్స్ వెబ్‌సైట్‌తో పాటు అమెజాన్‌లోనూ లభిస్తున్నాయి.



అలాగే ఎండకు ఆరబెడితే పోషకాలు పోతాయి. షేడ్ డ్రై... అంటే నీడలో ఆరబెట్టాలి. తరువాత ప్యాకింగ్ కూడా జాగ్రత్తగా చేయాలి. మంచి నాణ్యతతో కూడిన ఆకు అయితేనే ఆకుపచ్చని పొడి వస్తుంది. లేదంటే ధనియాల పొడి రంగుకి వచ్చేస్తుంది. దీనికోసమని 'బ్లిస్ ఆగ్రో ఫామ్స్' ఏర్పాటుచేశాం. అందులో 30 ఏళ్ల అనుభవం ఉన్న శాస్త్రి గారితో కలిసి పనిచేస్తున్నాం. ఎక్కువ ప్రొడక్ట్ కావాల్సి వచ్చినప్పుడు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా మహిళల్ని ఇందులో భాగం చేయాలనుకుంటున్నా. సంగారెడ్డి దగ్గర ఘనాపూర్ గ్రామంలో ఆగ్రోఫామ్స్ పెంచుతున్నాం. ఇదంతా ఒక యజ్ఞం! మా ఉత్పత్తులు తీసుకున్న వాళ్లకి కాంప్లిమెంటరీగా డైటీషియన్ సర్వీసులు కూడా ఇస్తున్నాం. మహిళలకే ఇలాంటి సప్లిమెంట్ల అవసరం ఎక్కువ. పాలిచ్చే తల్లులు, గ్రామీణ మహిళలు, వర్కింగ్ మహిళల కోసం బలమైన విభాగం ఒకటి తయారు చేయాలనేది నా ఉద్దేశం. మా అమ్మ నాకు ఎన్నో రకాలుగా స్ఫూర్తి. అలాగే వాసంతి మేడమ్ అనే ఆవిడ ఒక మాట చెప్పారు. అది నా మనసులో బలంగా ముద్రించుకుపోయింది. అదేంటంటే... శ్రీమాత, గోమాత, భూమాత! ఈ మూడింటితో వ్యవసాయాన్ని సేంద్రియ పద్ధతిలో చేయగలిగితే ఆ శక్తిని ఎవరూ ఆపలేరు. దీనర్థం ఏంటంటే... ఆడ మనిషి పూనుకుని గోఆధారిత వ్యవసాయం చేస్తే ఏ శక్తీ వారిని ఆపలేదని! నిజంగానే అందులో లభించే సంతృప్తి ఎన్ని కోట్లు సంపాదించినా రాదు అనేది ప్రాక్టికల్‌గా తెలుస్తోంది నాకు. మన శక్తి, జ్ఞానాల్ని నలుగురికీ పంచేలా చేస్తే మనం రేపు వెళ్లిపోయాక బ్లిస్‌ఫుల్ (పరమానందం)గా ఉంటుంది. అందుకే నేను ఏ పనిచేసినా 'బ్లిస్' పేరు పెట్టుకుంటాను."

• కిరణ్మయి
ఫోటోలు: అశోకుడు

నగధగ

పెద్దగా.. ముద్దుగా..

అలంకరణ విషయంలో కొన్నిసార్లు నియమాల్ని ఉల్లంఘించాల్సి వస్తుంది. హెవీగా కనిపించే ఇయర్ రింగ్స్ విషయంలోనైతే అసలు రాజీ పడలేం! ముచ్చటపడి కొనుక్కున్న జూకాలు, లోలాకులు, బుట్టలు, కుందన్ కమ్మలను ఎప్పుడెప్పుడు ధరించాలా? అని ఆలోచిస్తూ కూర్చోకుండా ఈ జ్యూవెలరీ టిప్స్ ఫాలో అయిపోండి!





- పెద్ద అంచున్న జరీ చీరలకు కుందన్‌లు బాగుంటాయి. 30 - 40 గ్రాముల్లో తయారైన కుందన్ సెట్‌లను ఎంచుకోవాలి. వీలైతే అన్ని చీరలకు మ్యాచ్ అయ్యేలా తెలుపు, ఎరుపు, ఆకుపచ్చ రాళ్లు పొదిగిన సెట్స్ ఎంచుకోవాలి.
- కొన్ని సార్లు వెండి జరీ మీదకు మనసు మళ్లుతుంది. ఇలాంటప్పుడు బంగారానికి బదులుగా వెండి ఇయర్ రింగ్స్ ధరించాలి.
- తెలుపు, వెండి జరీ చీరల మీదకు ప్లాటినం, వెండి నగలు బాగుంటాయి.
- వజ్రాలు పొదిగిన ప్లాటినం ఇయర్ రింగ్స్ మోడర్న్ గౌన్లు, ఫ్రాక్‌ల మీదకు చక్కగా నప్పుతాయి.
- ధరించే బ్లౌజ్ నెక్‌లైన్‌ను బట్టి పెద్ద, చిన్న చెవి రింగులు ధరించాలి. పెద్ద నెక్ ఉండే బ్లౌజులకు మ్యాచ్ అవటం కోసం షాండ్లియర్ ఇయర్ రింగ్స్ ఎంచుకోవాలి. ఇలాంటి ఇయర్ రింగ్స్ ధరించినప్పుడు నెక్లెస్ మానేయాలి.
- టియర్ డ్రాప్, డ్యాంగిల్ ఇయర్ రింగ్స్, డ్రాప్ డ్యాంగిల్స్ ఫ్యాన్సీ డ్రస్‌ల మీదకు బాగుంటాయి. కిందకి వేలాడే డ్రాప్స్ జాతి రాళ్లతో పొదిగినవైతే ధరించిన దుస్తులకు మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి.
- టెంపుల్ జ్యూవెలరీ కొనాలనుకుంటే పనితనానికే ప్రాధాన్యం ఇవ్వాలి. మేకింగ్ చార్జీలు ఎక్కువైనా ప్రత్యేకంగా కనిపించే వాటినే ఎంచుకోవాలి.
- భారీ ఇయర్ రింగ్స్ కొనేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. వీటి ఎంపికలో ఇతరుల్ని అనుకరించటం తగదు. శరీర ఛాయ, డ్రస్సింగ్ స్టయిల్, పాల్గొనే వేడుకలు... ఈ అంశాలన్నీ దృష్టిలో పెట్టుకుని అందుకు తగిన వాటినే ఎంచుకోవాలి.
- ఒకరికి నప్పినవి మరొకరికి ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. కాబట్టి ఇయర్ రింగ్స్ రెండు చెవులకూ పెట్టుకుని చూసి సంతృప్తి కలిగిన తర్వాతే తీసుకోవాలి.
- బుట్ట కమ్మలు సంప్రదాయ దుస్తులకు నప్పుతాయి. డ్రాప్‌లెట్స్ వేలాడుతూ ఉండే బుట్ట కమ్మలైతే జాతి రాళ్లతో పొదిగిన వాటిని ఎంచుకోవాలి.
- రాళ్ల నగల విషయంలో తరుగు, మేకింగ్ ఛార్జీలు ఎక్కువే! కాబట్టి మొత్తం బరువుకు 10 శాతం అదనంగా జోడిస్తారని గుర్తుంచుకోండి.
- కమ్మలకు వెనక ఉండే సీల విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. స్క్రూ లేదా సీల.. ఈ రెండిట్లో మీ అనుకూలతను బట్టి అవసరమైనదాన్ని ఎంచుకోవాలి. గుచ్చుకుని ఇబ్బంది పెట్టకుండా ఉండాలంటే వెనక సీల ఉండే కమ్మలనే ఎంచుకోవాలి.



మంజులా రావు,
మంజుల జ్యువెలర్స్,
9550545432

బ్యూటీ

పసిడి మేని ఛాయకు

- స్నానం దగ్గర తీసుకునే జాగ్రత్తలు పిల్లల మేని ఛాయ మెరిసిపోయేందుకు దోహదం చేస్తాయి. స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దన చేయడం, నలుగు పెట్టి స్నానం చేయించడం వల్ల చర్మ కాంతి రెట్టింపు అవుతుంది. మర్దన చేయడం చిన్నారుల శారీరక ఎదుగుదలకూ దోహదం చేస్తుంది.
- తేనె తీసుకోవడం కూడా మేని ఛాయకు మేలు చేస్తుంది. తేనెలో ఉండే విటమిన్-బి చర్మం రంగును మెరిపించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.
- కొబ్బరి నీటితో ముఖం, శరీరాన్ని మర్దన చేయడం వల్ల మంచి రంగు వస్తుంది.
- పళ్లు తింటే ఆరోగ్యానికే కాదు అందానికీ మంచిది. కాస్త పెద్దపిల్లల్లో చర్మం పాలరంగు సంతరించుకోవాలంటే బొప్పాయి, అనాస పళ్లు పిల్లలకు తినిపిస్తుండాలి.
- టీనేజ్‌లోకి వచ్చిన పిల్లలకు చర్మ సంబంధమైన సమస్యలు పెరుగుతుంటాయి. హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి కావడమే ఇందుకు కారణం. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్యను అధిగమించవచ్చు.



ఫిట్‌మంత్ర

జిమ్‌కు వెళ్తున్నారా!

ఒకప్పుడు కేవలం బాడీ బిల్డింగ్‌పై దృష్టి ఉన్నవాళ్లు మాత్రమే జిమ్‌కు వెళ్లేవాళ్లు. తర్వాతి కాలంలో బరువు తగ్గడం కోసం వర్కవుట్లు చేయడం మొదలైంది. ఇప్పుడు కాలేజ్ ఏజ్ వచ్చిన కుర్రాళ్లు చాలా మంది జిమ్‌కు సై అంటున్నారు. మెరుగైన శరీరాకృతి కోసం ఫుల్‌గా వర్కవుట్లు చేస్తున్నారు.

ఆరోగ్యంపై అవగాహన పెరగడం కూడా యువతను జిమ్‌వైపు నడిపిస్తోంది. బాడీఫిట్‌గా ఉంచడంతో పాటు జిమ్‌కు వెళ్లేవాళ్లు మానసికంగా కూడా ఫిట్‌గా ఉంటున్నారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. అయితే జిమ్‌కు వారం రోజులు వెళ్లినంత మాత్రాన తీరైన ఆకృతి రాదు. ఓపికగా వర్కవుట్స్ చేస్తుండాలి. అయితే చాలామంది జిమ్‌కు వెళ్లే తొలిరోజుల్లో ఉత్సాహంగా బయల్దేరుతారు. ఓ పదిరోజులు పోగానే డుమ్మాలు కొడుతుంటారు. ఇలాంటి వారు ఎన్ని నెలలు జిమ్‌కు వెళ్లినా ఫలితం అంతగా కనిపించదు. ఆరునెలల పాటు రెగ్యులర్‌గా వెళ్తేగాని బాడీ ఫిట్‌గా మారదని చెబుతున్నారు జిమ్ ట్రైనర్లు.

డైట్ కంట్రోల్..

ఎక్సర్‌సైజ్ పూర్తయ్యాక ఒక్కసారి నిస్సత్తువగా అనిపిస్తుంది. అందుకు కారణం వర్కవుట్స్ తర్వాత శరీరం కెలోరీలతో పాటు కొన్ని బలవర్థకమైన పోషకాలను కోల్పోతుంది. అందుకే వ్యాయామం అయిపోయిన తర్వాత బాగా ఆకలిగా అనిపిస్తుంది. ఆకలిగా ఉందని మళ్లీ రుచికరమైన భోజనంతో పొట్టంతా నింపేస్తే..! బరువు తగ్గకపోగా పెరుగుతాం. జిమ్‌కు వెళ్లడం మొదలుపెట్టాక ప్రొటీన్స్ ఎక్కువగా ఉండే డైట్ ఫాలో అవ్వాలి. ప్రొటీన్ షేక్స్ ఎక్కువగా తీసుకోవాలి. ఇది సాధ్యం కానప్పుడు జిమ్ నుంచి వచ్చిన తర్వాత ఉడికించిన ఓట్స్, ఎండు ద్రాక్ష, జీడిపప్పు, బాదాం పప్పు కలిపి తినాలి. ఒక అరటి పండు, ఒక గ్లాస్ పాలు తీసుకున్నా తక్షణ శక్తి పొందవచ్చు. ఉడికించిన గుడ్డును, పొట్టు తీయని తృణ ధాన్యాలతో కలిపి తినడం వల్ల రోజంతటికీ కావాల్సినంత మాంసకృత్తులు అందుతాయి. ఉడికించిన చిలకడదుంపలు రెండు తిన్నా.. రెడిమేడ్ ఎనర్జీ వచ్చేస్తుంది. మరెందుకాలస్యం ఈ టిప్స్ ఫాలో అవుతూ జిమ్‌కు వెళ్లిపోండి.



ఆన్‌లైన్ ఆరోగ్య వేదిక

అల్లం రసం, తేనె కలుపుకుని తాగితే దగ్గు తగ్గుతుంది. పరగడుపునే తులసి ఆకులు తినటం ఆరోగ్యకరం...ఇలాంటి ఆరోగ్య సూత్రాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఉండటం మనం చూస్తూ ఉంటాం. అయితే వీటిలో దేన్ని పాటించాలో, ఏ చిట్కా ఫలితాన్నిస్తుందో అర్థం కాక అయోమయంలో పడిపోతూ ఉంటాం. ఇలాంటి సంశయాలకు చెల్లు చీటీ రాయాలనుకున్న కొందరు కేరళ వైద్యులు అందు కోసం ఏకంగా ఓ ఫేస్‌బుక్ పేజీనే క్రియేట్ చేసేశారు. .'ఇన్‌ఫో క్లినిక్' ఫేస్‌బుక్ పేజీతో ప్రజల ఆరోగ్య సందేహాలను నివృత్తి చేస్తున్న కేరళ యువ వైద్యుల వివరాల్లోకి వెళ్తే..



వినూత్నం

కేరళలో వర్షాకాలం వచ్చిందంటే లెక్కలేనన్ని నీటి సంబంధ వ్యాధులు విజృంభించేస్తాయి. వాటిలో ఒకటి డెంగ్యూ. ఈ వ్యాధికి కేరళ ప్రజలు ఓ వంటింటి చిట్కాను ప్రయోగిస్తూ ఉంటారు. బొప్పాయి ఆకుల రసం తాగటం ద్వారా డెంగ్యూ వల్ల రక్తంలో తగ్గిన ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచుకోవచ్చనేది అక్కడి ప్రజల నమ్మకం. ఈ నమ్మకానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారం లేకపోయినా అందరూ ఆచరిస్తున్నారు కదా అని ఆఖరుకి వైద్య వృత్తిలో ఉన్న వాళ్లు అదే బాట పట్టారు. దాంతో తగిన చికిత్స అందక వ్యాధి



తీవ్రమై ఆస్పత్రులకు పరుగులెత్తే రోగుల సంఖ్య పెరిగిపోయింది. ఇందుకు అసలు కారణాన్ని కనిపెట్టిన కొందరు యువ వైద్యులు ఇలాంటి పిచ్చి నమ్మకాలకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలో 'ఇన్‌ఫో క్లినిక్' అనే ఓ ఫేస్‌బుక్ పేజీని తయారు చేశారు. దీన్లో డెంగ్యూకు అనుసరిస్తున్న వైద్యం నిరాధారమైనదని, అందుకు మెడికల్ జర్నల్స్, శాస్త్రీయ అధ్యయనాలను ఆధారాలుగా చూపారు. దాంతో ఆ పోస్ట్‌కు ఆదరణ పెరిగింది. ఆఖరుకు రాష్ట్ర ఆరోగ్య విభాగంలోని ఇన్‌స్పెక్టర్లు కూడా తమ ఈ యువ వైద్యులు నిరూపించిన విషయాన్ని పాఠాలతో కలిపి చెప్పటం మొదలుపెట్టారు.

అర్థంలేని నమ్మకాలకు చెల్లు చీటీ

డెంగ్యూ వ్యాధికి బొప్పాయి వైద్యం నిరాధారమైనదని నిరూపిస్తూ ఈ యువ వైద్యులు రాసిన ఫేస్‌బుక్ పేజి తక్కువ సమయంలోనే రాష్ట్రవ్యాప్త ప్రజలెందరికో చేరింది. ఇప్పటిదాకా దీన్ని కొన్ని వేల మంది షేర్ చేశారని, వందల్లో కామెంట్లు వచ్చాయని, ఆ పేజీకి అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్న కోళిక్కోడ్‌లోని ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ఉద్యోగిని 'షిమ్నా అజీజ్' మీడియాకు చెప్పింది. గతేడాది అక్టోబరు 11న ప్రారంభమైన ఇన్‌ఫో క్లినిక్ ప్రస్తుతం సాధారణ ప్రజలకు ఆరోగ్యం, వ్యాధులు, వాటికి వైద్య చికిత్సల గురించి ఎన్నో అనుమానాలను తీర్చే వేదికగా నిలిచింది.

వైద్యులే అడ్మినిస్ట్రేటర్లు

ఇన్‌ఫో క్లినిక్ మరో అడ్మిన్ అయిన కొట్టాయం ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ లెక్చరర్ పి.ఎస్.జినేష్ 'ఇన్‌ఫో క్లినిక్' ప్రారంభానికి కారణం వివరిస్తూ...'చాలా చోట్ల టీకాలు, ఆధునిక వైద్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతోంది. అలాంటి అర్థంలేని నమ్మకాల్ని పాటించటం ప్రజల ప్రాణాలకే ప్రమాదం. కాబట్టి మా వంతుగా ప్రజల్ని ఎడ్యుకేట్ చేయటం కోసం సోషల్ మీడియాను ఎంచుకున్నాం' అని చెప్పాడు. మొదట్లో ఈ పేజిని నలుగురు, ఐదుగురు డాక్టర్లు మాత్రమే సందర్శించేవారు. ఇప్పుడు ఐదుగురు అడ్మిన్లు, పాతిక మంది డాక్టర్లతో మధ్య చర్చలు, వ్యాసాలతో పేజి ఎందరో ప్రజల అనుమానాలను నివృత్తి చేసే స్థాయికి ఎదిగింది.

36 మంది ఫాలోవర్లు, 35 వేల లైకులు

'ఇన్‌ఫో క్లినిక్‌లో ఓ అంశం గురించిన సమాచారం పోస్ట్ చేసేముందు దానికి సంబంధించిన వైద్యపరమైన అంశాల గురించి వైద్యులంతా చర్చించుకుంటారు. తమ దగ్గరున్న సమాచారాన్ని క్రాస్ చెక్ చేసుకుంటారు. వాదనలు, ప్రతివాదనలు సాగుతాయి. ఫలితంగా తాము చెప్పదలుచుకున్న అంశం తుది రూపు సంతరించుకున్న తర్వాతే వైద్యులు ఆ విషయాన్ని ఫేస్‌బుక్‌లో పెడుతుంటారు. ఈ వైద్య బృందానికి ప్రజల నుంచి రకరకాల వ్యాధుల గురించి సందేశాలు వస్తూ ఉంటాయి. వాటికి సమాధానాలు కూడా రాస్తూ ఉంటారీ యువ వైద్యులు. ప్రస్తుతానికి ఇన్‌ఫో క్లినిక్‌లో వైద్యులు వారానికి 3 పోస్టులు పెడుతున్నారు. 36 వేల మంది ఫాలోవర్లతో, 35 వేల లైక్‌లతో 'ఇన్‌ఫో క్లినిక్' ప్రజల్లో ఆరోగ్య చిట్కాల పట్ల ఉన్న భ్రమల్ని పటాపంచలు చేస్తూ వేగంగా మరింత ముందుకు దూసుకుపోతోంది.

సమస్యల్లేని స్టే!

ట్రావెల్ టిప్స్

టూర్లకు వెళ్లేటప్పుడు మంచి హోటల్స్‌ను వెతుక్కోవడం సహజం. ప్రపంచాన్నే ముంగిట నిలిపిన ఇంటర్నెట్‌లో ఈ వెతుకులాట ఇంకా సులభమైపోయింది. అయితే కొన్ని విషయాల పట్ల దృష్టి నిలిపితే సమస్యలు లేకుండా సాగిపోయి టూర్‌ను మరింత ఎంజాయ్ చేయొచ్చు. అందుకు హోటల్స్ ఎంపికలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చదవండి...



* చాలా వరకు హోటల్స్ అతిథుల్ని ఆకర్షించడం కోసం టౌన్‌కు దగ్గరగా, చుట్టుపక్కల అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్టు చెప్తుంటాయి. కాని చాలాసార్లు అందుకు విరుద్ధంగా ఉండే అవకాశం ఉంది. అందుకని హోటల్ బుక్ చేసేముందు గూగుల్ మ్యాప్‌లో ఆ హోటల్ విమానాశ్రయానికి, బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్లకి ఎంత దూరంలో ఉందో చూసుకోవాలి.
* హోటల్ బుకింగ్స్‌లో బెడ్‌సైజ్, ఎన్ని బెడ్స్ కావాలి వంటి ప్రాధాన్యతలు చెప్పమంటాయి. కాని చాలా హోటల్స్‌లో ఈ ప్రాధాన్యతలు కచ్చితంగా అమలవ్వవు. అన్నిసార్లూ అవన్నీ అందుబాటులో లేకపోవచ్చు.
* హోటల్ ఉద్యోగులతో నవ్వుతూ మాట్లాడండి. చెక్‌ఇన్ కాగానే ఫ్రంట్ డెస్క్‌లో ఉన్న వాళ్లను పలకరించండి, క్లీనింగ్ స్టాఫ్‌కి హలో చెప్పండి. ఇదంతా మీకెలా అనిపించినప్పటికీ ఆ హోటల్‌లో ఉన్నంత కాలం మీకివి ఎంతగానో ఉపయోగపడతాయి.
* కొన్ని వెబ్‌సైట్‌లు ట్రావెల్ ప్యాకేజీల్లో భాగంగా వసతి, విమాన టికెట్లు కలిపి అందిస్తుంటాయి. ఇలాంటివి ఉపయోగించుకుంటే మీ హోటల్ ఖర్చు తగ్గిపోతుంది.
* కొత్తగా అతిథులను ఆకర్షించడానికి కొన్ని హోటల్స్ థీమ్డ్ ప్యాకేజ్ డీల్స్‌ను ఇస్తుంటాయి. వినేందుకు ఆసక్తికరంగా ఉంటాయి. కాని వాళ్లు చెప్పినంత విలువైనవిగా ఉండవు. ఈ ప్యాకేజీల్లో కొన్నిసార్లు మీరు చూడాలనుకోనివి, మీకు అనవసరం అనిపించినవి కూడా ఉంటుంటాయి. దానివల్ల వాస్తవానికి మీరు ఖర్చు పెడదామనుకున్న దానికంటే ఎక్కువ ఖర్చు పెట్టే అవకాశం ఉంటుంది.
* మనలో చాలామంది పుట్టినరోజు, పెళ్లిరోజు, ప్రత్యేక సందర్భాల కోసం టూర్లు ప్లాన్ చేస్తుంటారు. ఒక వారం లేదా అంతకంటే ముందుగానే మీరు ఏ హోటల్‌లో అయితే ఉండబోతున్నారో ఆ హోటల్ స్టాఫ్‌కి దాని గురించి చెప్పాలి. ఇలా చేయడం వల్ల హోటల్ గదిలో అడుగుపెట్టేసరికి షాంపేన్ బాటిల్ వంటివి స్వాగతం చెప్తాయి.

వాతావరణం ఆహ్లాదంగా ఉండే ఈ సమయంలో టూర్ ప్లాన్ చేసుకుంటే బిజీ లైఫ్ నుంచి మంచి రిలీఫ్ దొరుకుతుంది. ఈ సమయంలో ఎయిర్‌లైన్స్, హోటల్స్ మంచి డిస్కౌంటును అందిస్తుంటాయి. ఈ నెలలో టూర్ ప్లాన్ చేసుకుంటే కనుక ఈ ప్రదేశాలను ఎంపిక చేసుకోవచ్చు.



ట్రావెల్ గైడ్

ఆగస్టులో ఆహ్లాదంగా...!

ఖజురహో

మధ్యప్రదేశ్‌లోని ఖజురహో సందర్శించడానికి ఈ నెల అనువైనది. వారసత్వ సంపదను చూడాలనుకునే వారికి బెస్ట్ ఆప్షన్. ఇక్కడి నిర్మాణాలు, శిల్ప సౌందర్యం మంత్రముగ్ధుల్ని చేస్తాయి. శృంగార శిల్పకళా వైభవాన్ని ఇక్కడ చూడొచ్చు.
చూడాల్సిన ప్రదేశాలు : దేవి జగదాంబ టెంపుల్, మహదేవ టెంపుల్, లక్ష్మణ ఆలయం, ఆర్కియాలజికల్ మ్యూజియం, శివసాగర్ లేక్, రానే వాటర్‌ఫాల్.
ఎలా చేరుకోవాలి? : ఖజురహో ఎయిర్‌పోర్టుకు అన్ని ప్రధాననగరాల నుంచి విమాన సర్వీసులున్నాయి. రైల్వేస్టేషను ఉంది. రోడ్డు మార్గంలోనూ చేరుకోవచ్చు. ఝాన్సీ నుంచి 230కి.మీ, భోపాల్ నుంచి 375 కి.మీ దూరంలో ఉంటుంది.

మాండూ

వర్షాలు పడే సమయంలో ఏ ప్రాంతాలు సందర్శనకు అనువుగా ఉంటాయో చెక్ చేస్తే అందులో మొదటి స్థానంలో ఉంటుందీ మాండూ. మధ్యప్రదేశ్‌లోని ఈ ప్రాంతంలో ఆఫ్ఘన్ శైలి నిర్మాణాలు, చారిత్రక ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. ఇంటి అలంకరణ వస్తువులు, టెక్స్‌టైల్స్, ఫ్యాబ్రిక్ కొనవచ్చు.
చూడదగ్గ ప్రదేశాలు : జహాజ్ మహల్, రాణీ రూపమతి పెవిలియన్, రాజ్ బహదూర్ ప్యాలెస్, జామీ మసీద్, హోషంగ్ టూంబ్, హిండోలా మహల్, జైన్ టెంపుల్, అష్రఫి మహల్.
ఎలా చేరుకోవాలి? : 99కి.మీ దూరంలో ఉన్న ఇండోర్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటే అక్కడి నుంచి క్యాబ్‌లో లేదా బస్సులో మాండూ చేరుకోవచ్చు. 124 కి.మీ దూరంలో రత్లాం రైల్వేస్టేషన్ ఉంది.



చిరపుంజి

ఏడాది పొడవునా వర్షం కురిసే ప్రదేశంగా మేఘాలయలోని చిరపుంజికి పేరుంది. అయితే మాన్‌సూన్ సీజన్‌లో వెళితే మరింత మజాగా ఉంటుంది. ప్రపంచంలో ఎప్పుడు తడిగా ఉండే ప్రదేశాల్లో దీనిది రెండో స్థానం. ఆగస్టు నెలలో వెళితే కొండల నిండా పరుచుకున్న పచ్చదనం కనువిందు చేస్తుంది. స్వచ్ఛమైన గాలి, వాతావరణం మనసుకు ఆహ్లాదాన్నిస్తాయి.
చూడదగ్గ ప్రదేశాలు : నొహకలికై వాటర్‌ఫాల్, డబుల్ డెకర్ లివింగ్ రూట్ బ్రిడ్జ్, డైన్‌థెలెన్ వాటర్ ఫాల్, మౌస్మై ఫాల్.
ఎలా చేరుకోవాలి? : సమీపంలో అంటే 170 కి.మీ దూరంలో గౌహతి ఎయిర్‌పోర్టు ఉంది. రైల్వేస్టేషన్ కూడా అక్కడే ఉంది. గౌహతి చేరుకుంటే అక్కడి నుంచి ట్యాక్సీలో చిరపుంజి చేరుకోవచ్చు.

బికనీర్

ఆగస్టు నెలలో, మాన్‌సూన్ సమయంలో సందర్శనకు అనువైన మరో ప్రదేశం ఇది. రాజాస్థాన్‌లోని థార్ ఎడారి మధ్యలో ఉండే ఈ పట్టణం అందాలు చూసి తీరాల్సిందే. 16వ శతాబ్దం నాటి జూనాగఢ్ ఫోర్ట్, కర్ణిమాతా టెంపుల్ ఆకట్టుకుంటాయి. చారిత్రక ప్రదేశాలను ఇష్టపడే వారికి బికనీర్ బాగా నచ్చుతుంది. థార్ ఎడారిలో ఒంటెపై ప్రయాణం మధురానుభూతిని అందిస్తుంది.
చూడదగిన ప్రదేశాలు : జూనాగఢ్ ఫోర్ట్, కర్ణిమాతా టెంపుల్, లాల్‌గఢ్‌ప్యాలెస్, గజ్‌నిర్ ప్యాలెస్, జైన్ టెంపుల్.
ఎలా చేరుకోవాలి? : విమానంలో చేరుకోవాలంటే జోధ్‌పూర్ విమానాశ్రయంలో దిగాలి. బికనీర్‌లో రైల్వేస్టేషన్ ఉంది. అన్ని ప్రధాననగరాల నుంచి రైలు సర్వీసులున్నాయి.



ఉదయపూర్

రొమాంటిక్ సిటీల్లో ఒకటిగా పేరుంది. 'సిటీ ఆఫ్ లేక్స్'గా ప్రసిద్ధి. రాజస్థాన్‌లోని అందమైన నగరమిది. ప్రకృతి ప్రేమికులు, వారసత్వ సంపదలను ఇష్టపడే వారికి ఈ ప్రదేశం బాగా నచ్చుతుంది. ఆగస్టు నెలలో ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.
చూడదగ్గ ప్రదేశాలు : సిటీ ప్యాలెస్, లేక్ పిచోల, ఫతేసాగర్ లేక్, మాన్‌సూన్ ప్యాలెస్, గులాబ్ బాగ్, మోతీ మగ్రీ.
ఎలా చేరుకోవాలి? : నగర శివారులోనే మహారాణా ప్రతాప్ ఎయిర్‌పోర్టు ఉంది. క్యాబ్‌లో నగరానికి చేరుకోవచ్చు. ఉదయపూర్‌లో రైల్వేస్టేషన్ ఉంది. అన్ని ప్రధాన నగరాల నుంచి రైలు సర్వీసులున్నాయి.

లాహౌల్-స్పిటి

హిమాచల్‌ప్రదేశ్‌లో ఉండే ఈ వ్యాలీ అందాలు సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తాయి. మంచు పర్వతాల అందాలు చూసి తీరాల్సిందే. అడ్వెంచర్ కావాలనుకునే వారికి ఇది బెస్ట్ ప్లేస్. సయాకింగ్, జడలబర్రెపై సఫారీ మధురానుభూతిని అందిస్తాయి.
చూడదగ్గ ప్రదేశాలు : టబొ మొనాస్టెరీ, టబొ కేవ్స్, కిబ్బెర్, కీ మొనాస్టెరీ, చంద్రతాళ్ లేక్, స్పిటి రివర్.
ఎలా చేరుకోవాలి? : విమాన సదుపాయం, రైలు సదుపాయం లేదు. ఢిల్లీ నుంచి రోడ్డు మార్గంలోనే చేరుకోవాలి.

నీ దేహమే ఒక ఆయుధం అని నిరూపించాడు బ్రూస్‌లీ. బ్రూస్‌లీ బతికింది 32 ఏళ్లే! కానీ, మార్షల్ ఆర్ట్స్ వీరుడిలానే కాదు.. ఓ తత్వవేత్తలా బతికాడు. అన్నట్టు.. వచన కవితలూ రాశాడు.

శిల లోపల వెన్న ఉంటుందంటే నమ్మలేం. బ్రూస్‌లీలో ఉన్నదదే. లీ పుట్టింది 1940లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో. తండ్రి హాంగ్‌కాంగ్ నివాసస్థుడు. తల్లి జర్మన్ సంతతి మహిళ. బ్రూస్‌లీ పుట్టినప్పుడు వృషణాలలో ఒకటి అపసవ్యంగా ఉంది. పైగా ఆరోగ్యం ఎప్పుడూ బాగుండేది కాదు. ఎప్పుడూ ఒక జ్వరంతోనో, జబ్బుతోనో బాధపడుతూ ఉండేవాడు.

బ్రూస్‌లీకి తల్లి.. గ్రేసీ పెట్టిన అసలు పేరు... లీ జున్ ఫాన్. చైనా భాషలో దీని అర్థం ఆడపిల్ల అని. అమ్మాయిలకు మాదిరి లీకి చెవులు కుట్టించింది. ఆడవేషం వేసి పెంచింది. అసలు బ్రూస్‌లీ

గెలిచామా.. ఓడామా.. కాదు!
పోరాటమే ప్రధానం!!



శిక్షణ సమయంలో బ్రూస్‌లీ వర్కవుట్లు

తొలిసారి తెరమీద కనిపించింది ఆడపిల్ల వేషంలోనే. ఆ సినిమా పేరు 'గోల్డెన్ గేట్ గర్ల్'! అప్పుడు లీ వయసు మూడు నెలలు.. బుజ్జిపాపగా బ్రూస్ లీ!

❖ ❖ ❖

అలా పెరిగిన కుర్రాడు.. లేతదనంతో, అమాయకత్వంతో పెరిగిన కుర్రాడు.. శరీర దారుఢ్యంలో "హా.. హా.. హూ.. హూ.." అంటూ వేళ్లనూ, చేతులనూ, కాళ్లనూ తిప్పుతూ.. విడుస్తూ.. ముడుస్తూ.. మడుస్తూ.. వదులుతూ.. కిక్‌లు ఇచ్చే వీరుడిగా ఎదగడానికి కారణం.. ఓ సంఘటన.

అప్పటికి బ్రూస్‌లీకి 13 ఏళ్లు.

ఒక రోజు స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్నాడు. అకస్మాత్తుగా వెనుక నుంచి మీద పడ్డారు ఓ నలుగురు. ఎవరో తెలియదు. కానీ, లీని చిత్తుగా ఉతికి పారేశారు. అసలే బక్కపల్చగా, పీలగా ఉండే లీ.. ఆ దెబ్బలకు తట్టుకోలేకపోయాడు. ఎందుకు కొట్టారో తెలియదు. ఓ వారానికి గాయాలు మాయమయ్యాయి. కానీ, గుండెల్లో గాయం మానేదెలా?

ఆ అవమానమే లీలో కసిని పెంచింది. గుర్తుతెలియని వారు కొడితే.. ఏడుస్తూ కూర్చోకూడదని గట్టిగా అనుకున్నాడు. పిడికిలి బిగించి.. గాల్లోకి జుమ్మని దూసుకుపోయే పంచ్‌లు కొట్టాలన్న పట్టుదల పెంచుకున్నాడు.

ఆ రోజే 'థామ్ చీ చువాన్' అనే యుద్ధ విద్యని నేర్చుకోవాలని నిశ్చయించుకున్నాడు. 14 ఏళ్ల వయసులో సైఫూ ఇప్‌మన్ దగ్గర శిష్యుడయ్యాడు. కుంగ్‌ఫూలో ఒక భాగం 'వింగ్ చున్'. ఇందులో ఇప్‌మన్‌ని మించినవారు లేరు. మరోవైపు.. తన అన్న పీటర్ లీ నుంచి కత్తిసాము నేర్చుకున్నాడు. వెస్టర్న్ బాక్సింగ్‌లో ఛాంపియన్‌షిప్ పొందాడు. 18 ఏళ్ల వయసులో.. అప్పటికి మూడుసార్లు ఛాంపియన్ అయిన గ్యారీ ఎల్మ్‌ని మట్టి కరిపించాడు.

ఇదంతా నేర్చుకుంటూనే... ఓ పక్క సినిమాల్లోనూ నటించాడు.



లైఫ్ లెసన్

❖ ❖ ❖

ఓ విద్య తాను నేర్చుకోవడం మామూలే. ఇంకా మెరుగులు దిద్దుకోవాలన్నదీ సాధారణమే. నలుగురికీ దానిని నేర్పాలన్న తపన.. పరిపూర్ణత పొందినవారికే ఉంటుంది.

1965లో బ్రూస్‌లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీని స్థాపించాడు. చైనీయులకు మాత్రమే ఆ రోజుల్లో ఇతర అకాడమీలు మార్షల్ ఆర్ట్స్‌ని నేర్పేవి. కానీ, బ్రూస్‌లీ ఏ జాతి వారికైనా నేర్పేవాడు. తాను నేర్చుకున్న కుంగ్‌ఫూ సంపూర్ణం కాదని తెలుసు లీకి. అంతకన్నా మెరుగైన, తనదైన పోరాట కళను సృష్టించాలని అనుకున్నాడు. అమెరికన్ బాక్సింగ్‌ని, థామ్ కిక్ బాక్సింగ్‌ని, చైనీస్ కుంగ్ ఫూని, జపనీస్ కరాటేని.. కలగలిపి కొత్త యుద్ధ విద్యకు ప్రాణం పోశాడు. దాని పేరు 'జీట్ కునె డు'. ఈ మార్షల్ ఆర్ట్స్‌ని అందరికీ నేర్పాడు. అంతేకాదు.. ఆ ఆర్ట్స్‌లోని వ్యూహాలను, మెలకువలను వివరిస్తూ ఓ పుస్తకమూ రాశాడు. దటీజ్ బ్రూస్ లీ.



"నువ్వు నువ్వులా ఉండు. నీ మీద కొండంత నమ్మకంతో ఉండు" అంటాడు బ్రూస్‌లీ. అతగాడి ఇంట 2,500 పుస్తకాలు ఉండేవి. పుస్తకాల పిచ్చి అతనికి. జిడ్డు కృష్ణమూర్తి తత్వాన్నీ, టావోయిజాన్నీ, బౌద్ధాన్నీ ఆకళింపు చేసుకున్నాడు లీ.

అందుకే "గెలిచామా.. ఓడామా.. అన్నది మరచిపో! పోరాటం నుంచి మాత్రం పారిపోకు" అంటాడు బ్రూస్‌లీ. "పది వేల కిక్కుల్ని నేర్చుకున్న వ్యక్తి అంటే నాకు భయం లేదు. కానీ, ఒకే ఒక్క కిక్కుని పదివేల సార్లు ప్రాక్టీస్ చేసిన వ్యక్తి అంటే నాకు భయం" అంటాడు బ్రూస్‌లీ.

1973లో మరణించిన బ్రూస్‌లీ పలికిన చివరి మాట.. "నువ్వు ఉన్నంత వరకు మరణం నీ వెంటే ఉంటుంది. నువ్వు పోయాక అదీ పోతుంది. భయపడితే దూరం కాదుగా"!

ఇది నిజం!!

● ఆకెళ్ల రాఘవేంద్ర

వైభవంగా రామ్మోహన్‌రావు కుమార్తె వివాహం



తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, రేణుక దంపతుల కుమార్తె దేదీప్య వివాహం విష్ణుచరణ్‌తో బుధవారం గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మహారాష్ట్ర గవర్నర్ సి.హెచ్.విద్యాసాగర్‌రావు, రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్, ఇంద్రకిరణ్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, కె.కేశవరావు, జి.వివేక్, వినోద్, ఎర్రబల్లి దయాకర్‌రావు, యాదవరెడ్డి, సినీ ప్రముఖులు కృష్ణ, సురేశ్‌బాబు, సుధాకరరెడ్డి, నితిన్, అల్లు అరవింద్, శ్యామ్‌ప్రసాదరెడ్డి, కె.మురళీమోహనరావు, బీవీఎస్ఎన్ ప్రసాద్, సి.కల్యాణ్, ఆర్.నారాయణమూర్తి, వి.వి. వినాయక్, జెమిని కిరణ్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



వామ్మో.. అలా ఉంటే సైకో అవుతారు

- రకుల్ ప్రీత్‌సింగ్



"సినిమా పూర్తయిన తర్వాత వీలైనంత త్వరగా ఆ పాత్ర నుంచి బయటకు వచ్చేయాలి. రాలేని పక్షంలో ఎవరైనా సైకోలుగా తయారవుతారు" అని అంటున్నారు రకుల్‌ప్రీత్‌సింగ్. ఆమె నటించిన 'జయ జానకి నాయక' ఈ నెల 11న విడుదల కానుంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన చిత్రమిది. ఇందులో జానకి పాత్రలో నటించిన రకుల్ బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఆ విశేషాలను గురించి చెబుతూ "ఈ చిత్రంలో నేను రెండు ఛాయలున్న పాత్రలో నటించాను. బబ్లీ కాలేజ్ గోయింగ్ గర్ల్‌గా కాసేపు కనిపిస్తాను. డిప్రెషన్‌కి గురయిన అమ్మాయిగానూ నటించాను. కథానుగుణంగా బోయపాటిగారు హీరోయిన్ ఓరియంటెడ్ టైటిల్ పెట్టారు. ఆయన మార్కు చిత్రమిది. యాక్షన్ కూడా ఉంటుంది. బెల్లంకొండ శ్రీనివాస్ చాలా బాగా చేశారు. అందరి దగ్గర పనిని ఎలా రాబట్టుకోవాలో బోయపాటి గారికి బాగా తెలుసు. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రల్లో ఎమోషనల్ పాత్ర ఇది. రేపల్లె షెడ్యూల్, బ్యాంకాక్ షెడ్యూల్ చాలా వరకు మూడీగానే ఉన్నాను. సెట్‌లో ఉన్నంత సేపు బ్లాంక్‌గా ఉండేదాన్ని. సన్నివేశాల కోసం ఏడవాల్సి వచ్చినప్పుడు జీవితంలో జరిగిన చెడును చాలా మంది ఊహించుకుంటారు. భగవంతుడి దయవల్ల అలాంటి దుఃఖభరితమైన అంశాలేవీ నా జీవితంలో లేవు. అందుకే గ్లిజరిన్‌ను వాడి కన్నీరు తెచ్చుకునేదాన్ని. ప్రతిరోజూ సాయంత్రానికి కళ్లు ఉబ్బిపోయేవి. కళ్లమీద ఐస్‌క్యూబ్ పెట్టుకునేదాన్ని. ఓ రోజు సెట్లో 'ఇక సీన్ అయిపోయింది నువ్వు నవ్వొచ్చు' అన్నారు బోయపాటిగారు.. 'ఇలా రోజూ ఏడుస్తూ ఉంటే త్వరగా ముసలిదాన్ని అయ్యేలా ఉన్నాను' అని చెప్పాను. డిప్రెషన్‌కి గురయిన అమ్మాయిలా నటించినప్పటికీ షూటింగ్ ప్యాకప్ అన్న తర్వాత మామూలు రకుల్‌గా మారిపోయేదాన్ని. మామూలుగా ఎనర్జిటిక్‌గా ఉండేదాన్ని. ఇటీవలి కాలంలో 'నిన్ను కోరి' చూసి చాలా ఏడ్చాను. నేను బేసిగ్గా రొమాంటిక్ చిత్రాలను ఇష్టపడతాను. 'నిన్నుకోరి'లో హీరో, హీరోయిన్లు విడిపోవడం నాకు నచ్చలేదు. నానికి ఫోన్ చేసి ఆ విషయాన్నే చెప్పాను" అని అన్నారు. "కొత్త హీరోయిన్లను చూసి భయపడటం, స్థాయిని గురించి ఆలోచించడం, నెంబర్ల గురించి బెంగపడటం నాకు తెలియని విషయాలు. ఎంత మంది వచ్చినా వారికి తగ్గ స్థానం ఇక్కడ ఉంటూనే ఉంటుంది. ప్రతిభావంతులను నేను ప్రశంసిస్తుంటాను. ఈ మధ్యనే నివేదా థామస్‌ను కలిశాను. 'ఫిదా' ఇంకా చూడలేదు. చూశాక సాయిపల్లవిని కూడా కలుస్తాను. నా మనసు ఎప్పుడూ హైదరాబాద్‌నే పలవరిస్తుంది. బాలీవుడ్‌లో సినిమా చేస్తున్నప్పటికీ తెలుగు సినిమా కబుర్లనే పలవరిస్తున్నాను. ప్రస్తుతం హిందీలో 'అయ్యారీ', తెలుగులో 'జయ జానకి నాయక', 'స్పైడర్', తమిళంలో కార్తీతో 'ధీరన్ అదిగారమ్ ఒండ్రు', సూర్య - సెల్వరాఘవన్ సినిమాలు నా చేతిలో ఉన్నాయి " అని తెలిపారు.

48 కట్స్!

నవాజుద్దీన్ సిద్దిఖి కథానాయకుడిగా నటించిన 'బాబూమోషై బందూక్‌బాజ్' సినిమాకు కేంద్ర సెన్సార్ బోర్డ్ ఏకంగా 48 కట్స్ చెప్పడం చర్చనీయాంశంగా మారింది. కుషాన్ నందీ డైరెక్ట్ చేసిన ఈ సినిమా షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28న విడుదల కావాల్సి ఉంది. సెన్సార్ నిబంధనల మేరకే ఈ కట్స్ చెప్పామని బోర్డ్ ఛైర్మన్ పహ్లాజ్ నిహలానీ చెప్పారు. అనుకున్న తేదీకి చిత్రాన్ని విడుదల చేయాలంటే కట్ చేసిన సన్నివేశాల్ని తీసేయాల్సిందేనని బోర్డ్ స్పష్టం చేసింది. వాటిలో నవాజుద్దీన్, బిదిత బగ్ మధ్య చుంబన సన్నివేశాలూ ఉన్నాయి. అయితే బోర్డ్ తీరు బిదితాకు ఆగ్రహం తెప్పించింది. "భారతీయులు ముద్దులు పెట్టుకోరు, భారతీయులు బూతులు మాట్లాడరు" అని తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో వ్యంగ్యంగా రాశారు. దానికి 'సంస్కారి', 'సీబీఎఫ్‌సీ' అనే హాష్‌ట్యాగ్‌లు జోడించారు. సాధారణంగా కేంద్ర సెన్సార్ బోర్డ్‌కు కానీ, దాని ఛైర్మన్‌కు కానీ విరుద్ధంగా తారలు మాట్లాడటం అరుదు. కానీ తన సినిమాకు సెన్సార్ బోర్డ్ 48 చోట్ల కత్తెర వేయడంతో బిదిత అసహనానికి గురయ్యారు. బహుభాషా తారగా మంచి పేరు తెచ్చుకొన్న బిదిత సామాజిక చిత్రాల్లోనే ఎక్కువగా నటిస్తున్నారు. కామెడీ, రొమాన్స్ ప్రధానంగా రూపొందిన 'బాబూమోషై బందూక్‌బాజ్'లో నవాజుద్దీన్ ఒక కాంట్రాక్ట్ కిల్లర్‌గా కనిపించనుండగా, ఆయన ప్రేయసిగా బిదిత నటించారు.



నవాజుద్దీన్, బిదిత

డైలీ సుడోకు - 142

			8			7	6	
							5	
	1	5		9				
	3	6	7	4				8
		1	3		6	4		
5				8	2	6	7	
				1		8	3	
	7							
	2	3			8			

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి. నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

నిన్నటి సుడోకు- 141 సమాధానం

ఏకాగ్రత

నివేదన

పూర్వం అవధూత చక్రవర్తి అయిన దత్తాత్రేయ స్వామి దేశాటనం చేస్తూ.. ఒక మార్గం మీదుగా వెళ్తున్నాడు. కొద్ది దూరం ప్రయాణించిన తర్వాత ఆ మార్గం రెండు దారులుగా విడిపోయింది. ఏ దారి గుండా వెళ్లాలో దత్తాత్రేయుడికి అర్థం కాలేదు. ఏ దారిలో మనిషి వస్తే.. ఆ దారిలో వెళ్లాలని నిశ్చయించుకున్నాడు. అక్కడే చెట్టు కింద కూర్చుని ఉన్నాడు. ఎంత సమయం అయినా.. రెండు దారుల్లోనూ మనిషి జాడ కనిపించలేదు. ఇక లాభం లేదనుకొని.. చుట్టూ పరికించి చూశాడు. కొంత దూరంలో ఒక చెరువు ఉంది. దాని ఒడ్డున ఒక బాలుడు నీటిలో గాలం వేసి కూర్చుని ఉన్నాడు. అతడు తనకు మార్గం తెలుపగలడని భావించి... దత్తాత్రేయుడు బిగ్గరగా కేక వేశాడు.



అయినా బాలుడు పలకలేదు. మరోసారి.. 'ఓయీ! ఈ రెండు దారుల్లో ఏ దారిలో వెళ్లాలో చెప్పవయ్యా!' అని బిగ్గరగా అడిగాడు. అయినా బాలుడు స్పందించలేదు. మూడోసారి పిలిచినా ఫలితం శూన్యం.

గత్యంతరం లేక దత్తాత్రేయుడు స్వయంగా ఆ బాలుడి దగ్గరకు వెళ్లాడు. 'నాయనా! ఇందాకటి నుంచి అదే పనిగా అరుస్తున్నాను కదా! నీకేమైనా చెవుడు ఉందా? పలికితే ఏమయ్యేది!' అన్నాడు. దత్తాత్రేయుడి పాదాలకు నమస్కరించిన బాలుడు.. 'స్వామి! నాకు ఎలాంటి చెవుడూ లేదు. మీలాంటి మహానుభావులు పిలిచినా పలకలేనందుకు క్షమించండి. మీ మాటలు నా చెవిన పడలేదు. నేను చేపల కోసం గాలం వేసి ఒడ్డున కూర్చున్నాను. గాలానికి ఉన్న బెండు వంకే రెప్పవాల్చక చూస్తూ ఉండిపోయాను. చుట్టూ ఏం జరుగుతున్నదో నాకు తెలియలేదు. ఒక్క చేప భావనే నా అంతరంగంలో తిరుగాడింది. అందుకే తమరు పిలిచినా వినిపించుకోలేకపోయాను' అని సమాధానం చెప్పాడు.

బాలుడి ఏకాగ్రతకు దత్తాత్రేయుడు ఆశ్చర్యపోయాడు. మనసులో.. 'చేప గురించి ఇతడు చూపిన ఏకాగ్రత అనన్య సామాన్యం. ఇలాంటి ఏకాగ్రతలో రవ్వంత అయినా సాధకులు పాటించగలిగితే మోక్షం పొందగలరు కదా!' అనుకున్నాడు దత్తాత్రేయుడు. బాలుడిని ఆశీర్వదించి.. ఏ దారిలో వెళ్తే ఊరు వస్తుందో తెలుసుకొని అక్కడి నుంచి బయల్దేరాడు.

ఏకాగ్రత, కార్యదక్షతతో ప్రాపంచిక విషయాలను చక్కబెట్టుకునే మనుషి.. అదే ఒరవడిని ఆధ్యాత్మిక సాధనలోనూ పాటించగలగాలి. అప్పుడే అతడికి ఆధ్యాత్మిక సంపద లభిస్తుంది.

క్విక్ డిష్

జీరా ఆలూ.. ఎంతో హాయి!

ఆలుగడ్డలు - 6 (ఉడకబెట్టుకోవాలి)
జీలకర్ర- రెండున్నర టీస్పూన్లు
కొత్తిమీర (తరిగి)- పావు కప్పు
పచ్చి మిర్చి- 2 (చిన్నగా తరిగినవి)
పసుపు- అర టీ స్పూన్
కారం పొడి- అర టీ స్పూన్
నిమ్మరసం- 3 టీస్పూన్లు
నూనె- 3 టేబుల్ స్పూన్లు
ఉప్పు- రుచికి తగినంత

తయారీ విధానం


ఆలుగడ్డలపై ఉండే తొక్క తీసేసి చిన్నగా కట్ చేసుకోవాలి. ప్యాన్‌లో నూనెను వేడిచేసి అందులో జీలకర్ర వేయాలి. తర్వాత పచ్చిమిరపకాయలు వేసి నిమిషం పాటు చిన్నగా వేగించాలి. అందులో ఆలుగడ్డ ముక్కలు వేయాలి. వెంటనే పసుపు, కారంపొడి, ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. రెండునిమిషాలు అలాగే ఉంచి దానిపై నిమ్మరసం పిండుకోవాలి. చివరగా కొత్తిమీరతో అలంకరించాలి. జీరా ఆలూ రెడీ. చపాతీలు, పూరీలు, దోసెలకు ఇది చాలా బాగుంటుంది.



నయా హవా

మెరిసే పెదాలతో మురిసెనే!

అనునిత్యం ఫ్యాషన్ ప్రపంచంలో ఏదో ఒక ఫ్యాషన్ పుడుతూనే ఉంటుంది. తాజాగా 'కావియర్ లిప్స్' ట్రెండ్ వైరల్ అయ్యింది. సాధారణంగా ఫ్యాషన్ వేదికలపై మోడల్ పెదాల అందాన్ని ప్రదర్శిస్తుంటారు. వారిని ఫ్యాషన్ ప్రియులు కొందరు ఫాలో అవుతుంటారు. మెరిసే రంగురంగుల పూసల్లాంటివి పెదాలపై అమర్చటమే ఈ ఫ్యాషన్ ప్రత్యేకత. ఇటీవల నలుపు రంగునూ పెదాలపై వాడటం ట్రెండ్ అయింది. రష్యాలోని వ్లాడా అనే మేకప్ ఆర్టిస్ట్ తీసుకొచ్చిన కావియర్ లిప్స్ ట్రెండ్‌ను యూత్ బాగా ఫాలో అవుతున్నారు. యూరప్, అమెరికాతో పాటు రష్యా, చైనా ఫ్యాషన్ గాళ్స్ కావియర్ లిప్స్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.




తెలుసా!

బోట్ ఘర్‌లో డాక్ ఘర్

అందాల కశ్మీరంలో అందరినీ ఆకట్టుకునే ఎన్నో విశేషాల్లో శ్రీనగర్‌లోని దాల్ సరస్సు ఒకటి. రెండో అతి పెద్ద పట్టణ సరస్సు ఇది. దీనిని కశ్మీర్ కీర్తి కిరీటంలో కలికితురాయని కూడా అంటుంటారు. ఈ భారీ సరస్సులో మనసు దోచే అద్భుతాలు ఎన్నో ఉన్నాయి! వాటిలో ఒకటి 'ఫ్లోటింగ్ పోస్టాఫీస్'. దాల్ సరస్సు అనగానే.. హౌస్ బోట్లకు ప్రత్యేకం. అలాంటి ఓ భారీ హౌస్‌బోట్‌లో ఒక పోస్టాఫీస్ ఉంది. ఇది నీటిపై తేలియాడుతూ.. తపాలా సేవలు నిర్వహిస్తుంటుంది. దాల్ సరస్సు పర్యటనకు వచ్చిన వారంతా ఈ పోస్టాఫీస్‌ను సందర్శించి గానీ వెళ్లరు! మామూలు బోట్లకు మళ్లే.. ఇది కూడా పర్యాటకులను దాల్ సరస్సు అంతా తిప్పి చూపిస్తుంది. అదే సమయంలో వారికి కావాల్సిన తపాలా సేవలను అందిస్తుంది. ఉత్తరాలు మొదలు చిన్న మొత్తాల పొదుపు దాకా మామూలు పోస్టాఫీస్‌లో అందుబాటులో ఉండే అన్ని సేవలూ ఇక్కడ లభిస్తాయి. ఈ తపాలా కార్యాలయాన్ని 2011లో ప్రారంభించారు. అప్పటి నుంచి వేల మంది పర్యాటకులు దీనిని సందర్శించారు. పోస్టాఫీస్‌లోనే కశ్మీర్ అందాలను కళ్ల ముందుంచే ఫొటో గ్యాలరీ కూడా ఉంది.











అల్లు అర్జున్



సెట్స్‌పై
నా పేరు సూర్య

అల్లు అర్జున్ కథానాయకుడిగా రూపొందుతోన్న 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా' చిత్రం రెగ్యులర్ షూటింగ్ బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. 'కిక్', 'టెంపర్', 'రేసుగుర్రం' వంటి హిట్ సినిమాల కథకుడు వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ పతాకంపై లగడపాటి శిరీషా శ్రీధర్ నిర్మిస్తున్నారు. నాగబాబు సమర్పిస్తుండగా, బన్నీ వాసు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అను ఇమ్మాన్యుయేల్ నాయిక. సీనియర్ అర్జున్ కీలక పాత్రలో, శరత్‌కుమార్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలీవుడ్‌లో పేరు పొందిన సంగీత దర్శక ద్వయం విశాల్-శేఖర్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. 2018 ఏప్రిల్ 27న చిత్రాన్ని విడుదల చేస్తామని నిర్మాత లగడపాటి శ్రీధర్ తెలిపారు. "వరుస బ్లాక్‌బస్టర్స్ అందుకొని టాప్ ఫామ్‌లో ఉన్న అల్లు అర్జున్ మా బేనర్‌లో నటిస్తున్నందుకు ఆనందంగా ఉంది. బన్ని ఎనర్జీకి తగ్గట్లుగా చేసిన ఈ కథలో కమర్షియల్ అంశాలన్నీ ఉంటాయి. భారతదేశం గర్వించదగ్గ నటీనటులు, టెక్నీషియన్ల బృందంతో గ్రాండియర్‌గా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. రామ్-లక్ష్మణ్ ఫైట్ మాస్టర్లుగా పనిచేస్తున్న ఈ చిత్రానికి పాటలు: రామజోగయ్య శాస్త్రి, ఛాయాగ్రహణం: రాజీవ్ రవి, కూర్పు: కోటగిరి వెంకటేశ్వరరావు, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్.



ఎన్టీఆర్ నాకు దేవుడు
- రానా

సురేశ్ బాబు, అనూప్, పరుచూరి వెంకటేశ్వరరావు, తేజ, కాజల్, రానా, కేథరిన్

"నందమూరి తారకరామారావుగారు నాకు సినిమాల పరంగా, వ్యక్తిగతంగా దేవుడులాంటివారు. ఆయన ఫిలాసఫీతో పాటు, ఎంజీఆర్‌గారి ఫిలాసఫీ కూడా జోగేంద్ర పాత్రలో ఉంటుంది. అందుకే 'నేనే రాజు నేను మంత్రి' సినిమా చేశా. ఎమోషనల్‌గా కనెక్ట్ అయిన చిత్రమిది. చాలా బాగా వచ్చింది. గర్వంగా ఉన్నా. జోగేంద్ర పాత్రను మా తాత చూడలేకపోయారనే లోటు ఉంది. ఆయనతో సినిమా చేయలేకపోయాననే బాధ కూడా నాలో ఉంది (గద్గద స్వరంతో). మా నాన్నతో తొలిసారి చేసిన చిత్రమిది. మా నాన్నగారు మంచి నిర్మాత. సినిమా మీద తేజగారికున్న అవగాహన చాలా ఎక్కువ. హీరో వెంకటేశ్‌గారి అభిమానులు నాకు తోడున్నారన్న ధైర్యంతోనే నేను ఇక్కడుండి పర భాషా చిత్రాలూ చేస్తున్నా. వాళ్ల ఇదే సపోర్ట్‌ని కొనసాగిస్తే హాలీవుడ్ సినిమా కూడా చేస్తాను" అని రానా అన్నారు. ఆయన హీరోగా సురేశ్ ప్రొడక్షన్స్, బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'నేనే రాజు నేనే మంత్రి'. డా.డి.రామానాయుడు సమర్పణలో తేజ దర్శకత్వం వహించారు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందించారు. డి. సురేశ్‌బాబు, ఎం.వి.కిరణ్ రెడ్డి, భరత్ చౌదరి నిర్మాతలు. వివేక్ కూచిభొట్ల, అభిరామ్ దగ్గుబాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. కాజల్ అగర్వాల్, కేథరిన్ ట్రెసా నాయికలు. నవదీప్ కీలక పాత్రధారి. ఈ నెల 11న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి 'జోగేంద్ర యువగర్జన' కార్యక్రమం హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం జరిగింది. రానా కథ వినగానే ఒప్పుకున్నారని, హిట్ అవుతుందని తేజ చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ "కేరక్టరైజేషన్ ఓరియంటడ్ పొలిటికల్ డ్రామా ఇది. హిట్ సినిమా తీశామనే ఆనందంతో ఉన్నాం. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని చెప్పారు. సినిమా తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతుందని యూనిట్ సభ్యులు నవదీప్, కాజల్, కేథరిన్, పరుచూరి బ్రదర్స్, తనికెళ్ళభరణి, జయప్రకాశ్ రెడ్డి, అనూప్ రూబెన్స్, లక్ష్మీభూపాల్, సురేంద్ర కృష్ణ, వెంకట్, శివాజీరాజా తదితరులు పేర్కొన్నారు.

నిర్మాతల విభాగం అధ్యక్షునిగా వల్లూరిపల్లి రమేశ్



మహర్షి సినిమా పతాకంపై 'అశోక్', 'ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు', 'కబడ్డీ కబడ్డీ', 'గోపి గోపిక గోదావరి' వంటి చిత్రాలను నిర్మించిన వల్లూరిపల్లి రమేశ్ తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి నిర్మాతల విభాగం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బోడపాటి మురళి, రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా పద్మిని, బాబ్జి ఎంపికయ్యారు. వల్లూరిపల్లి ఎన్నిక పట్ల వాణిజ్యమండలి అధ్యక్షుడు జెమిని కిరణ్, సి.కల్యాణ్ పలువురు ప్రముఖులు రమేశ్‌ను అభినందించారు.

తెలుగులో 'కలి'

'ఓకే బంగారం'తో మమ్ముట్టి తనయుడు దుల్కర్ సల్మాన్, 'ఫిదా'తో సాయిపల్లవి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కి మలయాళంలో విజయవంతమైన 'కలి' చిత్రం తెలుగులోకి అనువాదమవుతోంది. సమీర్ తాహిర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హక్కుల్ని సీడెడ్ డిస్ట్రిబ్యూటర్ డి.వి.కృష్ణస్వామి దక్కించుకున్నారు. "ప్రేమకథకు యాక్షన్ అంశాల్ని జోడించి రూపొందించిన చిత్రమిది. ప్రస్తుతం డబ్బింగ్, మిక్సింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. గోపీసుందర్ పాటలు ఆకట్టుకుంటాయి. ఈ నెల రెండోవారంలో టైటిల్ లోగోను విడుదల చేసి, సెప్టెంబర్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని నిర్మాత తెలిపారు.



దుల్కర్ సల్మాన్, సాయిపల్లవి

గేదె చనిపోతే బ్రేకింగ్ న్యూస్ అవదా?
- నరసింహ నంది



ఇదివరకు '1940లో ఒక గ్రామం', 'కమలతో నా ప్రయాణం', 'లజ్జ' వంటి భిన్న కథాంశాల చిత్రాలు రూపొందించిన దర్శకుడు నరసింహ నంది.. తాజాగా 'బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్' అనే చిత్రాన్ని రూపొందించారు. లక్ష్మీనరసింహ సినిమా పతాకంపై ఆయన మిత్రులు నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ "ఇది ఓ గ్రామంలో జరిగే కథ. ఒక కుటుంబాన్ని పోషించే గేదె చనిపోతే, ఆ కుటుంబానికి ఎలాంటి సమస్యలు వచ్చాయనేది ప్రధానాంశం. ఇరానీ చిత్రం 'ద కౌ' ప్రేరణతో ఈ సినిమా తీశాను. నేను కళ్లారా చూసిన ఒక యాక్సిడెంట్ కూడా ఈ సినిమాకు ప్రేరణే. నలుగురు కుర్రాళ్లు కారుని నిర్లక్ష్యంగా నడుపుతూ ఓ గేదెను ఢీకొడితే, అది చనిపోయింది. ఆ గేదె యజమాని వచ్చి బాధపడుతూ ఉంటే పోలీస్ కేస్ పెట్టమని చెప్పాను. 'కొడుకులా తమ కుటుంబాన్ని పోషిస్తోన్న గేదె చనిపోతే ఆ రైతు పరిస్థితి ఏమిటి?' అనే ఆలోచనలోంచి వచ్చిందే ఈ కథ. గేదె చనిపోయిన ఉదంతం బ్రేకింగ్ న్యూస్ ఎలా అయ్యిందో చూపించాను. మొత్తం సినిమాని బుడ్డారెడ్డిపల్లి అనే గ్రామంలో చిత్రీకరించాం. టైటిల్ కూడా డిఫరెంట్‌గా ఉంటుందనే ఉద్దేశంతో 'బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్' అని పెట్టాం. లాయర్ కేరక్టర్‌కు ఓ లవ్ స్టోరీ పెట్టాను. మీడియాకూ కథలో భాగం ఉంది" అని వివరించారు.

నవ్వించే దెయ్యం



రచన

శ్రీనాథ్ మాగంటి హీరోగా వి.రవివర్మ దర్శకత్వంలో ఎస్.సరిత నిర్మిస్తోన్న చిత్రం 'ఇదేం దెయ్యం'. సాక్షి కక్కర్, రచన స్మిత్, రుచిపాండే నాయికలు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తుందీ సినిమా. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ "హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన చిత్రమిది. ఇందులో దెయ్యాలు భయపెడుతూనే నవ్విస్తాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ 100కు పైగా థియేటర్‌లలో సినిమాను విడుదల చేస్తున్నాం" అని అన్నారు.



సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▼ 98.43	▼ 33.15	▼ 65	▼ 350	▲	▲
32476.74	10081.50	28,580 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	37,910 కిలో (రూపాయల్లో)	63.70	51.87 బ్యారల్ ధర (డాలర్లలో..)

హోండా టార్గెట్ హీరో

- **2020 నాటికి నెంబర్ వన్ స్థానంపై కన్ను**

బెంగళూరు: జపాన్ ఆటో దిగ్గజం హోండా మోటార్ కంపెనీ భారత టూ వీలర్ల మార్కెట్లో నెంబర్ వన్ స్థానంపై కన్నేసింది. 2020నాటికి ఈ మార్కెట్లో అగ్రస్థానంలో నిలవాలన్న లక్ష్యంతో ఉన్నట్టు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (ఆసియా, ఓసీనియా) షింజి ఒయమా తెలిపారు. ప్రస్తుతం టూ వీలర్ల మార్కెట్లో హీరో మోటోకార్ప్ మొదటి స్థానంలో ఉంది. హీరో, హోండా కంపెనీలు 26 ఏళ్లపాటు కలిసి హీరో హోండా పేరుతో వాహనాలను ఉత్పత్తి చేశాయి. అయితే 2010 సంవత్సరంలో ఈ కంపెనీలు విడిపోయి సొంతంగా వాహనాలను మార్కెట్లోకి తీసుకురావడం మొదలుపెట్టాయి. ప్రస్తుతం హోండా మోటార్‌కు చెందిన హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) భారత స్కూటర్ల మార్కెట్లో 59 శాతం వాటాను కలిగి ఉంది. మోటార్ సైకిళ్ల మార్కెట్లో రెండో స్థానంలో నిలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హెచ్ఎంఎస్ఐ 60 లక్షల వాహనాలను విక్రయించాలన్న లక్ష్యంతో ఉంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో విక్రయించిన వాహనాల సంఖ్య 47,25,067గా ఉంది. కాగా భారత్‌లో బిఎస్-6 ఉద్గార నిబంధనలను అమలు చేయనున్న నేపథ్యంలో ఇతర పోటీ కంపెనీలతో పోల్చితే తమకు ఎక్కువ ప్రయోజనం ఉన్నట్టు ఓయమా చెప్పారు. ఇతర బ్రాండ్ల కన్నా పోటీవంతంగా ఉండటం వల్ల నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం సులభతరం అవుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. 2020నాటికి బిఎస్-6 నిబంధనలు అమలు అవుతాయని, వీటి వల్ల వాహనాల ధరలు పెరుగుతాయని ఆయన చెప్పారు. అయితే దీని వల్ల అమ్మకాలు తగ్గుతాయని ఇప్పుడే చెప్పలేమన్నారు. ప్రస్తుతం తమ ప్లాంట్లను పూర్తి సామర్థ్యంతో నడిపిస్తున్నామని ఆయన తెలిపారు. నర్సాపురా ప్లాంట్‌లో బుధవారంనాడు నాలుగో అసెంబ్లీ లైన్‌ను ప్రారంభించారు. దీంతో వార్షికంగా 6 లక్షల వాహనాలను కంపెనీ అదనంగా ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. బిఎస్-6 నిబంధనల నేపథ్యంలో భవిష్యత్‌లో కంపెనీ ఉత్పత్తి సామర్థ్యం ఏ స్థాయిలో ఉంటుందో ఇప్పుడే ఊహించలేమని ఒయమా చెప్పారు. మార్కెట్ వాటాను పెంచుకోవడానికి కమ్యూటర్ సెగ్మెంట్‌పై ఎక్కువగా దృష్టిసారించనున్నట్టు తెలిపారు. ప్రీమియం సెగ్మెంట్లోనూ వాహనాలకు డిమాండ్ ఎక్కువగా ఉందని, ఈ విభాగంలోనూ కొన్ని వాహనాలను తెస్తామని చెప్పారు. ఎక్కడ డిమాండ్ అధికంగా ఉంటే అక్కడ వాహనాలను తయారు చేయాలన్నది తమ కంపెనీ ప్రాథమిక వ్యాపార సూత్రమన్నారు. ప్రస్తుతం చైనా, భారత్ తమకు అతిపెద్ద మార్కెట్లని, లాటిన్ అమెరికా వంటి చిన్న మార్కెట్లకు వాహనాలను ఎగుమతి చేయడంపై దృష్టిసారిస్తున్నామని ఒయమా తెలిపారు.



టార్గెట్ 10 లక్షల కస్టమర్లు

గత ఏడాదితో పోల్చితే 2017-18 సంవత్సరంలో 10 లక్షల మంది కొత్త కస్టమర్లను సంపాదించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్టు హెచ్ఎంఎస్ఐ ప్రెసిడెంట్, సిఇఒ మినోరు కటో తెలిపారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నందు వల్ల తమ వ్యూహాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. భారత మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను తీర్చడ మొక్కటే తమ లక్ష్యం కాదని, ప్రపంచ డిమాండ్‌ను తీర్చడానికి భారత్‌ను సమీప భవిష్యత్‌లోనే అంతర్జాతీయ ఎగుమతి కేంద్రంగా మార్చనున్నట్టు కటో తెలిపారు.

అత్యంత విలువైన 'యాపిల్'

మార్కెట్ క్యాప్ రూ.53.24 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: ఐ ఫోన్లతో యాపిల్ కంపెనీ అదృష్టం మారిపోయింది. కంపెనీ తాజా త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బాగుండటంతో స్టాక్ మార్కెట్లో యాపిల్ కంపెనీ షేరు ధర రికార్డు స్థాయిలో 160 డాలర్లకు చేరింది. దీంతో ఒక్క రోజులోనే కంపెనీ షేర్ల మార్కెట్ విలువ (మార్కెట్ క్యాప్) 5,000 కోట్ల డాలర్లు పెరిగి 83,200 కోట్ల డాలర్లకు (సుమారు రూ.53.24 లక్షల కోట్లు) చేరింది. దీంతో ప్రస్తుతం ప్రపంచంలో యాపిల్ కంపెనీ అత్యంత విలువైన కంపెనీగా మారింది. కంపెనీ ఐఫోన్లలో త్వరలో మరిన్ని మోడల్స్ లాంచ్ చేయబోతోంది. దీంతో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.





జిఎస్‌టి రేట్లలో మార్పులుంటాయ్..

ఆర్థిక మంత్రి జైట్లీ భరోసా

న్యూఢిల్లీ: అమలు క్రమంలోని అనుభవాలను బట్టి జిఎస్‌టి రేట్లను సమీక్షించి అవసరమైన మార్పులు చేసే అవకాశం ఉందని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో జిఎస్‌టి అమలుకు సంబంధించిన బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ, జిఎస్‌టి రేట్లను సవరించే అవకాశాలున్నాయనీ జైట్లీ సూచనప్రాయంగా వెల్లడించారు. జిఎస్‌టి నెట్‌వర్క్ యాజమాన్యానికి సంబంధించిన విమర్శలను ప్రస్తావిస్తూ, ప్రైవేట్ సంస్థలకు మెజార్టీ వాటాలున్నప్పటికీ అది ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే ఉంటుందని జైట్లీ భరోసా ఇచ్చారు. జిఎస్‌టి నెట్‌వర్క్ బోర్డులో ప్రభుత్వ ప్రతినిధులే మెజార్టీ అని ఆయన చెప్పారు. పైగా కంపెనీ పద్దులను కాగ్ ఆడిట్ చేస్తుందని కూడా వెల్లడించారు. అసంఖ్యాకులైన ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న భారత్ వంటి దేశాల్లో ఒకే రేటుతో కూడిన జిఎస్‌టి అమలు సరికాదని ఆయన స్పష్టం చేశారు. బిఎండబ్ల్యు కారు, సామాన్యుల పాదరక్షలకు ఒకే రేటు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. చిన్న హైబ్రిడ్ కార్లపై జిఎస్‌టి తగ్గినా రేట్లు పెరగడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. దివ్యాంగులు ఉపయోగించే వీల్ చైర్ ధరలు జిఎస్‌టి వల్ల పెరిగాయన్న విమర్శలను ఆయన కొట్టివేశారు. దేశీయ ఉత్పత్తుల రంగాన్ని ప్రోత్సహించడం కూడా జిఎస్‌టి లక్ష్యమని చౌక దిగుమతులకు కళ్లెం వేస్తామని అన్నారు.

మిర్చిపై జిఎస్‌టి వద్దు...

లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొన్న తెలుగుదేశం ఎంపి జయదేవ్ గల్లా.. ఎండు మిర్చిపై విధించిన 5 శాతం జిఎస్‌టిని ఎత్తివేయాలని కోరారు. ప్రాసెస్ చేయని ఉత్పత్తులు, సహజ పద్ధతుల్లో ప్రాసెస్ చేసిన ఉత్పత్తులపై కూడా జిఎస్‌టిని ఉపసంహరించాలని ఆయన కోరారు. జిఎస్‌టిని ప్రవేశపెడుతూనే మలేషియాలో యాంటీ ప్రాఫిటీరింగ్ చట్టాన్ని కూడా అమల్లోకి తెచ్చారనీ భారత్ కూడా అదే ఉదాహరణను అనుసరించాలని ఆయన కోరారు. జిఎస్‌టి వల్ల టెక్స్‌టైల్ పరిశ్రమ దారుణంగా దెబ్బతిన్నదనీ ఈ పరిశ్రమపై జిఎస్‌టిని ఎత్తివేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ సభ్యుడు ఎం రాజమోహన్ రెడ్డి కోరారు. జిఎస్‌టి అమలు విషయంలో కేంద్ర రాష్ట్రాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన సూచించారు.

హెచ్-1బి వీసాలతో ఉద్యోగాల భర్తీ పొరపాటు

రెండు దేశాల్లోనూ కొలువులు సృష్టించాలి.. సిస్కో చైర్మన్

న్యూఢిల్లీ : ఖర్చులు తగ్గించుకునేందుకు అమెరికాలోని భారత ఐటి కంపెనీలు అక్కడి స్థానిక ఉద్యోగాలను హెచ్-1బి వీసాలపై వచ్చే అభ్యర్థులతో భర్తీ చేయడం పొరపాటని సిస్కో సిస్టమ్స్ చైర్మన్ జాన్ చాంబర్స్ స్పష్టం చేశారు. నిలకడతో కూడిన వృద్ధి కోసం రెండు దేశాల్లోనూ ఉద్యోగాల కల్పన జరగాలని కోరారు. ఇందుకు అవసరమైన అవకాశాల కోసం రెండు దేశాలు కలిసి పని చేయాలని అమెరికా-భారత వ్యూహాత్మక భాగస్వామ్యం ఫోరం (యుఎస్ఐఎస్‌పిఎఫ్) చైర్మన్ కూడా అయిన చాంబర్స్ పిలుపు ఇచ్చారు. 'ఈ విషయంలో మనం తప్పటడుగులు వేయకుండా జాగ్రత్తగా ఉండాలి. 500 మంది అమెరికా ఉద్యోగులు పని చేసే కంపెనీలో ఖర్చులు తగ్గించుకునేందుకని వారిని అందరికీ హెచ్-1బి వీసాలపై వచ్చే అభ్యర్థులతో చేయడం ఏ మాత్రం మంచిది కాదు. అలా చేయడం పొరపాటు. ఈ విషయంలో మనం పెట్టుబడులపై దృష్టి పెట్టాలని భావిస్తున్నా' అన్నారు. సిస్కో సిస్టమ్స్ మాత్రం రెండు దేశాల్లోనూ స్థానికులనే ఉద్యోగాల్లోకి ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. పెట్టుబడులతో పాటు, ప్రతిభావంతులైన విద్యావంతులకూ భారత్ అత్యంత అనువైన దేశమన్నారు.

దుర్వినియోగం ఆపాల్సిందే..

మరోవైపు హెచ్-1బి వీసాలతో పాటు ఎల్-1 వీసాల దుర్వినియోగాన్ని ఆపాలని కొంతమంది అమెరికా కాంగ్రెస్ సభ్యులు.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కోరారు. ఈ మేరకు వారు ట్రంప్‌కు ఒక లేఖ రాశారు. ఈ వీసాలతో స్థానిక అమెరికన్లకు రావలసిన ఉద్యోగాలు తక్కువ జీతాలకు వచ్చే విదేశీయులకు పోతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ఖర్చులు తగ్గించుకునేందుకు కొన్ని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు ఈ వీసాలపై తక్కువ జీతాలకు వచ్చే విదేశీయులను నియమించుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. దీన్ని అడ్డుకునేందుకు తాము ప్రతిపాదించిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

సగం మంది స్నాప్‌డీల్ ఉద్యోగులపై వేటు!

న్యూఢిల్లీ: ఫ్లిప్‌కార్ట్‌తో విలీన చర్చలు విఫలమైనా ప్రభావం స్నాప్‌డీల్ ఉద్యోగులపైనా కనిపిస్తోంది. ప్రస్తుతం స్నాప్‌డీల్‌లో 12,00 మంది వరకు ఉద్యోగులు పని చేస్తున్నారు. విలీన చర్చలు ఫలించక పోవడంతో స్నాప్‌డీల్ తన ఇ-కామర్స్ వ్యాపారాన్ని పూర్తిగా పునర్ వ్యవస్థీకరిస్తోంది. దీంతో వచ్చే రెండు మూడు నెలల్లో 600-700 మంది ఉద్యోగులను తప్పించే అవకాశం ఉందని సమాచారం.

బినామీ లావాదేవీలకు చెక్

- **ఆస్తుల కొనుగోళ్లకూ ఆధార్!**

న్యూఢిల్లీ: దేశంలో నల్లధన బాబుల పని పట్టేందుకు మోదీ సర్కార్ మరో చర్యకు సిద్ధమవుతోంది. రియల్టీలో నల్లధన చలామణికి కట్టడి చేసేందుకు ప్రతి ఆస్తి కొనుగోలును 'ఆధార్'తో అనుసంధానం చేయాలని భావిస్తోంది. ఇక ఎవరైనా ఏదైనా స్థిరాస్తి కొనాలంటే వారు తప్పకుండా తమ ఆధార్ నంబర్ ఇవ్వాలి. లేకపోతే ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను అనుమతించారు. ఈ చర్యతో రియల్ ఎస్టేట్ రంగంలో బినామీ లావాదేవీలకు పూర్తిగా తెరపడుతుందని అంచనా. గత ఏడాది తీసుకొచ్చిన బినామీ లావాదేవీల (నిషేధ) సవరణ చట్టంతో సంక్రమించిన అధికారాలకు తోడు ఆధార్‌ను కూడా అనుసంధానం చేస్తే రియల్టీ రంగంలో పెట్టే నల్లధన పెట్టుబడులకు పూర్తిగా తెరవేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. బినామీ లావాదేవీల (నిషేధ) సవరణ చట్టం, 2016 కింద బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అలాంటి ఆస్తులున్న వారికి భారీ జరిమానా, ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఇక దేశంలో జరిగే ప్రతి స్థిరాస్తి కొనుగోలును ఆధార్‌తో అనుసంధానం చేస్తే రియల్టీలో నల్లధనానికి పూర్తిగా తెరపడుతుందని భావిస్తున్నారు. వచ్చే కొద్ది నెలల్లో ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకుంటుందని సమాచారం.

రియల్టీ బెంబేలు

ఇప్పటికే సంక్షోభంలో ఉన్న రియల్టీ రంగం తాజా వార్తలపై మరింత ఆందోళన చెందుతోంది. పాత పెద్ద నోట్ల రద్దుతో కుదేలైన రియల్టీ రంగం కోలుకుంటున్న సమయంలో రెరా చట్టం, జిఎస్‌టి రావడంతో మళ్లీ కష్టాల్లో పడింది. ఇపుడు 'ఆధార్' కూడా తోడైతే ఈ రంగం మరో రెండేళ్ల వరకు కోలుకునే అవకాశం లేదని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఆధార్ అనుసంధానం వలన బ్లాక్‌మనీతో కొనే రియల్టీ లావాదేవీలకే తప్ప, నిజమైన కొనుగోళ్లకు పెద్దగా ఢోకా ఉండదనే వాదనా వినిపిస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులు, మధ్యతరగతి వర్గాల కోసం ఉద్దేశించిన ప్రాజెక్టులకు ఎలాంటి ఢోకా ఉండదని చెబుతున్నారు.





ఐ10, ఐ20 విక్రయాల్లో హ్యుండయ్ రికార్డు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హ్యుండయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) మరో మైలురాయిని అధిగమించింది. హ్యుండయ్ సూపర్ పెర్‌ఫార్మర్ బ్రాండ్లుగా ఉన్న గ్రాండ్ ఐ10, ఎలైట్ ఐ20, క్రెటా విక్రయాలు 13 లక్షల మార్కును దాటాయి. ఇందులో దేశీయ విక్రయాలు 10.1 లక్షల యూనిట్లుగా ఉండగా ఎగుమతులు 2.9 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. కంపెనీకి చెందిన ఈ కార్లు అత్యంత అడ్మైర్డ్ బ్రాండ్లుగా ఉండగా పలు అవార్డులను గెలుచుకున్నాయి. రక్షణ, నైపుణ్యం, ప్రొడక్ట్ క్వాలిటీ పరంగా అద్భుతమైన పనితీరును కనబరిచిన ఈ మోడల్స్‌తో కంపెనీ స్థానం మరింత బలోపేతమవుతుందని హ్యుండయ్ మోటార్స్ తెలిపింది.

పిఎన్‌బి లాభం రూ.343 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి 343 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికర లాభం (306 కోట్ల రూపాయలు)తో పోల్చితే వృద్ధి 12 శాతంగా ఉంది. మొండి పద్దుల కోసం కేటాయింపులు తగ్గినందు వల్ల బ్యాంకులు లాభాలు పెరిగే అవకాశం ఏర్పడింది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం 7.36 శాతం వృద్ధి చెంది 13,475.41 కోట్ల రూపాయల నుంచి 14,468.14 కోట్ల రూపాయలకు చేరుకుంది. జూన్ చివరినాటికి స్థూల మొండి పద్దులు (ఎన్‌పిఎ) 13.75 శాతం నుంచి 13.66 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు కూడా 9.16 శాతం నుంచి 8.67 శాతానికి చేరుకున్నాయి. సమీక్షా త్రైమాసికంలో మొండి పద్దుల కోసం కేటాయింపులు 19.14 శాతం తగ్గి 3,165.67 కోట్ల రూపాయల నుంచి 2,559.71 కోట్ల రూపాయలకు చేరాయి.

ఔషధాల అనైతిక మార్కెటింగ్‌కు కళ్లెం

ఫార్మా కంపెనీల మార్కెటింగ్ దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మందుల దుకాణాల యజమానులకు గాలంవేసి, డాక్టర్లను మచ్చికచేసుకొని తమ ఉత్పత్తుల మార్కెట్ వాటాను పెంచుకోవడంలో దేశీయ ఫార్మా కంపెనీలు అనుసరించే వ్యూహాల వల్ల వినియోగదారులు నష్టపోతున్నారన్న విమర్శలు చాలాకాలంగా ఉన్నాయి. డాక్టర్లకు ఫార్మా కంపెనీలు ఖరీదైన బహుమతులు ఇవ్వడం, విదేశీ ట్రిప్పులను స్పాన్సర్ చేయడం, ఫార్మసిస్టులను బహుమానాలతో ప్రలోబపెట్టడం... చాలా కాలంగా జరుగుతోంది. ఈ అనైతిక విక్రయవ్యూహాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఫార్మా కంపెనీలు బహుమతులపై వెచ్చించే సొమ్ముకు రూ.1000 గరిష్ఠ పరిమితిని విధించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ఫార్మా మార్కెట్లలో భారత్ ఒకటి. అయితే ఔషధ కంపెనీల మార్కెటింగ్ విశృంఖలత్వంపై ఇక్కడ ఎలాంటి ఆంక్షలు లేవు. స్వీయ నియంత్రణలకే వదిలేశారు. దీనిని ధనబలం ఉన్న కంపెనీలు అవకాశంగా వినియోగించుకొని, డాక్టర్లు తమ ఔషధాలు మాత్రమే సూచించేట్టుగా, ఫార్మసిస్టులు తమ ఔషధాలు మాత్రమే విక్రయించేట్టుగా ఆకర్షణీయమైన బహుమతులతో ఎరవేస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రధాన దేశాల్లో ఈ రకమైన విచ్చలవిడి మార్కెటింగ్ వ్యూహాలను కట్టడిచేసేందుకు చట్టాలున్నాయి. కంపెనీలు కూడా బుద్ధిగా వాటిని పాటిస్తుంటాయి. భారత్‌లో మాత్రం అవినీతి, లంచాలతో డాక్టర్లను బుట్టలో వేసుకోవడం సాధారణ విషయం. ఈ నేపథ్యంలో ఫార్మా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు కఠినమైన నిబంధనలతో మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నట్టు రాయిటర్స్ వార్తాసంస్థ వెల్లడించింది.

మార్స్ 'ఎం అండ్ ఎం' చాక్లెట్లు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మార్స్ అనుబంధ సంస్థ మార్స్ ఇంటర్నేషనల్.. భారత్‌లో తన పోర్టుఫోలియోను విస్తరించింది. మార్కెట్లోకి ఎం అండ్ ఎం బ్రాండ్ కింద చాక్లెట్, పీనట్‌తో రెండు వేరియంట్లను విడుదల చేసింది. అంతర్జాతీయంగా పేరొందిన బ్రాండ్లను భారత మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు మార్స్ చాక్లెట్ జనరల్ మేనేజర్ (ఇండియా) ఆండ్రూ లీకే తెలిపారు. రెండు షేరబుల్ ప్యాక్‌ల్లో ఎం అండ్ ఎం చాక్లెట్లు మార్కెట్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. 45 గ్రాములు, 100 గ్రాముల ప్యాక్‌ల్లో ఉండే ఈ చాక్లెట్ల ధరలు వరుసగా 80 రూపాయలు, 150 రూపాయలుగా ఉన్నాయి. మార్స్ చాక్లెట్ ప్రస్తుతం భారత మార్కెట్లో స్నికర్స్, గెలాక్సీ, మార్స్, బౌంటీ, ట్విక్స్ బ్రాండ్లతో చాక్లెట్లను విక్రయిస్తోంది.

కొత్త టెక్నాలజీలతో విస్తరణ

- **క్లౌడ్ ప్లాట్‌ఫామ్ గోడాడీ వెల్లడి**



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : భారత్‌లో కార్యకలాపాలను విస్తరించేందుకు చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై మరింతగా దృష్టి సారించనున్నట్లు క్లౌడ్ ప్లాట్‌ఫామ్ సంస్థ.. గోడాడీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రూ కీ, గోడాడీ ఇండియా వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ అరోరా తెలిపారు. కంపెనీ భారత మార్కెట్లోకి ప్రవేశించి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నాడిక్కడ వారు విలేకరులతో మాట్లాడారు. గోడాడీకి భారత మార్కెట్ ఎంతో కీలకమైనదని, కొత్త టెక్నాలజీలతో కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని చూస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రూ తెలిపారు. భారత్‌లో 5.1 కోట్ల చిరు వ్యాపారాలు ఉండగా ఇందులో కేవలం 1.2 కోట్ల మంది మాత్రమే టెక్నాలజీ ఆధారిత సర్వీసులను వినియోగిస్తున్నారని చెప్పారు. గోడాడీకి భారత్‌లో 7.5 లక్షల మంది వినియోగదారులున్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కంపెనీ 700 సంస్థలకు సేవలందిస్తోందని, ఈ సంఖ్యను మరింతగా పెంచుకోవాలని చూస్తున్నారు. కంపెనీ కార్యకలాపాలు ప్రారంభమై ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రొడక్ట్ రెన్యువల్స్‌పై 40 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు కంపెనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ అరోరా తెలిపారు. వినియోగదారులకు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం గోడాడీ... గుర్గావ్, హైదరాబాద్‌ల్లో రెండు సెంటర్లను నిర్వహిస్తోందని చెప్పారు.

డేటావిండ్‌లో తగ్గిన ఉత్పత్తి

- **ఉద్యోగాలు గల్లంతు**

హైదరాబాద్: లోకాస్ట్ టాబ్లెట్లను తయారు చేస్తున్న డేటావిండ్.. హైదరాబాద్‌లోని తన ప్లాంట్‌లో ఉత్పత్తిని సగానికి సగం తగ్గించి వేసింది. అమ్మకాలు తగ్గిన కారణంగానే ఉత్పత్తిని తగ్గించినట్టు తెలుస్తోంది. కంపెనీ ఉత్పత్తిని తగ్గించిన ఫలితంగా చాలా మంది ఉపాధిని కోల్పోయినట్టు కార్మికులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ తెలంగాణ జాయింట్ కమిషన్ (లేబర్) ఆర్ చంద్రశేఖరమ్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో కంపెనీ ఉద్యోగులను తొలగించినట్టు పేర్కొన్నారు. అయితే ఈ విషయమై కంపెనీ నుంచిత్వరలో వివరాలు తెలుసుకోనున్నట్టు చంద్రశేఖరమ్ పిటిఐకి తెలిపారు. హైదరాబాద్ ప్లాంట్‌లో ఉత్పత్తిని సగానికి తగ్గించామని, టాబ్లెట్ల తయారీకి అవసరమైన విడిభాగాల కోసం ఎదురుచూస్తున్నట్టు కంపెనీ పేర్కొంది. అమృత్‌సర్‌లో ఉన్న ప్లాంట్‌లో ఉత్పత్తి కొనసాగుతోందని తెలిపింది. టాబ్లెట్ల ఉత్పత్తిని ప్రస్తుత లొకేషన్ నుంచి మార్చుతున్నామని, ఇందుకు ఇష్టపడని ఉద్యోగులు కంపెనీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసినట్టు పేర్కొంది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఉన్న తమ ఉత్పత్తి కేంద్రంలో కొంత మంది కార్మికులు విధ్వంసం సృష్టించినట్టు కంపెనీ ఆరోపిస్తోంది. సికింద్రాబాద్‌లో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఉద్యోగులకు తెలియజేశామని, అయినప్పటికీ శంషాబాద్ పరిసరాల్లోని ఉద్యోగులు చాలా ఆందోళనకు గురైనట్టు పేర్కొంది. ప్రతిపాదిత ప్లాంట్‌కు మారడం ఇష్టంలేని వారు ఫిర్యాదు చేశారని, ఉత్పత్తి కేంద్రంలోనూ విధ్వంసానికి పాల్పడటంతో తొలగించాల్సి వచ్చిందని కంపెనీ చెబుతోంది. అయితే కంపెనీలో ఎంత మంది ఉద్యోగాన్ని కోల్పోయింది స్పష్టంగా తెలియరాలేదు. హైదరాబాద్ ప్లాంట్‌లో ఒకప్పుడు 500 మంది పనిచేసే వారు. ఇప్పుడు మాత్రం డజను మంది ఉన్నట్టు తెలుస్తోంది. అయితే హైదరాబాద్‌లోని ప్లాంట్‌ను తాము మూసివేయలేదని డేటావిండ్ చెబుతోంది. సప్లయర్ల నుంచి రావాల్సిన విడిభాగాల కోసం ఎదురుచూస్తున్నట్టు పేర్కొంది.

రెడ్ హ్యాట్‌తో టాస్క్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఓపెన్ సోర్స్ సొల్యూషన్స్ సంస్థ రెడ్ హ్యాట్‌తో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు రెడ్ హ్యాట్ అకాడమీ శిక్షణ, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను అందించనుంది. ఓపెన్ సోర్స్ సొల్యూషన్స్‌లో భాగంగా క్లౌడ్ కంప్యూటింగ్, కంటైనర్స్, మొబైల్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ విభాగాల్లో శిక్షణను అందించనున్నారు. భారత్‌లో ఎంటర్‌ప్రైజ్ రెడీ టాలెంట్‌ను సిద్ధం చేసేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని టాస్క్, రెడ్ హ్యాట్ తెలిపాయి. ఈ ఒప్పందం ద్వారా వచ్చే రెండేళ్లలో 1500 మంది విద్యార్థులను క్లౌడ్, ఐటి ఆటోమేషన్ తదితర టెక్నాలజీల్లో నిపుణులుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు టాస్క్ సిఇఒ సుజిత్ నాయర్ తెలిపారు.

వోల్టాస్ లాభంలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: టాటా గ్రూప్‌నకు చెందిన వోల్టాస్ జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో 1,962.37 కోట్ల రూపాయల ఆదాయంపై 187.91 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో 1,844.81 కోట్ల రూపాయల ఆదాయంపై 159.67 కోట్ల రూపాయల నికర లాభాన్ని కంపెనీ ఆర్జించింది. సమీక్షా త్రైమాసిక లాభంలో 17.68 శాతం వృద్ధి నెలకొంది. ఎలక్ట్రో మెకానికల్ ప్రాజెక్టులు, సర్వీసుల నుంచి రాబడి 580 కోట్ల రూపాయల నుంచి 661 కోట్ల రూపాయలకు పెరిగింది.

వోకార్డ్ నష్టం రూ.410 కోట్లు

న్యూఢిల్లీ: ఔషధాల కంపెనీ వోకార్డ్ జూన్ తో ముగిసిన మొదటి త్రైమాసికానికి 410 కోట్ల రూపాయల కన్సాలిడేటెడ్ నికర నష్టాన్ని ప్రకటించింది. యుకెలో కేసు సెటిల్‌మెంట్ కోసం పెద్ద మొత్తంలో వెచ్చించాల్సి రావడంతో కంపెనీపై దెబ్బపడింది. క్రితం ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో కంపెనీ 15.89 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది. సమీక్షా త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ రాబడి 1,090.83 కోట్ల రూపాయల నుంచి 891 కోట్ల రూపాయలకు తగ్గిపోయింది.

పావు శాతమే తగ్గించారు..



ఇక బ్యాంకుల వంతు

నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని మా వంతుగా ఇప్పటి వరకు విధానపరమైన వడ్డీ రేట్లు బాగానే తగ్గించాం. ఇప్పటి వరకు ఆ ప్రయోజనాలు అందని వర్గాలకూ ఈ ప్రయోజనాన్ని అందేందుకు బ్యాంకులు చర్యలు తీసుకోవాలి. వడ్డీ రేట్లు తగ్గించేందుకు బ్యాంకులకు మరింతగా అవకాశం ఉంది.

- ఉర్జిత్ పటేల్, ఆర్‌బిఐ గవర్నర్

రెపో రేటు తగ్గించిన ఆర్‌బిఐ
తగ్గనున్న గృహ, వాహన రుణ వడ్డీ రేట్లు


ముంబై: వడ్డీ రేట్లు తగ్గించమంటూ ప్రభుత్వం, పారిశ్రామికవర్గాలు చేస్తున్న విజ్ఞప్తులపై ఎట్టకేలకు భారత రిజర్వు బ్యాంక్ (ఆర్‌బిఐ) స్పందించింది. బుధవారం ముగిసిన ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలో కీలకమైన రెపో రేటును స్వల్పంగా 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నాయకత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గత ఏడాది అక్టోబర్ తర్వాత ఆర్‌బిఐ రెపో రేటు తగ్గించడం ఇదే మొదటిసారి. ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉన్నా ప్రైవేట్ పెట్టుడులు, వృద్ధి రేటుకు ఊతం ఇచ్చే ఉద్దేశంతో రెపో రేటు పావు శాతం తగ్గిస్తున్నట్టు పటేల్ విలేకరులతో చెప్పారు. దీంతో ఆర్‌బిఐ నుంచి బ్యాంకులు తీసుకునే స్వల్పకాలిక రుణాలపై చెల్లించే వడ్డీ భారం పావు శాతం తగ్గనుంది. ఈ చర్యతో బ్యాంకులు కూడా వ్యక్తిగత, గృహ, వాహన రుణాలు, పారిశ్రామిక రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు మరింత తగ్గిస్తాయని భావిస్తున్నారు. మీరు కూడా వడ్డీ రేట్లు తగ్గించి ఈ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకూ బదలాయించాలని పటేల్ బ్యాంకులను కోరారు. ఈ విషయంలో అరకొర తగ్గింపులతో మొండికేస్తే, కొత్త విధానం తీసుకు రావలసి ఉంటుందని డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య బ్యాంకుల్ని హెచ్చరించారు.

మెజారిటీ నిర్ణయం

బుధవారం ముగిసిన ఎంపిసి సమావేశంలో మొత్తం ఆరుగురు సభ్యుల్లో ఒకరు ఈసారి కూడా రెపో రేటు తగ్గించవద్దని కోరారు. ఒకరు మాత్రం అర శాతం తగ్గించాలన్నారు. నలుగురు మాత్రం ద్రవ్యోల్బణం భయాలు తగ్గినందున కనీసం ఈసారైనా రెపో రేటు పావు శాతం తగ్గించాలని చెప్పారు. ఆర్‌బిఐ గవర్నర్ పటేల్ కూడా ఇందుకు సై అనడంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది.

మరిన్ని చర్యలు...

ఆర్థిక వ్యవస్థలో మిగులు నిధుల సరఫరాను తగ్గించేందుకు బ్యాంకుల నుంచి ఆర్‌బిఐ తీసుకునే స్వల్పకాలిక రుణాలపై చెల్లించే వడ్డీ రేటు (రివర్స్ రెపో)ను ప్రస్తుత 6 శాతం నుంచి 5.75 శాతానికి కుదించారు. అయితే కీలకమైన నగదు నిల్వల నిష్పత్తి(సిఆర్ఆర్)ను మాత్రం యథాతథంగా ఉంచారు. బ్యాంకుల మొండి బకాయిల సమస్య పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ రంగ బ్యాంకుల మూలధన పునర్ వ్యవస్థీకరణకూ కట్టుబడి ఉన్నట్టు ఆర్‌బిఐ గవర్నర్ పటేల్ చెప్పారు. ఇందుకోసం ఆర్‌బిఐ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నట్టు తెలిపారు. ద్రవ్యోల్బణాన్ని రెండు శాతం అటు ఇటుగా నాలుగు శాతం దగ్గర కట్టడి చేయాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్టు చెప్పారు.



ఆర్‌బిఐ పరపతి విధాన సమీక్ష ముఖ్యాంశాలు

- రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింపు
- రివర్స్ రెపో రేటు 6 శాతం నుంచి 5.75 శాతానికి కుదింపు, సిఆర్ఆర్ యథాతథం
- రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతం మించకుండా కట్టడి చేయడంపై దృష్టి
- జిడిపి 7.3 శాతం వృద్ధి చెందుతుందన్న అంచనాల్లో మార్పు లేదు
- రాష్ట్రాల వ్యవసాయ రుణాల మాఫీలతో ప్రభుత్వ పెట్టుబడులకు ప్రమాదం

అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఆర్‌బిఐ ఆచితూచి ఈ చర్య తీసుకుంది. దీని వల్ల మన ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు నమ్మకం మరింత పెరుగుతుంది. పరపతి మార్కెట్‌లో సమాచార లోపాన్ని సరిదిద్దేందుకు హైలెవల్ కమిటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయమూ మంచిదే. దీని వల్ల మార్కెట్‌లో పారదర్శకతతో పాటు, సమాచారమూ అందుబాటులోకి వస్తుంది.



- చందా కొచ్చార్, సిఇఒ, ఐసిఐసిఐ బ్యాంక్

ఆర్‌బిఐ చర్యతో రుణ మార్కెట్ క్రమంగా కోలుకుంటుందని భావిస్తున్నాం. డిమాండ్‌తో పాటు, మార్కెట్ సెంటిమెంటూ పెరుగుతుంది.

- అరుంధతీ భట్టాచార్య, చైర్‌పర్సన్, ఎస్‌బిఐ



ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంది. కాబట్టి వచ్చే కొద్ది నెలల్లో ఆర్‌బిఐ రెపో రేటు మరో అర శాతం నుంచి ముప్పావు శాతం వరకు తగ్గిస్తుందని నా నమ్మకం. ఇలా చేయడం ద్వారా బ్యాంకుల ఎన్‌పిఎల సమస్యతో పాటు, కంపెనీల అప్పుల భారమూ తగ్గుతుంది. చివరికి ఇది వృద్ధి రేటు మరింత పెరిగేందుకు దోహదం చేస్తుంది.

- రాణా కపూర్, సిఇఒ, యస్ బ్యాంక్

హౌజింగ్‌కు మేలే..

ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ కీలక దశలో ఉంది. ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇచ్చి విధానపరమైన ఆటంకాలు తొలగించి రియల్టీ వంటి ఉత్పాదక రంగాలకు పరపతి మద్దతు పెంచాలి. ఈ చర్యలతో ఆర్థిక వ్యవస్థ మరింత వృద్ధి బాటలో దూసుకుపోతుంది.

- రాజీవ్ తల్వార్, సిఇఒ, డిఎల్ఎఫ్

పెదవి విరిచిన పరిశ్రమ

మార్కెట్ వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్‌బిఐ వడ్డీ రేటు మరింత తగ్గించి ఉండాల్సింది. అప్పుడు ప్రైవేట్ పెట్టుబడులతోపాటు, వృద్ధి రేటుకీ మరింత ఊతం లభించేంది. **-భారత పరిశ్రమల సమాఖ్య**

ప్రస్తుతం పెట్టుబడుల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రెపో రేటుని కనీసం అర శాతమైనా తగ్గిస్తే బాగుండేది. అలా చేస్తే పెట్టుబడులకూ ఊతం ఇచ్చినట్టు ఉండేది. **- అసోచామ్**

రెపో రేటు పావు శాతం తగ్గించడం, అప్పుల్లో ఉన్న కంపెనీలకు ముఖ్యంగా భారీగా అప్పుల్లో ఉన్న కంపెనీలకు పెద్దగా ఉపయోగపడదు. వారి చెల్లింపుల భారంపైనా దీని ప్రభావం పెద్దగా కనిపించదు. కాకపోతే ఈ చర్య మార్కెట్ సెంటిమెంట్‌ను మాత్రం పెంచుతుంది. **- ఫిక్కీ**

రెపో రేటు పావు శాతం మాత్రమే తగ్గించడం చాలా చిన్న చర్య. ఆర్‌బిఐ ఇంకా భారీగా తగ్గించి ఉండాల్సింది. కాకపోతే దీని వల్ల ఆటోమొబైల్స్, వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాల రంగాలకు మాత్రం మేలు జరుగుతుంది.



- హర్షపతి సింఘానియా, వైస్ చైర్మన్, ఎండి, జెకె పేపర్

పండగల సీజన్‌కు ముందు ఆర్‌బిఐ తీసుకున్న ఈ చర్యను ఆహ్వానిస్తున్నాం. రియల్టీ అమ్మకాలు పెరిగేందుకు ఇది ఉపయోగపడుతుంది.

- జాక్సీ షా, క్రెడాయ్ ప్రెసిడెంట్

రేటు తగ్గించినా... మార్కెట్ పడిపోయింది

- **98 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**

ముంబై: మార్కెట్ కోరుకున్నట్టుగానే ఆర్‌బిఐ కీలక వడ్డీ రేట్లను తగ్గించింది. అయితే కీలక సూచీలు మాత్రం పాజిటివ్‌గా స్పందించలేదు. రెండు రోజుల వరుస ర్యాలీతో అదరగొట్టిన సూచీలు బుధవారం నష్టాలతో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్‌లో జోరు కనబర్చిన సెన్సెక్స్ ఆర్‌బిఐ పాలసీ ప్రకటన తర్వాత 98 పాయింట్ల నష్టంతో 32476 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో నష్టం 129 పాయింట్ల వరకు ఉంది. నిఫ్టీ సుమారు 33పాయింట్ల నికరనష్టంతో 10081 వద్ద క్లోజైంది. బుధవారంనాటి సమీక్ష సమావేశంలో రెపో రేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. మార్కెట్ వర్గాలు కూడా 0.25 శాతం మేర రేట్ల తగ్గింపును అంచనావేస్తున్నాయి. ఈ మాత్రం తగ్గింపును మార్కెట్లు ముందుగానే డిస్కౌంట్ చేసిన కారణంగా మార్కెట్ కన్సాలిడేషన్‌లోకి వెళ్లిందని విశ్లేషకులు చెబుతున్నారు. వడ్డీరేట్ల ప్రభావం ప్రత్యక్షంగా ఉండే బ్యాంక్, ఆటో, రియల్టీ షేర్లలో అమ్మకాలు భారీగా సాగాయి. సెన్సెక్స్ షేర్లలో సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, టాటా మోటార్స్, కోటక్‌మహీంద్రా బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయాయి.

ఎన్‌టిపిసి, హీరో మోటో కార్ప్, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లుపిన్ షేర్లలో లాభాల వల్ల సెన్సెక్స్ నష్టాలు కొంతవరకు కట్టడి అయ్యాయి. బ్యాంకింగ్ షేర్లలో ఐసిఐసిఐ, ఫెడరల్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్‌బిఐ నష్టాలతో ముగిసాయి.

AARTIDRUGS 567.8(560.95)15966
AARTIIND 930.65(954.7)25321
ABAN 182.25(185.2)420181
ABB 1414.65(1426.8)26267
ABFRL 177.55(172.4)1264778
ABGSHIP 12.85(13.2)25037
ACC 1772.1(1737.75)750288
ADANIENT 141.95(140.2)4380118
ADANIPORTS 411.25(404)2997197
ADANIPOWER 33.2(33.35)3362906
ADANITRANS 126.95(125.8)353823
AEGISCHEM 189.4(188.9)138168
AHLUCONT 279.75(280.35)13062
AIAENG 1422.75(1472.7)87553
AJANTPHARM 1374.6(1388.85)111440
AKZOINDIA 1764.95(1786.85)6738
ALBK 73.85(74.15)2359999
ALLCARGO 172.05(171.6)99721
ALOKTEXT 3.4(3.4)8120871
AMARAJABAT 842.7(847.45)100464
AMBUJACEM 266.6(260.8)2324968
AMTEKAUTO 27.6(27.9)885820
ANANTRAJ 62.4(62.75)638358
ANDHRABANK 56.25(56.6)1808265
APARINDS 779.6(783.9)6220
APLLTD 539.5(524.6)57477
APOLLOHOSP 1277.55(1267.8)103463
APOLLOTYRE 277.75(266.95)8790037
ARVIND 367.4(365.55)1017241
ASHIANA 186.65(180.25)37597
ASHOKA 185.4(179.95)39432
ASHOKLEY 109.35(111.05)7178227
ASIANPAINT 1144.5(1148.2)848781
ASTRAL 616.7(622.35)19013
ASTRAZEN 917.6(915.3)3420
ATUL 2165.95(2185.6)21347
AUROPHARMA 731.05(734.45)1399075
AVANTIFEED 1724.85(1702.25)130459
AXISBANK 516.9(516.55)4079631
BAJAJ-AUTO 2802.9(2823.4)298840
BAJAJCORP 417.5(411.75)25292
BAJAJELEC 329(323.05)192198
BAJAJFINSV 5002.35(5067.25)142369
BAJAJHIND 15.9(15.75)10069535
BAJAJHLDNG 2413.35(2423.2)11281
BALKRISIND 1619.5(1604.1)246244
BALLARPUR 16.2(16.6)815776
BALMLAWRIE 253.95(249.3)243809
BALRAMCHIN 172.25(162.45)7566572
BANKBARODA 163.4(163.5)6526280
BANKINDIA 161.55(162.4)3716409
BASF 1415.05(1430.55)14572
BATAINDIA 585(586.1)490892
BBTC 875.95(878.95)30424
BEML 1706.5(1717)348072
BERGEPAINT 250.75(248.75)456568
BFUTILITIE 373(381.45)242083
BGRENERGY 146.1(147.7)80965
BHARATFIN 842.1(851.8)1275155
BHARATFORG 1156.35(1150.1)861116
BHARTIARTL 415.85(417.05)1978308
BHEL 141.2(144.6)3864248
BHUSANSTL 70.2(71.3)502547
BIOCON 384.35(376.7)1942603
BIRLACORPN 950.1(949.25)63413
BLISSGVS 173.85(165.75)1245151
BLUEDART 4213.25(4247.45)7680
BLUESTARCO 679.65(687.5)41795
BOMDYEING 82.15(83.15)628887
BOSCHLTD 25029.75(24666.5)19080

BPCL 486.3(485.6)3574128
BRFL 152.1(150.1)399764
BRIGADE 274.35(275.95)37237
BRITANNIA 3864.1(3907.5)160769
CADILAHC 540.8(540.65)338367
CANBK 360.25(362.7)1597531
CANFINHOME 3073.1(3086.85)44420
CAPF 780.65(774.9)699285
CARERATING 1636.05(1633.95)11032
CASTEXTECH 6.55(6.85)1074627
CASTROLIND 396.4(399.95)472840
CCL 288.2(283.5)85304
CEATLTD 1927.05(1876.95)1576099
CENTRALBK 88.95(90.2)166474
CENTURYPLY 283.85(280.45)359678
CENTURYTEX 1172.5(1176.85)232719
CERA 2906.25(2911)1735
CESC 950.65(946.05)750454
CHAMBLFERT 141.4(135.2)3302948
CHENNPETRO 406.8(414.3)1225046
CHOLAFIN 1174.3(1175.3)109870
CIPLA 568.55(562.45)664681
CLNINDIA 674.85(674.8)25788
COALINDIA 250.85(251.45)3701093
COLPAL 1039.25(1069.75)421149
CONCOR 1172.5(1175.7)245106
COROMANDEL 451.15(446.6)196715
CORPBANK 49.95(50.15)240556
COX&KINGS 278.25(289.3)152248
CRISIL 1844.15(1845.25)14808
CUB 171.25(174.95)327681
CUMMINSIND 992.75(970.6)876782
CYIENT 525.55(525.6)8419
DABUR 300.7(301.7)748776
DALMIABHA 2624.7(2590.45)50219
DBCORP 379(379.95)8004
DBREALTY 42.55(42.65)1108143
DCBBANK 199.4(199.9)2817606
DCMSHRIRAM 388(386.85)599850
DEEPAKFERT 356.1(364.3)1188963
DELTACORP 169.15(168.55)1564408
DEN 85.45(84.2)431271
DENABANK 34.05(34.95)708395
DHANUKA 760.45(758.1)16189
DHFL 460.8(465.95)1827849
DISHTV 81.6(81)1786889
DIVISLAB 669.05(667.75)346352
DLF 193.1(193.55)5609354
DREDGECORP 618.95(621.2)81293
DREDDY 2378.55(2431.55)570459
DYNAMATECH 2369.8(2367.9)1185
ECLERX 1282.25(1280.45)3759
EDELWEISS 215(204.3)7142855
EICHERMOT 31153.8(31504.8)42381
EIDPARRY 334.75(336.85)166861
EIHOTEL 134.4(131.85)249827
ELECTCAST 32.3(32.2)249731
ELGIEQUIP 226.7(233.05)35982
EMAMILTD 1105.05(1072)1512225
ENGINERSIN 162.95(161)1680051
EROSMEDIA 214.6(219.85)1017756
ESCORTS 694.75(701.05)2028839
ESSDEE 37.95(38.55)17685
ESSELPACK 241.95(239.3)16405
EVEREADY 295.65(303.2)43979
EXIDEIND 221.95(223.8)1258192
FCONSUMER 41.5(42.25)5071446
FDC 179.95(180)13876
FEDERALBNK 114.8(115.1)5967479
FINCABLES 480(477.55)39123

FINPIPE 603.75(607.75)45401
FLFL 319.45(313.8)347372
FORTIS 153.3(155.45)4836024
FSL 35.2(35.6)1929111
GAIL 369.9(373.85)927308
GATI 118.1(119.15)351726
GDL 272.55(272.25)151986
GEPIL 712.65(705)48835
GESHIP 388.95(394.85)665550
GET&D 393.9(379.7)381375
GILLETTE 5216(5258.85)5125
GLAXO 2367.65(2385.65)7369
GLENMARK 703.3(699.85)388339
GLOBOFFS 36.3(37.15)32629
GMDCLTD 140.9(143.3)445757
GMRINFRA 18.5(18.7)23115311
GODFRYPHLP 1091.45(1123.95)101912
GODREJCP 920.25(964.4)3175540
GODREJIND 647.65(654.65)275981
GODREJPROP 505.1(515.05)873900
GPPL 144.15(146.75)207311
GRANULES 136.3(137.8)1073330
GREAVESCOT 160.15(160.8)98335
GREENPLY 266.7(274.9)96801
GRINDWELL 417.55(420.7)12255
GRUH 503.2(504.3)149906
GSFC 137(135.45)5454266
GSKCONS 5440.6(5467.7)2904
GSPL 185(190)381522
GUJFLUORO 792.65(765.75)80541
GUJGASLTD 756.95(759)11469
GULFOILLUB 808.75(811.35)26059
GVKPIL 12.6(12.95)14741519
HATHWAY 32.65(32.55)76973
HAVELLS 472.8(467.6)953913
HCC 40.85(40.75)3192453
HCL-INSYS 47.7(47.9)583754
HCLTECH 882(884.2)829090
HDFC 1766.4(1779.1)1960377
HDFCBANK 1791.65(1797.2)1849479
HDFCBANK 1821(1825)135903
HDIL 85.85(85.45)7483623
HEIDELBERG 128.3(128.1)59360
HEROMOTOCO 3802.6(3727.85)828588
HEXAWARE 249.75(256.45)953926
HFCL 17.35(17.7)3699209
HIMATSEIDE 342.2(349.2)59726
HINDALCO 228.2(225.75)6397948
HINDCOPPER 65.05(70.55)4677279
HINDPETRO 385(386.75)2347427
HINDUNILVR 1168.75(1173.95)587711
HINDZINC 283.8(282.25)1676861
HMT 36.7(36.25)2110
HMVL 274.05(276.4)18501
HONAUT 12286.7(12449.05)388
HOTELEELA 24(23.95)2375574
HSIL 361.8(369.15)68110
HTMEDIA 88.45(90.45)248171
IBREALEST 236.45(233)14104624
IBULHSGFIN 1195.75(1225.2)993610
ICICIBANK 301.85(302.6)8348096
ICRA 3891.85(3923.55)7173
IDBI 59.25(59.65)2693077
IDEA 92.35(92.55)8289275
IDFC 58.2(58.7)5402562
IFBIND 700.45(702.55)3136
IFCI 26.5(26.85)3686356
IGARASHI 973.8(993)68698
IGL 1176.9(1189.95)402755
IIFL 596(597.2)135691

IL&FSTRANS 90.35(90.25)375443
INDHOTEL 129.3(127.1)311960
INDIACEM 200.75(203.5)3394111
INDIANB 311.55(306.55)1701074
INDOCO 202.05(200.05)5557
INDUSINDBK 1658.75(1665.7)509282
INEOSSTYRO 1049.25(1071.15)6857
INFRATEL 397.85(403.7)2252956
INFY 993.35(1005.55)2128792
INGERRAND 857.5(873.5)11077
INOXLEISUR 254.95(257.3)56413
INOXWIND 134.85(135)159276
INTELLECT 112.8(111.1)850056
IOB 25(25.15)533671
IOC 370.1(370.35)4288360
IPAPPM 315.45(317.2)12736
IPCALAB 478.6(481.4)629928
IRB 225.85(227.9)1138864
ITC 285.45(287.85)9867353
J&KBANK 82.35(83.45)297821
JAGRAN 177.2(181.95)53427
JAICORPLTD 83.6(84.7)584111
JBCHEPHARM 313.55(305.6)80414
JBFIND 204.9(213.45)216919
JCHAC 2044.05(2035.4)2454
JETAIRWAYS 591.35(595.5)907780
JINDALPOLY 400.7(390.65)206528
JINDALSTEL 158.4(155.05)13676016
JISLJALEQS 104.5(105.35)2744709
JKCEMENT 1008.2(1018.3)22821
JKIL 291.8(295)30913
JKLAKSHMI 455.15(454.95)21732
JKTYRE 169.1(163.5)4477667
JMFINANCIL 120.3(119.9)536299
JPASSOCIAT 25.95(28.45)177235350
JPINFRATEC 20.5(21.55)4388740
JPPOWER 7.05(7.65)16823361
JSWENERGY 69.65(70)5414281
JSWHL 1742.05(1736.5)9928
JUBILANT 712.8(716.5)122193
JUBLFOOD 1280.75(1293.95)662368
JUSTDIAL 365.35(371)1499691
JYOTHYLAB 375(372.65)86930
KALPATPOWR 354.2(349.95)27232
KANSAINER 457.5(456.45)236530
KEC 298.3(306.7)2556274
KESORAMIND 140.2(140.15)449087
KIRLOSENG 400(403.2)8211
[illegible]
KOLTEPATIL 163.85(164.6)39335
KOTAKBANK 1010.9(1015.3)1119072
KPIT 128.15(129.2)1184224
KRBL 454.6(470.4)322533
KSCL 690.2(681.75)1077912
KSK 8.25(8.3)426722
KTKBANK 152.9(152.9)1617432
KWALITY 137.75(144)876589
L&TFH 175.35(173.45)4722032
LAKSHVILAS 178.45(180.65)531283
LAOPALA 510.65(508.8)28816
LAXMIMACH 5874.25(5900.7)3773
LICHSGFIN 693.15(690.95)1958294
LITL 1.35(1.3)47107836
LT 1176.8(1190.05)2154488
LUPIN 1034.95(1017.9)7625546
M&M 1414.6(1429.45)476469
M&MFIN 399.9(400.65)1377001
MAGMA 170.2(166.15)386936
MAHINDCIE 246.1(248.8)89234
MAHLIFE 423.85(424.55)15741

MANAPPURAM 106.15(105.8)2964438
MANPASAND 793(803.05)25193
MARICO 326.1(326.35)2181797
MARKSANS 42.3(42.8)849092
MARUTI 7795.5(7856.1)414448
MAYURUNIQ 359.85(360.45)46261
MCDOWELL-N 2598.3(2643.55)491049
MCLEODRUSS 176.95(179.25)61398
MERCK 1244.9(1248.55)6962
MHRIL 388.65(399.7)121661
MINDACORP 104.3(106.4)75568
MINDTREE 473.3(472.6)188148
MMTC 59.55(60.55)474203
MOIL 340.15(340.75)125103
MONSANTO 2711.35(2724.95)2548
MOTHERSUMI 333.15(329.5)2050676
MOTILALOFS 1086.5(1058.35)111960
MPHASIS 598.8(592.75)110517
MRF 70810.4(69393.1)17215
MRPL 128.05(128.85)3911868
MTNL 20.65(20.6)496459
MUTHOOTFIN 464.45(470.55)878610
NATCOPHARM 963(968.2)60650
NATIONALUM 69.6(69.8)1529597
NAUKRI 999.25(984.8)55311
NAVKARCORP 201.15(202)14000
NCC 90.35(88.9)5529782
NETWORK18 54.35(55.25)372261
NHPC 30.1(30)3834483
NIITTECH 510.6(505.65)678588
NITINFIRE 6.2(6.15)361257
NLCINDIA 100.8(100.5)207854
NMDC 124.05(125.95)2292197
NTPC 171.85(165.2)18560053
OBEROIRLTY 379.95(386.9)101079

ఎన్ఎస్ఇ-500
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా
NSE

OFSS 3639(3615.1)19005
OIL 282.05(286.15)247226
OMAXE 202.55(202.7)573477
ONGC 165.4(167.4)7743355
ORIENTBANK 143.95(145.5)2339565
ORIENTCEM 152.65(153.65)178824
ORISSAMINE 1961.75(1980.35)1834
PAGEIND 16936.8(17132.8)7962
PARSVNATH 22.5(22.8)434623
PCJEWELLER 255.4(251.75)2131840
PEL 2912.05(2957.9)198335
PERSISTENT 646.35(644)27930
PETRONET 212.95(211.65)4822522
PFC 122.2(122.25)2734227
PFIZER 1800.65(1795.9)7567
PFS 40.75(40.15)1210988
PGHH 8015.1(8119.5)786
PHOENIXLTD 497.5(485.1)12660
PIDILITIND 800(795.95)320358
PIIND 757.4(763.2)108905
PNB 158.95(157.5)13565886
POLARIS 231.25(228.05)50087
POWERGRID 221.8(224.4)6758151
PRAJIND 75.65(76.95)213078
PRESTIGE 270.9(271.1)212665
PRISMCEM 119.25(121.6)75929
PTC 118.75(119.25)1462473

PUNJLLOYD 20.6(20.8)1078498
PURVA 75.1(75.3)153690
PVR 1377.65(1375.1)213112
RADICO 149.3(141.65)2060555
RAIN 128.25(128.6)413130
RAJESHEXPO 729.25(721.45)497926
RALLIS 244.75(238.95)217365
RAMCOCEM 699.1(687)347347
RAMCOSYS 434.75(428.7)91308
RATNAMANI 836.7(833.5)7971
RAYMOND 776.7(789.3)302746
RCF 96.85(88.2)32673995
RCOM 25(25.8)13264344
RDEL 59.75(61.95)2775250
RECLTD 172.2(174.85)3328395
REDINGTON 146.8(148.4)228141
RELAXO 463.6(472.4)32422
RELCAPITAL 730.45(723.3)4751855
RELIANCE 1629.2(1603.6)4751385
RELINFRA 532.35(526.6)1818422
RENUKA 18.75(17.8)16848625
REPCOHOME 760.25(759.75)105642
RIIL 459.75(460)201987
RKFORGE 573.5(563.7)80263
ROLTA 58.35(60)431835
RPOWER 44(44.3)2331693
RTNPOWER 6.5(6.55)1682177
RUCHISOYA 23.05(23.45)368945
SADBHAV 291.15(292)14230
SADBHIN 104.2(105.3)7154
SAIL 63.2(63.1)3088278
SANOFI 4337.85(4288.8)6810
SBIN 307.7(309)17005571
SCHAEFFLER 4453.15(4508)327
SCHNEIDER 130.3(129.75)157505
SCI 84.65(82.3)1335623
SHARDACROP 460.6(465.1)124928
SHILPAMED 652.95(663.75)28950
SHK 266.15(268.3)32377
SHOPERSTOP 359.85(360.9)30469
SHREECEM 18426.55(18631.7)6951
SHRIRAMCIT 2325.85(2350.2)71419
SIEMENS 1368.45(1396.85)114212
SIMPLEXINF 465(479.25)14555
SINTEX 35.35(36.2)13475970
SITINET 25.8(25.85)290453
SJVN 32.95(32.95)434491
SKFINDIA 1590.35(1549.75)16713
SMLISUZU 1054.25(1116.65)95146
SNOWMAN 54.95(55.6)301736
SOBHA 388.95(394.75)94960
SOMANYCERA 771.25(791.2)20457
SONATSOFTW 168.4(167.95)223951
SOUTHBANK 29.85(29.9)7583681
SPARC 372.75(375.4)201162
SREINFRA 121.05(122.45)1847714
SRF 1536.4(1513.6)267459
SRTRANSFIN 1018.3(1033.8)531323
STAR 1048.55(1053.2)93620
STCINDIA 170.25(176)132356
SUNDRMFIN 1678.75(1677.15)9184
SUNDRMFAST 403.75(404.7)93129
SUNPHARMA 523.55(533.8)3483902
SUNTV 798.5(782.45)608808
SUPREMEIND 1110.15(1113.75)51612
SUVEN 170.2(170.6)124028
SUZLON 18.45(18.9)52640425
SWANENERGY 132.7(133.65)111276
SYMPHONY 1395.55(1390)14926

SYNDIBANK 72.9(73.05)2251958
SYNGENE 483.4(464.85)180815
TAKE 150.15(151.25)60282
TATACHEM 612.25(614.1)461110
TATACOFFEE 128.4(130.4)234427
TATACOMM 659.55(657.4)241946
TATAELXSI 1715.2(1740.95)194110
TATAGLOBAL 165.1(167.5)2009220
TATAMOTORS 440.35(446.9)4045533
TATAMTRDVR 260.45(262.6)1416514
TATAPOWER 82.6(82.8)867025
TATASPONGE 826.5(831.45)82069
TATASTEEL 569.25(572.4)2987644
TBZ 110.9(112.45)463472
TCS 2473.8(2501.65)625512
TECHM 402.05(402.45)4071990
TECHNO 373.45(369.5)15108
TEXRAIL 93.15(93.65)334049
THERMAX 876.8(876.65)24587
THOMASCOOK 222.95(224.55)202224
TIDEWATER 5857.9(5872.85)868
TIMKEN 718.5(718.25)6916
TITAN 552.8(539.35)1469268
TNPL 360.05(368.7)218880
TORNTPHARM 1274.8(1292.15)105767
TORNTPOWER 183.15(181.9)1843166
TREEHOUSE 16.2(16.25)35865
TRIDENT 86.1(85.6)1161086
TRITURBINE 141.1(140.95)27447
TTKPRESTIG 6266.65(6320.5)4202
TTML 7.5(7.65)1855320
TUBEINVEST 774.2(776.6)46648
TV18BRDCST 38.85(39.65)2105485
TVSMOTOR 590.55(596.4)520377
TVSSRICHAK 3767.45(3652.85)20961
TVTODAY 241.7(242.2)68421
UBL 809.5(816.7)152739
UCOBANK 33.15(33.55)1669126
UFLEX 439.9(438.5)210127
ULTRACEMCO 4087.45(4067.85)132722
UNICHEMLAB 269.1(265.55)36023
UNIONBANK 150.05(154.2)6284203
UNITECH 8.2(8.55)38560801
UPL 889(894.1)951400
VAIBHAVGBL 515(532)29415
VAKRANGEE 451.8(446.55)3210123
VEDL 280.95(282.05)5422178
VIDEOIND 22.55(23.65)1139311
VIJAYABANK 70.1(70.05)699242
VINATIORGA 1026.4(1033.85)18624
VIPIND 179.35(176.6)180656
VOLTAS 542.35(533.65)616855
VRLLOG 323.9(325.4)3054
VSTIND 2984.2(3016.65)2510
VTL 1221.75(1226.5)69507
WABAG 613.25(609.25)57899
WABCOINDIA 5545.85(5509.05)3103
WELCORP 130.25(127.8)4434752
WELSPUNIND 82.7(82.25)374459
WHIRLPOOL 1159.6(1161.35)10995
WIPRO 293.8(294.8)2426114
WOCKPHARMA 585.9(602.7)3530020
WONDERLA 353.6(349.95)113198
YESBANK 1829(1827.25)2013175
ZEEL 540.3(543.6)818289
ZEELEARN 43.6(43)236506
ZENSARTECH 790.7(791.55)4395
ZYDUSWELL 889.25(890.15)2134

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ADITYA SPIN. 8.95(9.02)877
AGRO TECH FO 513.7(511.25)2310
AISHWARYA TE 4.12(4.31)8032
ALPHAGEO (I) 869.9(855.45)2554
ALU FLUORIDE 58.6(59.05)4972
AMAR RAJA BA 840.45(848.6)11291
ANDHRA BANK 56.35(56.55)145027
ANDHRA CEMEN 9.8(9.8)32994
ANDHRA PETRO 26.05(26.3)24477
ANJANI PORTL 227(224.25)3045
ASTRA MICRO 134.15(133.9)45344
AUROPHARMA 730.85(734.5)198703
AVANTEL LTD 229.35(231)327
AVANTI FEEDS 1726.4(1706.15)17543
B.N.RATHI SE 36.5(36.25)8332
BALAJI AMINE 325.05(331.75)1569

[illegible]

మైనర్ కరెక్షన్

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలో అప్‌ట్రెండ్ కనబరుస్తూ 10100 పాయింట్లను అధిగమించింది. ద్వితీయార్థంలో కరెక్షన్‌ను చవిచూసి చివరకు కీలక స్థాయిలకు దిగువన క్లోజైంది. టెక్నికల్‌గా ఈ కరెక్షన్ ఎలాంటి ఇండికేషన్ సూచించలేదు. ప్రస్తుతం మార్కెట్ ప్రధాన మద్దతు స్థాయిలకు ఎగువనే ఉంది. కొద్ది రోజులుగా అప్‌ట్రెండ్‌ను కనబరిచిన మార్కెట్ మానసిక అవధి స్థాయిలైన 10 వేల మార్కును అధిగమించిన తర్వాత మందగమనంలో సాగుతోంది. ఈ స్థాయిల వద్ద మార్కెట్ ఆటుపోట్ల ట్రెండ్‌ను చవిచూస్తోంది. టెక్నికల్ ఓవర్‌బాట్ పొజిషన్‌ను సర్దుబాటు చేసుకుంటోంది. సానుకూల ట్రెండ్ కోసం కొద్ది రోజులు నిలదొక్కుకోవాల్సి ఉంటుంది.

గురువారం స్థాయిలివే...
నిరోధం: 10120 మద్దతు: 10060

- గురువారం నాటి కదలిక కీలకంగా ఉండనుంది. వీక్లీ క్లోజింగ్ స్వల్పకాలిక దిశను నిర్దేశించనుంది.
- అప్‌ట్రెండ్‌ను కనబరిస్తే నిరోధ స్థాయి 10120.
- ఇక్కడ నిలదొక్కుకుంటే అప్‌ట్రెండ్‌ను కనబరుస్తుంది. తదుపరి నిరోధ స్థాయి 10200
- ఇంట్రాడేలో 10060 స్థాయిలకు పడిపోతే కరెక్షన్‌ను సూచిస్తుంది.
- తదుపరి మద్దతు స్థాయి 10000

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్థం బెటర్!

ఆస్ట్రో వ్యూ

తిథి: శ్రావణ శుక్ల ఏకాదశి, **నక్షత్రం:** జ్యేష్ఠ

కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు, ధనుస్సు, మేష రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

ట్రెండ్ మార్పు వేళలు: ఉదయం 11.27, మధ్యాహ్నం 1.06

ధోరణి: గ్రహగతులను బట్టి నిస్తేజంగా ప్రారంభమై 11.30 నుంచి బెటర్‌గా మారి చివరి వరకు అదే ధోరణిలో సాగుతుంది.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి)కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 11.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 11.40 సమయానికి సమయానికి ఎటిపి కన్నా ఎగువకు వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10120, 10155
మద్దతు స్థాయిలు : 10040, 10005

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	29,590	--	29,560	28,580	--
క్రితం ముగింపు	29,480	29,700	29,570	28,645	--
22 క్యారెట్లు	29,000	--	27,410	28,430	27,270
క్రితం ముగింపు	28,890	27,600	27,470	28,495	27,360
వెండి (కిలో)	39,200	--	39,400	37,910	--
క్రితం ముగింపు	39,400	39,600	39,700	38,260	--

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	67.00	గోదావరి	67.00
కరీంనగర్	68.00	విజయవాడ	69.00
వరంగల్	67.00	గుంటూరు	70.00
మహబూబ్‌నగర్	67.00	ఒంగోలు	71.00
కర్నూలు	67.00	చిత్తూరు	79.00
విశాఖపట్నం	57.00	నెల్లూరు	79.00

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.70 నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	310.00	వరంగల్	312.00
విజయవాడ	308.00	చెన్నై	372.00
గోదావరి	308.00	నమక్కల్	360.00
బెంగళూరు	360.00	చిత్తూరు	365.00
విశాఖపట్నం	318.00	ముంబై	360.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.35	67.66
పౌండ్	76.98	89.32
యూరో	68.89	79.88
ఆస్ట్రేలియా డాలర్	46.40	53.67
బ్రెహెయిన్ దినార్	158.11	181.08
కువైట్ దినార్	175.29	218.85
ఒమని రియాల్	154.71	177.04
సౌదీ రియాల్	15.52	18.39
సింగపూర్ డాలర్	42.88	50.80
యుఎఇ దిరమ్	15.88	18.56

స్వాహాకు స్కెచ్!

- విశాఖలో 190 ఎకరాల అటవీ భూమికి ఎసరు
- 57 ఏళ్ల క్రితమే కొన్నట్లు అగ్రిమెంట్
- రిజిస్ట్రేషన్ కోసం కోర్టులో కేసు 1994లో పిటిషనర్లకు ఎక్స్‌పార్టీ డిక్రీ
- విచారణలో అటవీ భూమిగా తేలిన వైనం
- పిటిషనర్లపై చర్యలకు సమాయత్తం



విశాఖ చినగదిలి సర్వేనంబర్ 1లోని భూమి

విశాఖపట్నం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): అది పూర్తిగా కొండ పోరంబోకు భూమి. అటవీ శాఖ అధీనంలో ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా ఉంది. దానిపై కన్నేసిన కొంతమంది 190 ఎకరాలను వేరొకరి నుంచి ఎన్నో ఏళ్ల క్రితమే కొనుగోలు చేసినట్లు సేల్ అగ్రిమెంట్ సృష్టించారు. దాని ఆధారం గా తమకు రిజిస్ట్రేషన్ చేసేలా తమకు విక్రయించిన వ్యక్తిని ఆదేశించాలంటూ కోర్టులో కేసు వేసి ఎక్స్‌పార్టీ డిక్రీ తెచ్చుకున్నారు. దానిని ఇంతవరకూ అమలు చేయించుకోకుండా వదిలేసి.. ఇప్పు డు మళ్లీ పావులు కదిపారు. ఆ 190 ఎకరాల్లో 100 ఎకరాలను తమకు రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలివ్వాలంటూ తాజాగా లోక్‌అదాలత్‌లో పిటిషన్ వేశారు. దీనిపై న్యాయశాఖ లోతుగా విచారణ జరిపితే ఆ భూములు అటవీశాఖవని తేలింది. సుమారు రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అడ్డంగా దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వెల్లడైంది. విశాఖపట్నంలో రోజుకో తరహా భూకుంభకోణం బయటపడుతోంది. తాజాగా నగరంలో జాతీయ రహదారికి ఆనుకుని ఆదర్శనగర్ నుంచి రవీంద్రనగర్ మీదుగా ఆరిలోవ వరకూ విస్తరించి ఉన్న కొండకు ఆనుకుని చినగదిలి సర్వే నంబర్ 1లో సుమారు 500 ఎకరాలు కొండపోరంబోకు భూమి ఉంది. ఇది అటవీ శాఖది. ఇందులోని 190 ఎకరాల భూమిని 1960లో అట్టాడ భగవాన్ అనే వ్యక్తి నుంచి తాము కొనుగోలు చేసి సేల్ అగ్రిమెంట్ రాయించుకున్నామని, అయితే రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆయన ముందుకు రానందున తమకు రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశించాలని లింగమనేని పురుషోత్తం, మద్ది సన్నమ్మలు, వడ్డాది శాంతకుమారి, తోట ఈశ్వరప్రసాద్, అట్టాడ పూర్ణసూర్యభగవాన్, వందన భారతిరాణి, తోట సాంబశివరామకృష్ణయ్య, అట్టాడ సుగుణమ్మ 1993లో భీమిలి కోర్టులో కేసు వేశారు. విచారణకు స్వీకరించిన కోర్టు ప్రతివాది భగవాన్ హాజరుకావాలని నోటీసులు జారీచేసింది. భగవాన్ నుంచి స్పందన లేకపోవడంతో కోర్టు పిటిషనర్లకు అనుకూలంగా 1994లో ఎక్స్‌పార్టీ డిక్రీ(ఓఎస్ నంబర్ 96/1993)ని జారీచేసింది. ఈ డిక్రీని 12 ఏళ్లలోపు అమలు చేయించుకోకుంటే కాలపరిమితి ముగిసిపోతుంది. పిటిషనర్లు ఇంతవరకు అమలు చేయించుకోలేదు. అయితే ఇప్పుడు కొత్త వ్యక్తులు తెరపైకి వచ్చారు. గతంలో డిక్రీ పొందిన తోట సాంబశివరామకృష్ణయ్య తదితరులకు తామే వారసులమనిగా పేర్కొంటూ.. బోనంగి ఝాన్సీరాణి, అద్దంకి రామలక్ష్మి, చీపాన గౌరీమణి, గవర సావిత్రి అనే నలుగురు.. భీమిలి కోర్టు జారీచేసిన ఎక్స్‌పార్టీ డిక్రీలోని 190 ఎకరాల్లో 100 ఎకరాలను తమకు రిజిస్ట్రేషన్ చేసేలా అట్టాడ భగవాన్ వారసుడైన అట్టాడ శంకరరావును ఆదేశించాలంటూ ఈ ఏడాది జూన్‌లో లోక్‌అదాలత్‌లో పిటిషన్ వేశారు.

అధికారుల ఆరాతో గుట్టురట్టు

నగర పరిధిలో 100 ఎకరాలు అంటే కనీసం వెయ్యి కోట్ల రూపాయలు విలువ ఉంటుంది కాబట్టి అంత ప్రైవేటు భూమి ఎక్కడుందా అని న్యాయశాఖ అధికారులు ఆరా తీశారు. ఆ భూమంతా కొండపోరంబోకు అని, అదంతా అటవీ శాఖ అధీనంలోనే ఉందని తేలింది. పైగా 1994లో భీమిలి కోర్టు జారీచేసిన ఎక్స్‌పార్టీ డిక్రీ అవార్డుకు సంబంధించిన ఫైలు కనిపించలేదు. దీంతో ప్రభుత్వ భూమిని కొట్టేసేందుకు కుట్రపన్నిన వ్యక్తులతో పాటు వారికి వత్తాసు పలుకుతూ పిటిషన్ వేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

మెడ్‌టెక్ జోన్‌లో మాయాజాలం!

- 1723 కోట్ల మేర డీపీఆర్ పెంచేశారు
- మాజీ వైస్ ప్రెసిడెంట్ జూడిష్ రాజ్ ఆరోపణ

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ మెడికల్ టెక్నాలజీ జోన్(ఏపీఎంటీజెడ్)లో సుమారు రూ.1723కోట్ల మేర అక్రమాలు జరుగుతున్నాయని ఆ జోన్ మాజీ వైస్ ప్రెసిడెంట్(ప్లానింగ్) జూడిష్ రాజ్ తీవ్ర ఆరోపణలు చేశారు. విజయవాడలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. డీపీఆర్ ప్రకారం మెడ్‌టెక్ జోన్ మొత్తం నిర్మాణం రూ.709 కోట్లకు పూర్తి చేయాల్సి ఉండగా, అధికారులు దాన్ని రూ.2,432 కోట్లకు పెంచి, ల్యాంకో సంస్థకు అప్పగించారని వివరించారు.

దీనివల్ల ప్రభుత్వం ఆదనంగా రూ.1,723 కోట్లు కేటాయించాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని ఏపీఎంటీజెడ్ చైర్మన్‌తో పాటు మంత్రి కామినేని శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులకు వివరించామని, దీంతో తమను ఉద్యోగాల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.

చిచ్చు పెట్టే చిత్రం!

- ఆప్‌శాట్ డిజిటలైజేషన్ తప్పుల తడకలు

అమరావతి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రైతులకు మేలు చేయడం, రికార్డులను పరిరక్షించడం కోసం చేపట్టిన కార్యక్రమం... ఆ రైతుల మధ్యే చిచ్చుపెట్టేలా తయారుకానుంది. దీనిలో జరుగుతున్న తప్పుల తడకలు... భవిష్యత్తులో సరిహద్దుల విషయంలో, విస్తీర్ణం విషయంలో ఘర్షణకు దారి తీయనుంది! వందేళ్ల క్రితం బ్రిటిష్‌వాళ్లు సర్వే చేసి రూపొందించిన భూకొలతల పటాలు క్రమంగా జీర్ణావస్థకు చేరుతుండడంతో... వాటిని డిజిటలైజ్ చేయాలని ప్రభుత్వం చేస్తున్న పని సక్రమంగా లేకపోవడమే ఇందుకు కారణం. రాష్ట్రంలోని ప్రతి భూమికీ ఆ భూమి పొడవు, వెడల్పు ఎంత? ఆకారం ఎలా ఉంది? విస్తీర్ణం ఎంత? తదితర విషయాలు వివరించేలా భూచిత్రపటం ఉంటుంది. ఈ చిత్రపటాలు అత్యంత కీలకం. పొలం కొలతలు వేసేటప్పుడు, సరిహద్దులు వేసేటప్పుడు ఈ పటమే ప్రాణం. అలాంటి భూకొలతల పటాలు(ఎఫ్ఎంబీ) డిజిటలైజ్ చేసి వాటిని ఆన్‌లైన్ చేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. ఇది పూర్తయితే రైతులు ఎవరన్నా తమ భూమి కొలతల పటాలను రెవెన్యూ వ్యవస్థతో సంబంధం లేకుండా ఆన్‌లైన్‌లో తీసేసుకోవచ్చు. ఇంత కీలకమైన భూకొలతల చిత్రాలు మారిపోతే... విస్తీర్ణాలను తారుమారు చేస్తే... భూమి ఏ రూపంలో ఉందన్న ఆకారాలే మారిపోతే.. ఇక రైతుల మధ్య చిచ్చే!

పలుచోట్ల 50శాతానికి పైగా తప్పులు

ప్రభుత్వం కేంద్ర నిధులతో భూ కొలతల చిత్రాలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఎప్పుడో 1905-1930 మధ్య బ్రిటిష్‌కాలంలో రూపొందించిన భూకొలతల పటాలను డిజిటలైజేషన్ చేసే పనిని ఆప్‌శాట్ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ ప్రైవేటు ఉద్యోగులను పెట్టుకుని డిజిటల్ మ్యాపులను రూపొందించింది. అయితే, తాజాగా ఇలా రూపొందించిన డిజిటల్ మ్యాపుల్ని, అసలు పటాల్ని పక్కపక్కన పెట్టి వాటి కచ్చితత్వాన్ని కొన్ని జిల్లాల్లోని సంయుక్త కలెక్టర్లు పరిశీలించారు. ఒక జిల్లాలో ఒక గ్రామంలో ఉన్న భూముల పటాలు చూస్తే... డిజిటలైజేషన్‌లో 90% తప్పులు దొర్లాయని గుర్తించారు. ఇలాంటి పరిస్థితే మరికొన్ని జిల్లాల్లోనూ ఉంది. ఈ డిజిటల్ మ్యాపులను సర్వేయర్లు నిర్ధారించే పని చేయాలి.

వల వేస్తే చావు చేప!



సముద్రంలో కలిసిన కాలుష్య నీరు

విశాఖలోని చేపలపాలెం గ్రామంలో యేటా ఆకలి, అనారోగ్య మరణాలు

- సముద్రానికి స్టీల్‌ప్లాంటు వ్యర్థనీరు
- చనిపోతున్న చేపల్తో ఊరికి చింత
- భూగర్భం కలుషితమై రోగాలపాలు
- పెద్దలకు పని, పిల్లలకు చదువుల్లేవు
- స్వచ్ఛ పథకాల జాడ కనిపించని ఊరు



చేపలపాలెం గ్రామం

(ఆంధ్రజ్యోతి-గాజువాక)

చేపలపాలెం ఓ ద్వీపకల్పం. గ్రామానికి ఒకవైపు కాలువలు, మరోవైపు సముద్రం..ఇంకోవైపు స్టీల్ ప్లాంట్. ఇంత ప్రకృతి, ఇంతటి ఆధునిక యంత్ర సంపత్తి చేతి దూరంలోనే! ఇక ఈ ఊరికి లోటేముంటుంది? పనికి, జీవనానికి ఢోకా ఏముంటుంది? నిజానికి, అవి తప్ప అన్నీ ఉండటమే విశాఖపట్నంలోని ఈ మత్స్యకార గ్రామాన్ని వార్తల్లో నిలిపింది. యంత్రమొస్తే ఉపాధి దొరుకుతుందనుకున్న ఊరిజనానికి, ఉన్నపని పోయింది. గ్రామంలో రెండు కాలువలు ఉన్నాయనేగానీ, ప్లాంటు వదిలే కాలుష్యాలతో అవి నిండిపోయాయి. సరేనని.. సముద్ర వేట కోసం వల వేద్దామంటే, ఈ కాలుష్యాలు కడవిలో కలిసి.. ఒక్క చేపా పడని పరిస్థితి! ఒకవేళ చేప పడి..తింటే చాప ఎక్కాల్సిందే! ఇలా యేటా పదిమందికి పైగా చనిపోతున్నారు. సోమవారం పర్యటించిన ఆంధ్రజ్యోతికి.. చేపలపాలెం చిరుకుల బతుకుచిత్రాన్ని కళ్లకు కడుతూ.. తీరంలో చీకిపోతున్న బోట్లు కనిపించాయి. చేపలపాలెం జనాభా 2500 మంది. 700, 800 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. మహా విశాఖ 55వ వార్డు పరిధిలో ఉన్న ఈ గ్రామస్థుల ప్రధాన వృత్తి చేపల వేట. ఒకప్పుడు తీరంలో అలా వల విసిరితే.. ఇలా చేపలు పడేవి. రానురాను సముద్రం లోపలకు పోతున్నా.. పిత్తపెరిగ కూడా దొరకడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఎందుకని ఆరాతీస్తే.. స్టీల్‌ప్లాంట్ నుంచి విడుదలయ్యే వ్యర్థాలు పోయేందుకు వీలుగా గ్రామానికి ఆనుకొని సుమారు ఐదు మీటర్ల వెడల్పు కలిగిన కాలువలు ఏర్పాటుచేశారు. అందులోంచి యాసిడ్లు కలిసిన మురికి నీరు సముద్రంలో కలుస్తోంది. వీటిలోని ప్రమాదకర రసాయనాలు, వ్యర్థాలతో సముద్ర తీరమంతా మేటవేసిది. తీరంలో అక్కడక్కడ చచ్చి పడిఉన్న చేపలు, ఎండ్రకాయలు కనిపించాయి. సాధారణంగా మగవాళ్లు వేటకు వెళ్లి చేపలు తెస్తే... ఆడవాళ్లు వాటిని అమ్మి వచ్చిన డబ్బుతో కుటుంబాలను పోషిస్తుంటారు. కానీ ఇప్పుడు వల వేసినా, బోటులో ఎంత లోపలకు పోయినా చేప దొరకడం లేదు. మరికొంతదూరం వెళ్లి వేట సాగిద్దామంటే వీరి వద్ద మరపడవలతో అది సాధ్యం కాదు. ఈ పరిస్థితుల్లో చాలా మంది మత్స్యకారులు తమ పడవలను తీరంలోనే వదిలిపెట్టేసి.. సమీప పరిశ్రమల్లో కూలీలుగా పని చేసుకొంటున్నారు. బువ్వపెట్టే పని పోవడంతో, ఊరిజనాల్లో 80శాతం కుటుంబాలు పస్తులు, అర్ధాకలిలో బాధపడుతున్నాయి. దొరికిననాడు పని చేసుకోవడం, లేనినాడు కాళ్లు కడుపులో పెట్టుకొని పడుకొంటున్న ఉదంతాలు చలింపజేస్తున్నాయి.

కాలుష్యాల వేట..

స్టీల్‌ప్లాంట్‌తోపాటు, అక్కడికి సమీపంలోని హిందూజా పవర్ ప్లాంట్, ఎన్టీపీసీల నుంచీ పెద్దఎత్తున కలుషిత నీరు సముద్రంలో కలుస్తోంది. ఈ వ్యర్థాలు గాలిలో కలిసిపోయి చేపల పాలేన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గ్రామంలో గడప గడపలో శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు కనిపించారు. సరైన తిండి లభించక.. వ్యాధి నిరోధకతని కోల్పోయిన చిన్న పిల్లలు ఏదో ఒక అనారోగ్యంతో బాధపడుతున్నారు. రసాయనాలు కలిసిన సముద్రంలో దొరికిన చేపలను తిని.. చాలామంది అనారోగ్యం పాలయ్యారు. ఖరీదైన వైద్యం చేయించుకొనే స్తోమత లేనివారికి నాటు వైద్యమే దిక్కయింది.



వేట సాగకపోవడంతో ఒడ్డునే బోట్లు

ఉద్యోగి భేష్

(మొదటి పేజీ తరువాయి)

సంఘం (పీఆర్‌సీ) అరియర్స్ చెల్లింపునకూ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ ఉద్యోగుల పదవీవిరమణ వయసును 60 ఏళ్లకు పెంచిందే తామని గుర్తుచేశారు. విద్యుత్, ఆర్టీసీ, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వయోపరిమితిని కూడా పెంచామన్నారు. ఉద్యోగులకు రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తూనే రిటైర్మెంట్ వయసును 60 ఏళ్లకు పెంచిన తాము.. వారి ప్రయోజనాలకు భంగం కలిగే చర్యలు ఎలా తీసుకుంటామని ప్రశ్నించారు. అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఎక్సైజ్ శాఖలో ఉద్యోగుల పదోన్నతులపై ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు, పాలనా యంత్రాంగం మధ్య సత్సంబంధాలు ఉండేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్ దోహదపడుతుందన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సమాచారం తెప్పించుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. బాగా పనిచేయాలని.. జవాబుదారీగా ఉండాలని చెబితే ఉద్యోగులను తొలగిస్తున్నట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల్లో ఒక శాతమే ఉన్న అవినీతిని నిరోధించడం ఏమంత కష్టం కాదన్నారు.

ఉద్యోగులందరికీ 60 ఏళ్లకే: అశోక్‌బాబు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ 2014 జూన్ 1 నుంచి 60 ఏళ్లకే రిటైర్మెంట్‌ను వర్తింపజేస్తామని సీఎం హామీ ఇచ్చారని అశోక్‌బాబు చెప్పారు. సీఎంతో సమావేశం అనంతరం సంఘాల నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. '9, 10 షెడ్యూళ్ల సంస్థలు, పబ్లిక్ సెక్టార్లలో ఉన్న ఉద్యోగులందరికీ రిటైర్మెంట్ వయసును 60 ఏళ్లకు పెంచాలని కోరాం. తప్పకుండా అమలు చేస్తామన్నారు. నిరుడు జూలై 1, ఈ ఏడాది జనవరి 1న ప్రకటించిన 2 డీఏ బకాయిలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. గురువారం కేబినెట్‌లో చర్చించి ఒక డీఏ బకాయిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పీఆర్‌సీ బకాయిలను తెలంగాణ నగదు రూపంలో ఇస్తోంది. ఏపీలో ఆర్థిక లోటు ఉన్నందున పెన్షనర్లకు నగదు, ఉద్యోగులకు జీపీఎఫ్‌గా ఇచ్చినా, గత పీఆర్‌సీకి సంబంధించి బకాయిలన్నీ వెంటనే ఇవ్వాలని కోరాం. ఐదేళ్లకోసారి వేయాల్సి ఉన్నందున ఈ ఏడాది జూలై 1 నుంచే కొత్త పీఆర్‌సీ అమలు చేయాలని కోరాం. ఉద్యోగుల పని తీరు ఆధారంగా రిటైర్మెంట్ అమలు చేస్తారన్న వార్తను ఆయన దృష్టికి తీసుకెళ్తే.. ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగుల్లో ఆందోళన, గందరగోళానికి దారి తీసిన వార్తలపై విచారణ జరపాలన్నాం. తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. హెల్త్ కార్డులకు ప్రభుత్వం రూ.130 కోట్లు విడుదల చేసింది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి 90 శాతానికి పైగా తగ్గిందని సీఎం చెప్పారు. డీఆర్‌డీఏలో పని చేస్తున్న 500 మందికి పింఛన్ ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని పరిశీలించాలని కోరాం. ఎక్సైజ్ శాఖలో ఏసీబీ కేసులను ఉపసంహరించకపోయినా, ఉద్యోగుల ప్రమోషన్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని అడిగాం' అని వివరించారు.

సబ్ కలెక్టర్ ప్రసవం

(మొదటి పేజీ తరువాయి)

ఉండి.. ధైర్యం చెప్పారు. చాపరాయి మరణాలతో వార్తల్లోకి వచ్చిన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి.. బుధవారం మగ శిశువు కేరింతలతో కొత్త ఉత్సాహం పొందింది. ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడానికి మామూలు మనుషులే వెనుకాడే పరిస్థితుల్లో.. మారుమూల గిరిజన ప్రాంతంలోని ఓ ఏరియా ఆస్పత్రిలో రాజమండ్రి సబ్ కలెక్టర్ విజయకృష్ణన్ పురుడు పోసుకొన్నారు. నిన్నటిదాకా గిరిజనుల ఆరోగ్యం, వైద్యం, చికిత్సల విషయమై ఆరాటపడిన రంపచోడవరం ఐటీడీఏ పీవో దినేశ్ కుమార్ ముఖంలో చాన్నాళ్లకు ఆనందం తొణికిసలాడింది. ఈ బిడ్డ వీరికి రెండో సంతానం. గిరిజన వైద్యం పట్ల బయట సమాజంలో నెలకొన్న అపనమ్మకం, భయాలను తొలగించడం కోసం వారు ఈ నిర్ణయం తీసుకొన్నారు. బాధ్యత అనేమాటకు నిజమైన నిదర్శనంగా నిలిచారు. మరో విశేషం ఏమిటంటే.. శస్త్ర చికిత్స చేయడానికి బయట నుంచి నిపుణులను సైతం పిలవలేదు. గిరిజన నేపథ్యం కలిగిన ఆస్పత్రిలోని సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ వీరబ్బాయి ఆపరేషన్ పూర్తిచేశారు.

వారి కోసమే..

"ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా.. గిరిజనులను ఆధునిక వైద్యం వైపు, ఆస్పత్రి చికిత్స వైపు మళ్లించడానికి ఎంతో ప్రయత్నించాను. కానీ, వారు ఎంతకీ నాటువైద్యంపైనే గురి పెట్టుకొని, ముందుకు రావడం లేదు. ఏ వైద్యం పట్ల అయితే వారికి నమ్మకం లేదో.. ఏ ఆస్పత్రికి రావడానికి వారు భయపడుతున్నారో అక్కడే నా భార్యకు ప్రసవం చేయించాలనుకొన్నాను. నేను ఈ మాట చెప్పగానే, ఆమె సంతోషంగా ఒప్పుకొంది. నిజానికి, రంపచోడవరం ఆస్పత్రిలో లేని సౌకర్యం లేదు. మాతాశిశవులను కంటికి రెప్పలా చూసుకొనే వైద్య సౌకర్యాలకు కొదవ లేదు. అదే విషయాన్ని నిరూపించాలని.. ఈ నిర్ణయం తీసుకొన్నాం" అని 'ఆంధ్రజ్యోతి'కి దినేశ్‌కుమార్ తెలిపారు. ఆదర్శంగా నిలిచిన విజయకృష్ణణ్, దినేశ్‌కుమార్‌లను ఆస్పత్రి వైద్యులు, పలువురు ఐఏఎస్‌లు అభినందించారు.

140 సీట్లు మావే!



(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం సహకరించడం లేదనడం సమంజసం కాదని చెప్పారు. మంత్రిగా 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన బుధవారం సచివాలయంలో 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి.. ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రి పదవి చేపడదామనుకున్నానని, కానీ ముందుగానే ఎమ్మెల్సీ, మంత్రి పదవులు దక్కాయని చెప్పారు. 'పోలవరం ప్రాజెక్టు ద్వారా 2018 నాటికి గ్రావిటీతో సాగునీటిని అందిస్తాం. 2019 నాటికి రాజధాని అమరావతి కోసం భూములిచ్చిన రైతుల ప్లాట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. అసెంబ్లీ, సచివాలయం, రాజ్‌భవన్, హైకోర్టు నిర్మాణాలు పూర్తి చేస్తాం. రాజధాని నగరంలో ఇంటింటి ప్రచారానికి.. టీడీపీ సర్కారు వేసిన రోడ్లపై నడుచుకుంటూ వెళ్లి ఎవరైనా ఓట్లు అడగాల్సిందే' అని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూ విశేషాలివీ..

ఇప్పటిదాకా తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాల్లో బిజీగా గడిపారు. ఇప్పుడు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖల మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించగలనని భావిస్తున్నారా?

ప్రజల్లో పాలనపై విశ్వాసం కలగాలన్న ఉద్దేశంతో మంత్రులందరికీ ముఖ్యమంత్రి భారీ లక్ష్యాలను నిర్దేశిస్తారు. వాటిని సాధించేందుకు కృషి చేస్తున్నాను. పంచాయతీరాజ్‌లో లక్ష కిలోమీటర్ల గ్రామీణ రహదారులున్నాయి. వాటిలో 22 వేల కి.మీ. రోడ్లు వేయాల్సి ఉంది. గత ఏడాది 10 వేల కి.మీ. పూర్తిచేశాం. ఈ ఏడాది ఆరు వేల కి.మీ., వచ్చే ఏడాది ఆరు వేల కి.మీ. పూర్తి చేస్తాం. 40 లక్షల వీధి దీపాలను ఎల్ఈడీ బల్బులతో మార్పిడి చేస్తాం. 5000 పైబడి జనాభా కలిగిన గ్రామాల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణం కోసం రూ.2700 కోట్లు ఖర్చు చేస్తాం. గ్రామంలోని ప్రతి కుటుంబం నెలకు రూ.10,000 సంపాదించేలా చేయడమే మా ప్రభుత్వ ధ్యేయం.

బాబు వస్తే జాబు వస్తుందని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ

బాబు వస్తే జాబులు పోతున్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి కదా!

రాష్ట్రంలో ఏయే ప్రాంతంలో ఎంతెంత పెట్టుబడులు.. ఎన్నెన్ని ఉద్యోగాలు వచ్చాయో చూపిస్తాను రమ్మనండి. అసలు శ్రీ సిటీకి ఎప్పుడైనా ప్రతిపక్ష నేతలు వెళ్లారా? ఫాక్స్‌కాన్ కంపెనీ 12 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చింది. సెల్‌కాన్ కంపెనీ మూడు వేల ఉద్యోగాలిచ్చింది. ప్రతిపక్షాలకు అనుమానం ఉంటే బస్ వేసి తిప్పుతా రమ్మనండి. రాష్ట్రంలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయో.. ఎవరెవరికి ఉద్యోగాలొచ్చాయో.. పేరు పేరునా ఇస్తాం. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురాల్లో కూడా ఐటీ కంపెనీలు వస్తున్నాయి.

రాయలసీమను నిర్లక్ష్యం చేస్తున్నారని కొన్ని సంఘాలు ఆరోపిస్తున్నాయి?

అవి సంఘాలు కాదు. వాటి వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు. చిత్తూరులో ఫాక్స్ కాన్ సహా.. ఎలక్ట్రానిక్ తయారీ రంగం పరిశ్రమ వృద్ధి చెందుతోంది. అనంతపురంలో 'కియ' కార్ల తయారీ యూనిట్ వస్తోంది. వీటన్నిటితో వేల ఉపాధి అవకాశాలు దక్కుతాయి. ఇంకా మరికొన్ని పరిశ్రమలూ రాబోతున్నాయి. ఈ జిల్లాలు రాయలసీమలో లేవా?

మాటను నిలబెట్టుకుంటారా?

కచ్చితంగా.. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఐటీ రంగంలో లక్ష, ఎలక్ట్రానిక్స్ రంగంలో రెండు లక్షల ఉద్యోగాలను రెండేళ్లలో కల్పిస్తాం. అమరావతిలో హెచ్‌సీఎల్ తన పరిశోధన, ఐటీ సర్వీసుల విభాగాలను నెలకొల్పుతోంది. ఈ సంస్థ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు చేపడితే 20 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. భారత్‌లో 10 సెల్‌ఫోన్ తయారీ సంస్థలు వస్తుంటే.. అందులో మూడు ఆంధ్రప్రదేశ్‌లో ప్లాంట్లు పెట్టాయి. ఒక్క రేణిగుంట క్లస్టర్‌లోనే పాతిక వేల ఉద్యోగాలు వచ్చాయి. చైనాకు చెందిన ఫాక్స్‌కాన్..చిత్తూరు శ్రీసిటీలో ప్లాంట్‌ను నెలకొల్పింది. ఇక్కడ 12 వేల మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పించారు. రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం నెలకొంది.

ఫైబర్‌నెట్ ఎందుకు ఆలస్యమవుతోంది?

ఫైబర్‌నెట్ పనులన్నీ అయిపోయాయి. లైన్లు వేసేశాం. ఐపీటీవీ బాక్సులు రావాల్సి ఉంది. ఈ నెల మధ్యలోనే లక్ష ఫైబర్‌నెట్ కనెక్షన్లు ఇస్తాం. తర్వాత నెలకు లక్ష చొప్పున కనెక్షన్లు ఇస్తాం.

విశాఖ ఐటీఐఆర్ ఏర్పాటులో కేంద్రం జాప్యం చేస్తోంది కదా?

ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్‌తో మాట్లాడా. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు.

నిరుద్యోగ భృతిపై ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు?

నిరుద్యోగ భృతి మాకు అత్యంత ప్రధానమైనది. ఈ వారంలోనే నివేదికను రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమర్పిస్తాం.

టీడీపీ-వైసీపీ మధ్య ఓట్ల తేడా 5 లక్షలేనని.. ఆ తేడా ఇప్పుడు కరిగిపోయిందని వైసీపీ అంటోంది. మీరేమంటారు?

ఏ లెక్క ప్రకారం ఐదు లక్షల తేడా అని చెబుతున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో నలభై వేల మెజారిటీతో గెలిచాం. వారికి గత ఎన్నికల్లో కేవలం కర్నూలు, కడపలోనే అత్యధికంగా సీట్లు వచ్చాయి.

మీ పార్టీ పరిస్థితి ఎలా ఉంది?

రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి - సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయ ఢంకా మోగిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న విశ్వాసం లేనందునే జగన్ కన్సల్టెంట్‌ను పెట్టుకున్నారు. వైసీపీని కన్సల్టెంట్ నడిపిస్తున్నారంటే.. దానర్థం జగన్‌పై పార్టీ నేతలకు నమ్మకం లేదనేగా?

పదే పదే వైసీపీ నేతలు మీపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు?

ముఖ్యమంత్రి కుమారులంతా జగన్‌లాగే అవినీతికి పాల్పడతారని వారు భావిస్తున్నారేమో! జగన్ సహా వైసీపీ నేతలు నాపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలని డిమాండ్ చేశాను. నాలుగు సార్లు బహిరంగ సవాల్‌కు పిలిచాను. వారు ముందుకు రాలేదు. నేను పుట్టకముందే.. తాత ఎన్టీఆర్ సీఎం.. ఇంటర్‌కు వచ్చిన సమయంలో నాన్న సీఎం.. నేను వ్యాపారం చేపట్టేసరికి నాన్న ప్రతిపక్ష నేత.. అప్పుడెప్పుడూ నా పేరు వార్తలకు ఎక్కలేదు. ఇప్పుడు మాత్రం ఆరోపణలు చేస్తున్నారు.

వైసీపీకి బలం ఎక్కువ కనిపిస్తోందని కేసీఆర్ అంటున్నారు...

ఆయన అభిప్రాయాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదు. మా గెలుపుపై మాకు సందేహం లేదు. ఈ క్షణంలో ఎన్నికలు జరిగినా మాకు 140 సీట్లు ఖాయంగా వస్తాయి.

బీజేపీ, జనసేన మద్దతు ఈసారీ ఉంటుందా?

ఈసారీ కలిసే ఉంటాం. ఇందులో అనుమానానికి తావు లేదు.

పార్టీలో మీకంటూ యువ వర్గం ఉందా?

పార్టీయే నా వర్గం. టీడీపీలో 35 మంది కొత్త ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇటీవల మహానాడు విజయవంతానికి యువ కార్యకర్తలు చాలా శ్రమించారు. వారిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకుంటాం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టికెట్లు దక్కుతాయి.

నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తారా?

తప్పకుండా.. మా కార్యక్రమాలే మమ్మల్ని గెలిపిస్తాయి. పొరపాటున వైసీపీ గెలిస్తే.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అడ్డుకుంటుంది.

శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా ప్రభావం ఉంటుందా?

ఉండదు. ఆయనకు ఒకసారి పార్టీ జిల్లా అధ్యక్షునిగా.. రెండుసార్లు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చాం. అయినా వెళ్లిపోతే ఏం చేస్తాం?

జూనియర్ ఎన్టీఆర్‌తో విభేదాలున్నాయా ?

లేవు. సత్సంబంధాలే ఉన్నాయి. ఎలాంటి సమస్యా లేదు.

మీ నాన్నగారితో పోల్చితే మీ బలం, బలహీనతలేమిటి?

నా బలం కష్టపడి పనిచేయడం. మా నాన్న మాదిరిగా ఎంతసేపైనా కష్టపడి పనిచేయగలుగుతున్నాను. ఆహారం విషయంలో మాత్రం పోటీపడలేకపోతున్నాను. ఆయన పనిలోనే కాదు.. ఆహార నియమాల్లోనూ కచ్చితంగా ఉంటారు. నేను స్వీట్లు చూస్తే ఆగలేకపోతున్నాను. తినేస్తున్నాను.

ఇసుక, మరికొన్ని విషయాలపై అధికార పార్టీ ఎమ్మెల్యేలపై ఆరోపణలు వినిపిస్తున్నాయి!

ఒకరిద్దరిపై ఆరోపణలు వచ్చినప్పుడు వారిని సీఎం పిలిపించి కరకుగానే మందలిస్తున్నారు. వారిపై కఠినంగానే వ్యవహరిస్తారు. అయితే.. వెంటనే చర్యలు తీసుకోలేం. విశాఖలో ఒక ఎమ్మెల్యేపై అభియోగాలు వచ్చాయి. వాటిలో వాస్తవాలు వెల్లడి కావలసి ఉంది. ఒకరిద్దరిపై ఆరోపణలు వస్తే మొత్తం ఎమ్మెల్యేలంతా తప్పు చేశారనడం సరికాదు.

ప్రత్యేక హోదా బదులు ప్యాకేజీ ఇచ్చినా నిధులు ఇవ్వడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది?

పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలకు సంబంధించి నిధులు మంజూరవుతున్నాయి. కాస్త ఆలస్యమైనా మిగిలిన శాఖల నిధులూ విడుదలవుతాయి. ప్రత్యేక ప్యాకేజీ కింద రూ.30,000 కోట్లు వస్తాయి.

మీ-సేవతో చుక్కల భూముల పరిష్కారం

● ఆధారాలతో దరఖాస్తు చేసుకోండి.. సీఎస్ దినేష్ సూచన

అమరావతి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): చుక్కల భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. దీనికోసం సంబంధిత వ్యక్తులు మీ సేవను వినియోగించుకుని సమస్యను పరిష్కరించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. చుక్కల భూములకు చెందిన యజమానులు తగు ఆధారాలతో ఫారం-3ను పూర్తిచేసి, ఆధారాలను జతచేసి మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. ఆ దరఖాస్తుపై జిల్లా స్థాయి కమిటీ విచారణ చేసి తగు న్యాయం చేస్తుంది. అనంతరం రెవెన్యూ రికార్డుల్లో కూడా మార్పులు చేసి.. చుక్కల స్థానంలో భూ యజమానుల పేర్లు నమోదు చేస్తారు. దీనికోసం దరఖాస్తు చేసుకునేందుకు మీసేవను ఉపయోగించుకోవాలని దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కాగా, పల్స్ సర్వేలో నమోదుకాని సుమారు 5.9 లక్షల మంది కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ తెలిపారు. సెప్టెంబరు 15 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ ఉంటుందన్నారు.

అమరావతిలో మరో రెండు.. అంతర్జాతీయ ఆరోగ్య విద్యా సంస్థలు

● పిచుకలపాలెంలో బీ ఆర్ శెట్టి.. నవులూరులో ఇండో-యూకే

తుళ్లూరు, ఆగస్టు 2: ఏపీ రాజధాని అమరావతికి మరో రెండు అంతర్జాతీయ ఆరోగ్య విద్యాసంస్థలు రానున్నాయి. దొండపాడు సమీపంలోని పిచుకలపాలెం రెవెన్యూ పరిధిలో ఉన్న వంద ఎకరాల విస్తీర్ణాన్ని బీ ఆర్ శెట్టి మెడికల్ సిటీ హెల్త్ కేర్ అండ్ రిసెర్చ్ సెంటర్‌కు సీఆర్‌డీఏ కేటాయించింది. ఈ మేరకు బుధవారం సీఆర్‌డీఏ భూ వ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, ఎకనామిక్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ నాగిరెడ్డి, బీ ఆర్ శెట్టి ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు, సీఆర్‌డీఏ సర్వే విభాగం అధికారులు పిచుకలపాలెం రెవెన్యూలోని భూములను పరిశీలించారు. వంద ఎకరాలను శెట్టి ఇనిస్టిట్యూట్‌కు కేటాయిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ నెల 10న సీఎం చంద్రబాబు దీనికి శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా నవులూరు రెవెన్యూలో కింగ్స్ కాలేజీ ఆఫ్ లండన్ ఇండో-యూకే హెల్త్ సంస్థకు తొలి విడతగా 50 ఎకరాలను కేటాయించటానికి సీఆర్‌డీఏ సిద్ధమైంది. ఈ నెల 16న హెల్త్ ఇనిస్టిట్యూట్‌కు సీఎం శంకుస్థాపన చేస్తారని సీఆర్‌డీఏ అధికారులు ప్రకటించారు.

లాంలోకి అగ్రి వర్సిటీ అధికారులు

అమరావతి, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి) : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ కీలక పాలనాధికారులు ఎట్టకేలకు లాంలోని ఫ్యాకల్టీ భవనంలో కొలువుతీరారు. వీసీ డాక్టర్ దామోదరనాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ సత్యనారాయణ, డీన్ డాక్టర్ రమేష్‌బాబు సహా అధికారులంతా బుధవారం వారివారి చాంబర్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, విధులు మొదలుపెట్టారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా విభాగాన్ని హైదరాబాద్ రాజేంద్రనగర్ నుంచి గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని ప్రైవేటు భవనంలోకి 2015 ఫిబ్రవరిలో మార్చారు. గుంటూరు సమీపంలోని లాంఫాంలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో, లాంలో ముందు ఫ్యాకల్టీ భవనాన్ని నిర్మించారు. శాశ్వత భవనాలు సిద్ధం కావాల్సి ఉంది. వాటిని నిర్మించడంలో జాప్యం చోటుచేసుకోవడంతో.. ఫ్యాకల్టీ భవనంలోకి పరిపాలన విభాగాన్ని తరలించారు.



రాజధానిలో 30 వేల కోట్లతో

గృహ వసతి నమూనాలను పరిశీలిస్తున్న సీఎం

మౌలికం!

● ఇప్పటికే రూ.22700 కోట్లు సమీకరణ

● 25వేల చదరపు అడుగుల్లో సీఎం నివాసం

● గృహాల విస్తీర్ణంపై సీఆర్డీయే ప్రతిపాదనలు

అమరావతి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో మౌలిక వసతులు.. ఇతర అభివృద్ధి పనుల కోసం రానున్న మూడేళ్లలో సుమారు రూ.30 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు సీఆర్డీయే అధికారులు సీఎం చంద్రబాబుకి తెలియజేశారు. వెలగపూడి సచివాలయంలోని సీఎం చాంబర్‌లో బుధవారం సీఆర్డీయే సమీక్ష సమావేశం జరిగింది. రాజధానిలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రూ.30 వేల కోట్లలో వివిధ ఆదాయ వనరులు, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు కలుపుకుని రూ.22,700కోట్లు ఇప్పటికే సమకూరాయని సీఆర్డీయే కమిషనర్ శ్రీధర్ సీఎంకి వివరించారు. ఇందులో హడ్కో ద్వారా రూ.7,500 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు రూ.3,800 కోట్లు, బహుళ సంస్థల ద్వారా రూ.3,200 కోట్లు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ రూపంలో రూ.2,500 కోట్లు, స్మార్ట్ సిటీ నిధులు రూ.100 కోట్లు, విట్, తదితర సంస్థలకు భూ కేటాయింపుల రూపేణా సమకూరిన రూ.400 కోట్లు ఉన్నాయని వివరించారు. ఇవి పోను మిగిలిన రూ.7,300 కోట్లను 7 మార్గాల్లో సమీకరించుకునేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు.

అమరావతిలోని పరిపాలన, న్యాయ నగరాల్లో ముఖ్యమంత్రి నుంచి 4వ తరగతి ఉద్యోగుల వరకు వివిధ క్యాటగిరీల వారికి కల్పించాల్సిన నివాస వసతి గురించి కూడా ఈ భేటీలో చర్చించారు. ముఖ్యమంత్రి అధికారిక నివాస భవనాన్ని 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని ప్రతిపాదించినట్లు సీఆర్డీయే అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయాధికారుల నివాసాలను కూడా సీఎం అధికార నివాస సముదాయంలో భాగంగా ఉంచాలని సీఎం సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కనీసం 8,550 చదరపు అడుగులు, డీజీపీకి 5 వేల నుంచి 8వేల చదరపు అడుగుల్లో నివాస సముదాయాలను నిర్మించాలని ప్రతిపాదించారు. మంత్రులకు 6వేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి 7,500, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులకు 5వేలు, అదనపు కార్యదర్శులకు 4వేల చదరపు అడుగుల్లో నివాసాలు నిర్మించాలని ప్రతిపాదించారు. శాసనసభ్యులకు అపార్ట్‌మెంట్ తరహాలో నిర్మించే బహుళ అంతస్థుల భవనాల్లో 3,500 చదరపు అడుగుల చొప్పున కేటాయిస్తారు. ఇతర అఖిల భారత సర్వీస్ అధికారులు, నాన్ కేడర్ శాఖాధిపతులకు 3,500 చదరపు అడుగుల చొప్పున, టైప్-1 గెజిటెడ్ అధికారులకు 1800, టైప్-2 గెజిటెడ్ అధికారులకు 1500, ఎన్జీవోలకు 1200, 4వ తరగతి ఉద్యోగులకు 800 చదరపు అడుగుల చొప్పున నివాసాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటిపై ఆయా వర్గాలతో సంప్రదించి, తుది నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు సీఆర్డీయేకు సూచించారు.

బెజవాడకు లైట్ మెట్రో భేష్: ఎడ్వర్డ్ డాట్సన్

విజయవాడ నగరానికి లైట్ మెట్రో రైల్ అన్ని విధాలుగా అనుకూలమని జర్మనీకి చెందిన కె.ఎఫ్.డబ్ల్యూ. సంస్థకు చెందిన ప్రజారవాణారంగ నిపుణుడు ఎడ్వర్డ్ డాట్సన్ అభిప్రాయపడ్డారు. 'విజయవాడలో మెట్రో రైలు అవసరాలు, అనుకూల, ప్రతికూలాంశాలపై రెండు వారాలుగా అధ్యయనం జరిపిన ఎడ్వర్డ్ బృందం ఇదే సమావేశంలో తమ అధ్యయన నివేదికను సమర్పించింది. నగరంలో లైట్ మెట్రో రైలు వ్యవస్థ ఏర్పాటుకు మొత్తం రూ.4,273 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. దీనికి సంబంధించిన ప్రధాన కారిడార్-1ను నిడమానూరు నుంచి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వరకు 13.27 కిలోమీటర్లు, 2వ కారిడార్‌ను పెనమలూరు నుంచి పీఎన్‌బీఎస్ వరకు 12.76 కిలోమీటర్ల మేర నిర్మించాలని ప్రతిపాదించారు.

ఆ మూడింటిపై అప్రమత్తం!

● మద్యం, భూములు, ఇసుకపై జాగ్రత్త

● తేడా వస్తే ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం

● గీత దాటితే కఠిన చర్యలు తప్పవు

● ఇంగ్లిష్ మీడియం తప్పనిసరి చేయొద్దు

● అధికారిక సమీక్షల్లో సీఎం ఆదేశం

అమరావతి. ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): "ఇసుక, మద్యం, భూముల అక్రమాలపై అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి. అప్పుడే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుంది. ప్రజలకు జవాబుదారీగా ఉంటేనే పాలకులు, అధికార యంత్రాంగానికి గౌరవం దక్కుతుంది. అవినీతికి పాల్పడితే వ్యవస్థలపై నమ్మకం పోతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తనను ప్రజలు అపార్థం చేసుకునే పరిస్థితి తీసుకురావొద్దని అధికార యంత్రాంగానికి స్పష్టం చేశారు. మద్యం, భూములు, ఇసుకపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో బుధవారం సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మద్యం బెల్టుషాపులను పూర్తిగా తొలగించి తీరాల్సిందేనని ఎక్సైజ్ అధికారులకు స్పష్టం చేశారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎన్ని బెల్టు షాపులను తొలగించారో చెప్పాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఇక... అధిక ధరలకు ఇసుక అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులకు సూచించారు. "చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచండి. పొరుగు రాష్ట్రాలకు ఇసుక తరలిపోకుండా అడ్డుకట్ట వేయాలి. కొత్త రీచ్‌లు అందుబాటులోకి తీసుకురావాలి. ప్రతినెలా జిల్లా స్థాయి కమిటీలు ఇసుక ధరలను సమీక్షించాలి" అని చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 294 ఇసుక రీచ్‌లను తెరిచినట్లు మైనింగ్ శాఖ కార్యదర్శి శ్రీధర్ వివరించారు. సచివాలయంలో బుధవారం ఆయన మైనింగ్ శాఖ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. జిల్లాల్లో ఇసుక రవాణా ధరలు నిర్ణయించి... ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం జరుపుతున్న ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాలను కూడా వివరించారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలని ఏకంగా 70 శాతం మంది కోరారని.. దీనిపై మైనింగ్ శాఖ, జిల్లా యంత్రాంగం పూర్తిగా దృష్టి సారించాలని సూచించారు. పెన్షన్ల పంపిణీలో 97 శాతం సంతృప్తి వచ్చిందన్నారు. దీనిని 100 శాతానికి తీసుకువెళ్లాలని అన్నారు. విశాఖ పట్టాల పంపిణీపై 98% సంతృప్తి వ్యక్తమైందన్నారు. కేవలం ఒక శాతమే అవినీతిపై ఫిర్యాదు చేశారన్నారు.

త్వరత్వరగా గృహ నిర్మాణాలు...


పట్టణ పేదలకోసం చేపట్టిన ఎన్టీఆర్ నగర్-ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గృహ సముదాయాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలతో వీటి పనులు జరగాలని... 15 రోజులకోసారి డ్రోన్ కెమెరాల ద్వారా ప్రగతిని సమీక్షించాలని సూచించారు. లబ్ధిదారుల తుది జాబితాను సత్వరం రూపొందించి... ఇప్పటికే ఎంపిక చేసిన వారికి గృహ మంజూరు పత్రాలను అందించాలన్నారు. వెలగపూడిలోని తమ కార్యాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కర్నూలు జిల్లా నంద్యాలలో ఎన్టీఆర్ నగర్‌ను నిర్మిస్తున్న షాపూర్జీ పల్లోంజీ సంస్థ ప్రతినిధులు ప్రతి వారం తనకు ప్రగతి నివేదికను అందజేయాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రకాశం జిల్లాలోని దొనకొండలో నిర్మిస్తున్న కన్‌స్ట్రక్షన్ సిటీతో నిర్మాణరంగానికి అవసరమైన సకల సామగ్రి అందుబాటులోకి వస్తుందని సీఎం తెలిపారు. అది పూర్తయితే రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగానికి మరింత ఊతం లభిస్తుందన్నారు. ప్రభుత్వ గృహనిర్మాణ పథకాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూసేందుకు నియమించిన ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ తనకు వారం వారం నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 1,92,870 మంది చిన్నారులు చదువుతున్న అంగన్‌వాడీ ప్రీ స్కూళ్లలో అత్యుత్తమ బోధన జరిగేందుకు అవసరమైన అత్యాధునిక వసతులను కల్పించాలని చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినప్పటికీ...అందులోనే చదవాల్సిందిగా విద్యార్థులపై ఒత్తిడి తేవద్దని చంద్రబాబు సూచించారు.

వీధి కుక్కలను నియంత్రించండి..

రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో 45 రోజుల్లోగా వీధి కుక్కలు, పందుల నియంత్రణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పందుల పెంపకంపై ఆధారపడిన సుమారు 4,752 కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు సూచించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో 'హ్యాపీ సండే' పేరిట నెలలో కనీసం ఒక ఆదివారం ప్రజలు ఆహ్లాదంగా గడిపేలా చూడాలని సీఎం సూచించారు.

రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం

సీఎంపై ట్వీట్‌లో సినీ హీరో అల్లు శిరీష్ ప్రశంస



అమరావతి: ఉద్దానం కిడ్నీ బాధితుల విషయంలో సీఎం చంద్రబాబు - సినీ హీరో అల్లు శిరీష్‌ల మధ్య ఆసక్తికర ట్వీట్లు నడిచాయి. ఉద్దానం బాధితుల విషయంలో పవన్ కల్యాణ్ కృషిని ప్రశంసిస్తూ సీఎం చంద్రబాబు రెండ్రోజుల క్రితం ట్వీట్ చేశారు. దానిపై అల్లు శిరీష్ బుధవారం స్పందిస్తూ... రాజకీయాలకు అతీతంగా నాయకులు ప్రజాసంక్షేమం కోసం పనిచేయడం చూస్తుంటే బాగుందంటూ ట్వీట్ చేశారు. ప్రజలే ప్రథమం అన్నది తమ విధానమని, ప్రజలకు సేవ చేసే పనిని కొనసాగిస్తామని సీఎం చంద్రబాబు ప్రతిస్పందించారు. తన ట్వీట్‌కు స్పందించడంపై సీఎంకు శిరీష్ కృతజ్ఞతలు తెలిపారు.

అన్న ప్రసంగం.. అఖిల ఉద్వేగం



నంద్యాల, ఆగస్టు 2: నంద్యాల ఉప ఎన్నికకు టీడీపీ తరఫున భూమా బ్రహ్మానందరెడ్డి బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఓ సందర్భంలో ఆయన చెల్లెలు, మంత్రి అఖిలప్రియ భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు. 'భూమా నాగిరెడ్డి చనిపోయాక భూమా కుటుంబం పని అయిపోయిందని మాట్లాడిన వారందరికీ ఒక మాట చెప్పాలనుకుంటున్నా. నాన్న శేఖర్‌రెడ్డి చనిపోతే ఇదే స్థానంలో బాబాయ్ ఉన్నారు. బాబాయ్ రాజకీయాల్లోకి వచ్చాక నంద్యాల, ఆళ్లగడ్డ ప్రజలంతా ఎంత ధీమాగా ఉన్నారో అందరికీ తెలుసు. శేఖర్‌రెడ్డికి నేను కుమారుడినే. కానీ నేను పెరిగింది నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి చేతుల్లో. ప్రపంచంలో బాబాయ్, పిన్ని కంటే నాకు ఏవరూ ఎక్కువ కాదు. వారి ఆశయాలు నెరవేరుస్తా.' అని బ్రహ్మానంద రెడ్డి గద్గద స్వరంతో అనగానే జనంలో ఉద్విగ్న వాతావరణం నెలకొంది. పక్కనే ఉన్న చెల్లెలు భూమా అఖిలప్రియ ఉద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు.

ఒక్క షాట్.. ఎన్నో లక్ష్యాలు

● హత్యాయత్నంతో నియోజకవర్గంలో సానుభూతి

● 2019లో ఎమ్మెల్యేగా గెలిచేందుకు సానుకూలం

● వ్యాపార భాగస్వాములతో మనీడీల్ సెటిల్‌మెంట్

● హత్యాయత్నానికి రూ.50లక్షల సుపారీ

● విక్రమ్‌గౌడ్ కాల్పుల కేసులో ఎన్నో మలుపులు

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): "నన్ను చంపాలి.. ఓ కుర్రాడు టెన్త్ ఫెయిలై ఇంటికి వస్తే అందరూ వాడిని తిడతారు. కానీ దారిలో వాడు ఏ నూతిలోనే పడితే.. జనం వాడిని బయటకు తీస్తే వాడిపై సానుభూతి ఉంటుంది. నాకూ అదే సానుభూతి కావాలి. అందుకే.. నాపై హత్యాప్రయత్నం జరగాలి. కానీ నేను బతకాలి".. ఓ సినిమాలో సీఎం పదవి కోసం ప్రతిపక్షనేత వేసిన స్కెచ్ ఇది! ఇటీవల కాల్పులు కేసులో గాయపడిన ముల్లా విక్రమ్‌గౌడ్ (35) అచ్చంగా ఇలాంటి పథకమే వేశాడు! ఒక్కగన్ షాట్‌తో వెల్లువెత్తే సానుభూతి అస్త్రంతో ఎన్నోరకాలుగా లబ్ధిపొందవచ్చునని ప్రణాళిక వేశాడు. తనపై హత్యాయత్నం జరిగితే.. 2019 సాధారణ ఎన్నికల్లో గోషామహల్ నియోజక వర్గం నుంచి పక్కాగా గెలుస్తానని, వ్యాపార భాగస్వాములతో ఉన్న వ్యాపార లావాదేవీలనూ సెటిల్ చేసుకోవచ్చునని భావించాడు. అలాగే కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచీ సానుభూతి.. తుపాకీ లైసెన్స్ వస్తుందని కలలుకన్నాడు. అందుకే.. తొమ్మిది సభ్యుల ముఠాతో బేరం కుదుర్చుకున్నాడు. "మా ఇంటికిరండి.. తుపాకీతో నన్ను కాల్చిపోండి. నా రెండు భుజాలపై గాయాలు మాత్రమే కావాలి. ఎటువంటి ప్రాణహాని జరగకూడదు అని వారికి గట్టిగా చెప్పాడు. ఒక దశలో వారు వెనుకంజ వేస్తే.. పోలీసులకు తెలిస్తే ఏమవుతుంది? నాపై కాల్పులు జరపమని నేనే చెబితే వాళ్లేం చేస్తారు? అని చెప్పి వారిని దారికి తెచ్చుకున్నాడు. తన హత్యాయత్నం డ్రామాకు యాభై లక్షలతో డీల్ కుదుర్చుకున్నాడు. అడ్వాన్స్‌గా ఐదు లక్షలు ఇచ్చేశాడు. ఈ విధంగా కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ముకేశ్‌గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్ ఆడిన హత్యాయత్నం ఒట్టి డ్రామా అని తేలిపోయింది. గత శుక్రవారం ఫిలింనగర్‌లోని సొంతింట్లో విక్రమ్‌గౌడ్‌పై కాల్పుల ఘటనకు సంబంధించి ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విక్రమ్‌గౌడ్ సహా ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.



బుధవారం సాయంత్రం బషీర్‌బాగ్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో వెస్ట్‌జోన్ డీసీపీ ఏ.వెంకటేశ్వర్‌రావు, టాస్క్‌ఫోర్స్ డీసీపీ బి.లింబారెడ్డిలతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పోలీసు కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. నిరుడు గ్రేటర్ ఎన్నికల్లో విక్రమ్‌గౌడ్ కాంగ్రెస్ తరఫున జాంబాగ్ డివిజన్ నుంచి పోటీ చేసి ఓడిపోయాడు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గోషామహల్ నుంచీ ఓడిపోతే రాజకీయ జీవితం సమాధి అవుతుందని భావించి 'అతడు' సినిమాలో షయాజీషిండే స్థాయిలో ఇలా హత్యాయత్నం డ్రామాకు స్కెచ్ గీశాడు. ఇందుకు ఫిలింనగర్‌లోని తన కార్యాలయంలో పనిచేసే పొద్దుటూరు నివాసి ప్రసాద్‌కు గత ఏప్రిల్‌లో స్వీయ మర్డర్ ఎటెంప్ట్ ప్లాన్ వివరించాడు. అతడి ద్వారా పులివెందులకు చెందిన గోవిందర్‌రెడ్డి పరిచయమయ్యాడు. రూ.50లక్షల డీల్‌లో భాగంగా విక్రమ్ అడ్వాన్ కింద రూ.5లక్షలు గోవింద్‌రెడ్డికి ఇచ్చాడు. రంగంలోకి దిగిన గోవింద్‌రెడ్డి తనకు పరిచయం వున్న ఎస్.నందకుమార్‌ను కలిసి హత్యాయత్నం ప్లాన్ గురించి వివరించాడు. అతడికి అడ్వాన్స్ కింద రూ.3.5 లక్షలు ఇచ్చాడు. అనంతపురం జిల్లా కదిరికి చెందిన షేక్ అహ్మద్‌ను నందకుమార్ కలసి తుపాకీ కావాలని కోరాడు. చికెన్ వ్యాపారం చేసే అహ్మద్.. మధ్యప్రదేశ్ ఇండోర్‌లో ఉంటున్న స్నేహితుడు రయీస్‌ఖాన్‌తో మాట్లాడి రూ.30వేలకు పిస్టల్ ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. హత్యాయత్నం ప్రణాళికను జూన్‌లోనే అమలు చేయాల్సి వున్నా నందకుమార్, గోవింద్‌రెడ్డిలకు ఏ మూలనో వున్న భయంతో వాయిదా వేస్తూ వచ్చారు. జులై 21న విక్రమ్‌గౌడ్ ఇంట్లో నందకుమార్, బాబూజాన్ సమావేశమయ్యారు. ఆ తర్వాత పక్కా ప్రణాళికతో దాడికి సిద్ధమయ్యారు. ఇండోర్ నుంచి రయీస్‌ఖాన్‌ను రప్పించటం.. కాల్పులు డ్రామా అన్నీ శరవేగంగా జరిగిపోయాయి. పోలీసులు ఫోన్‌నంబర్ల ఆధారంగా సుపారీముఠా పనిగా గుర్తించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విక్రంగౌడ్ కూడా స్వీయసుపారీకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు అంగీకరించటంతో వాస్తవాలు వెలుగుచూశాయి. ఈ కేసులో 9 మంది ప్రమేయం ఉన్నట్లు నిర్ధారించినట్లు సీపీ మహేందర్‌రెడ్డి చెప్పారు. వారిలో విక్రంగౌడ్, ఎస్.నందకుమార్(35), షేక్ అహ్మద్(30), రయీస్ ఖాన్(32), కె.బాబుజాన్(35), ఎ.గోవింద్‌రెడ్డి(20)లను అరెస్ట్ చేశారు.

టీడీపీకి శిల్పా చక్రపాణి గుడ్‌బై

● శ్రీశైలం టికెట్ ఇవ్వనన్నారు.. నేడు వైసీపీలోకి: చక్రపాణి

కర్నూలు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణి రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం నంద్యాలలో చక్రపాణి రెడ్డి, తన సోదరుడు శిల్పా మోహన్ రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. టీడీపీలో తమకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని చక్రపాణి ఆరోపించారు. ఇటీవల నంద్యాలకు సీఎం చంద్రబాబు వస్తే కనీసం తనకు ఆహ్వానం లేదని, టీడీపీ తనను తీవ్రంగా అవమానించిందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీశైలం టికెట్ అడిగితే హామీ ఇవ్వకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో టీడీపీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. రాజీనామా పత్రాన్ని టీడీపీ కార్యాలయానికి ఫ్యాక్స్ ద్వారా పంపినట్లు వివరించారు. అనంతరం శిల్పా సోదరులు జగన్‌ను కలిసేందుకు హైదరాబాద్ వెళ్లారు. గురువారం నంద్యాలలో జరిగే బహిరంగ సభలో జగన్ సమక్షంలో చక్రపాణి రెడ్డి వైసీపీలో చేరనున్నారు.

రెండుసార్లు ఎమ్మెల్సీ ఇచ్చాం!

● టీడీపీ జిల్లా అధ్యక్షుడిని చేశాం.. ఇంతకన్నా ఏం గుర్తింపు కావాలి

● శిల్పా చక్రపాణిపై కేఈ ధ్వజం

కర్నూలు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): టీడీపీలో గుర్తింపు లేకే వైసీపీలోకి వెళ్తున్నానని ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొనడం హాస్యాస్పదమని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం కర్నూలు జిల్లా నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చక్రపాణి రెడ్డిని పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. పార్టీలో ఇంతకన్నా గౌరవం మరేం కావాలని ప్రశ్నించారు.

'చక్రపాణి రెడ్డి శ్రీశైలం టికెట్ కావాలని అడుగుతున్నారు. ఎవరికి ఏ పదవి ఇవ్వాలో 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబుకు బాగా తెలుసు. పార్టీలో ఉండి పదవులు అనుభవించి.. పార్టీని వీడే సమయంలో ఆరోపణలు చేయడం నీచ రాజకీయం.' అని విమర్శించారు. అబద్ధాలతో ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు అడిగేందుకు జగన్ వస్తున్నాడని, ఆయన మాటలను నమ్మొద్దని కేఈ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నంద్యాల అభివృద్ధి కోసం రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అన్నారు. నంద్యాలలో టీడీపీ గెలుపును అడ్డుకోవడం ఎవరి వల్లా కాదన్నారు.

చైనా ఎలుకలు.. అమెరికాలో బోన్‌లెస్ చికెన్!

అమెరికాలో ఏటా 4.53 లక్షల కిలోలు విక్రయం!



వాషింగ్టన్, ఆగస్టు 2: కప్ప, ఎలుక, పాము.. మాంసమేదైనా చైనీయుల్లో చాలామంది లొట్టలేసుకుంటూ తినేస్తారు. అమెరికన్లూ అలాగే తింటారనుకున్నారో ఏమో... కంటెయినర్ల కొద్దీ ఎలుక మాంసాన్ని అగ్రరాజ్యానికి ఎగుమతి చేస్తున్నారు. ఆ మాంసాన్ని అమెరికా కంపెనీలు ప్రాసెస్ చేసి.. 'బోన్‌లెస్ చికెన్ వింగ్స్' పేరుతో రెస్టారెంట్లకు విక్రయిస్తున్నాయి. అవి వాటిని అదే పేరుతో వినియోగదారులకు వండి వడ్డిస్తున్నాయి. శాన్‌ఫ్రాన్సిస్కో పోర్టులోకి వచ్చిన ఓ కంటెయినర్‌ను అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌డీఏ) పరిశీలించగా దిగ్భ్రాంతికరమైన ఈ విషయం బయటపడింది. ఏటా అక్షరాలా నాలుగున్నర లక్షల కిలోల ఎలుక మాంసాన్ని విక్రయిస్తున్నారని ఎఫ్‌డీఏ ఆందోళన వ్యక్తం చేసింది. ఎక్కడ పడితే అక్కడ 'బోన్‌లెస్ చికెన్ వింగ్స్' వంటకాలను తినవద్దని ఎఫ్‌డీఏ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.


భూగోళాన్ని కాపాడతారా?

నాసా 'ప్లానెటరీ ప్రొటెక్షన్ ఆఫీసర్' మీరే కావచ్చు

వాషింగ్టన్, ఆగస్టు 2: హాలీవుడ్ సైంటిఫిక్ ఫిక్షన్ సినిమాల్లో హీరోలాగా భూగోళాన్ని, మానవాళిని గ్రహాంతరవాసుల నుంచి రక్షించాలనే కోరిక.. అందుకు తగిన విస్తృతమైన ఇంజనీరింగ్ అనుభవం, కాళ్లకు చక్రాలు కట్టుకుని ప్రయాణాలు చేసే ఓపిక మీకున్నాయా? అయితే.. నాసా ప్రకటించిన 'ప్లానెటరీ ప్రొటెక్షన్ ఆఫీసర్' ఉద్యోగానికి మీరే అర్హులు. ఆ ఉద్యోగం కావాలంటే ఆగస్టు 14లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైతే.. ఏడాదికి రూ.80 లక్షల నుంచి రూ.1.20 కోట్ల దాకా జీతం ఇస్తారు. చేయాల్సిన పనేంటయ్యా అంటే.. గ్రహాంతరవాసుల దాడి నుంచి భూమిని కాపాడటమే. ఇందుకు సంబంధించి.. 'సేఫ్టీ మిషన్ అస్యూరెన్స్' అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వాలి.

సూర్యుడి మధ్య భాగానికి స్పీడెక్కువ!

- ఉపరితలం కంటే నాలుగు రెట్లు వేగంగా భ్రమణం



లాస్‌ఏంజెలిస్, ఆగస్టు 2: సూర్యుడి ఉపరితలం కంటేనూ మధ్యభాగం నాలుగు రెట్లు వేగంగా భ్రమణం చెందుతుందని శాస్త్రవేత్తలు తేల్చారు. ఇప్పటి వరకు సూర్యుడి ఉపరితలం, మధ్యభాగం రెండూ ఒకే వేగంతో భ్రమించేవని నమ్ముతూ వచ్చామని, అయితే, తాజా విషయం అంతా ఆశ్చర్యంగా ఉందని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకులు తెలిపారు. దీంతో సూర్యుడు ఎలా ఏర్పడ్డాడో తెలుసుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడు ఏర్పడిన తర్వాత ఉపరితల వేగం తగ్గి ఉండవచ్చని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఆ కారణంగానే సూర్యుడిపై మచ్చల(సన్‌స్పాట్)పైనా ప్రభావం పడి ఉండొచ్చన్నారు. సన్‌స్పాట్ చాలా పెద్దదిగా ఉంటుందని, ఒక్కోటి భూమి కంటే ఎక్కువ వ్యాసం కలిగి ఉంటుందన్నారు.

కర్ణాటక మంత్రిపై ఐటీ దాడులు

గుజరాత్ ఎమ్మెల్యేలున్న రిసార్టులో సోదాలు

- 39 చోట్ల దాడులు... రూ.12 కోట్లు స్వాధీనం
- రాజ్యసభ సీటుకోసం ఇంతగా దిగజారాలా?
- భగ్గుమన్న కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్



కర్ణాటక విద్యుత్ మంత్రి ఇంటిపై ఐటీ దాడుల్లో పట్టుబడిన నగదు

బెంగళూరు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్యాంప్ వేసిన కర్ణాటక విద్యుత్ మంత్రి డి.కె.శివకుమార్ రిసార్టు మీద ఆదాయ పన్ను శాఖ బుధవారం దాడులు జరిపింది. బెంగళూరు శివారులోని ఈ రిసార్టుతో పాటు బెంగూరు, ఢిల్లీ, మైసూరు సహా మొత్తం 39 చోట్ల ఆయన, బంధు మిత్రుల నివాసాల్లో సోదాలు జరిపి, దాదాపు రూ.12 కోట్ల నగదును, మూడు సూట్ కేసుల్లో రూ.వందల కోట్ల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 120 మంది ఐటీ అధికారులు దాడుల్లో పాల్గొంచుకున్నారు. దాడులు చేసిన సమయంలో రిసార్టులో గుజరాత్‌కు చెందిన 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల తరుణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీజేపీలోకి ఫిరాయిస్తుండటంతో వారందర్నీ తీసుకొచ్చి పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో క్యాంపు నిర్వహిస్తున్నారు. మంత్రి శివకుమార్ క్యాంపు వ్యవహారాలు చూస్తున్నారు. ఐటీ దాడులపై కాంగ్రెస్ భగ్గుమంది. ఇది అధికార దుర్వినియోగమేనని వ్యాఖ్యానించింది. ఒక్క రాజ్యసభ సీటుకు అధికార పక్షం ఇంత ఘోరంగా దిగజారుతుందని ఊహించలేదని గుజరాత్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ముఖ్యనేత అహ్మద్ పటేల్ వ్యాఖ్యానించారు. రిసార్ట్‌లో మంత్రి కార్యాలయానికి మాత్రమే వెళ్లామని, ఎమ్మెల్యేలు బస చేసిన గదుల వైపు వెళ్లలేదని ఐటీ అధికారులు వివరణ ఇచ్చారు. కేవలం మంత్రిని తీసుకొని నగరంలోని ఆయన ఇంటికి వెళ్లామని తెలిపారు. ఢిల్లీ, బెంగళూరు, హసన్‌లలోని ఇళ్లలో దొరికిన నోట్లను లెక్కించేందుకు ఏకంగా కౌంటింగ్ మెషీన్లను తీసుకువచ్చారు. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున డబ్బులు ఇచ్చిందన్న ఆరోపణల మీద కూడా ఐటీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఒక రాజకీయ నాయకుడి ఇళ్ల మీద జరిపిన ఐటీ దాడుల్లో లభించిన డైరీ ఆధారంగా తాజా దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. గుజరాత్ ఎమ్మెల్యేలను భయపెట్టేందుకే బీజేపీ ఐటీ దాడులు జరిపించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఐటీ అధికారులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మకాం వేసిన భవనం దగ్గరకు వచ్చినట్లుగా రుజువులు చూపిస్తూ ఆ పార్టీ వీడియో క్లిప్పింగ్‌ను విడుదల చేసింది. మంత్రి ఇంటిపై ఐటీ దాడుల సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శివకుమార్ ఆస్తులపై ఈడీ కూడా రంగంలోకి దిగనున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేవెగౌడ, స్టాలిన్ కూడా తప్పుబట్టారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఐటీ శాఖను అడ్డం పెట్టుకొని కుట్ర చేస్తున్నారని కర్ణాటక సీఎం సిద్దరామయ్య ట్వీట్ చేశారు.

లోక్‌సభలో వాకౌట్

కర్ణాటక మంత్రి ఇంటిపై ఐటీ దాడుల మీద కాంగ్రెస్ భగ్గుమంది. పార్లమెంటు ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. రాజ్యసభ నాలుగు సార్లు వాయిదా పడగా... లోకసభ నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది. తమ నేతలను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రభుత్వం సీబీఐ, ఈడీ, ఐటీ విభాగాలను వాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎన్నికలకు, ఐటీ దాడులకు సంబంధం లేదని ఉభయ సభల్లోనూ మాట్లాడిన జైట్లీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బస చేసిన రిసార్ట్‌లో ఎలాంటి తనిఖీలు జరగలేదని, రిసార్ట్‌లో ఉన్న మంత్రిని ప్రశ్నించడానికి తీసుకువెళ్లారని తెలిపారు. అయినా.. ప్రతిపక్షం ఆందోళన కొనసాగించింది. గుజరాత్‌లో బీజేపీ ఎమ్మెల్యేకు రూ.15 కోట్ల చొప్పున ఆఫర్ చేస్తోందని, ముందు అక్కడ దాడులు జరపాలని కాంగ్రెస్ సభ్యులు గులాంనబీ ఆజాద్, ఆనంద్ శర్మ డిమాండ్ చేశారు.

పాపం.. చనుబాలు చాలక!

- భారత్‌లో ఏటా లక్ష మంది శిశువుల మృతి
- యునిసెఫ్, డబ్ల్యూహెచ్‌వో నివేదిక వెల్లడి



ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 2: తల్లి పాలు అమృత తుల్యం.. పోషకాహారం.. తొలి వ్యాక్సిన్! శిశువులకు వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చి.. కాచి కాపాడేది స్తన్యమే. కానీ, చనుబాలు సరిపోక భారత్‌లో ఏటా లక్ష మంది పిల్లలు వివిధ వ్యాధుల బారినపడి చనిపోతున్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక తాజా నివేదిక వెల్లడించింది. ఈ మరణాలు భారత ఆర్థిక రంగంపై రూ.9వేల కోట్ల మేర ప్రభావం చూపుతున్నాయట. యునిసెఫ్, డబ్ల్యూహెచ్‌వోలు గ్లోబల్ బ్రెస్ట్‌ఫీడింగ్ కలెక్టివ్‌తో కలిసి ఈ నివేదిక రూపొందించాయి. శిశువులకు త్వరగా ఆవు, గేదె పాలు పట్టడం ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని నెదర్లాండ్స్‌కు చెందిన ఒక అధ్యయన సంస్థ తేల్చింది.

స్మార్ట్ అండర్‌వేర్‌తో నడుమునొప్పి దూరం



వాషింగ్టన్, ఆగస్టు 2: నడుమునొప్పి నుంచి ఉపశమనం కలిగించేందుకు అమెరికాలోని వాండర్‌బిల్ట్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు స్మార్ట్ అండర్‌వేర్‌ను రూపొందించారు. నైలాన్ కాన్వాస్, లైక్రా, పాలిస్టర్‌తో తయారైన ఈ అండర్‌వేర్.. ధృడమైన పట్టీలతో వెనుక భాగంలో ఛాతిని, తొడలను కలిపి ఉంచుతుంది. దీన్ని ధరించి బరువుల్ని ఎత్తినపుడు 15-45 శాతం నొప్పిని తగ్గిస్తుందట.

గర్ల్ ఫ్రెండ్ శవాన్ని ఫ్రిజ్‌లో దాచాడు!

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఓ వ్యక్తి తన గర్ల్ ఫ్రెండ్ శవాన్ని ఫ్రిజ్‌లో దాచాడు. మరో మహిళతో కులాసాగా గడుపుతున్నాడు. గర్ల్ ఫ్రెండ్ క్రెడిట్ కార్డులను ఈ మహిళను చూపించి వాడుకుంటున్నాడు. శవాన్ని దాచిన ఫ్రిజ్‌ను ఉంచాల్సిందిగా ఓ స్నేహితుడికి ఇవ్వడంతో ఈ దారుణం బయటపడింది. ఫ్రిజ్‌లోంచి దుర్వాసన వస్తుండటంతో అతడు పగులగొట్టి చూసి భయభ్రాంతులకు గురయ్యాడు. అమెరికాలోని ఒహైయో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

రైల్లో సినిమాలు, టీవీ షోలు: కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ప్రయాణికుల స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లలో కోరుకున్న సినిమాలు, టీవీ షోలు, వినోద కార్యక్రమాలను లైవ్, ఆఫ్‌లైన్‌లో చూసేందుకు రైల్వే శాఖ ఏర్పాట్లు చేస్తోంది. దేశంలోని 1300 శతాబ్ది, రాజధాని, దురంతో రైళ్లలో తొలి దశలో 'కంటెంట్ ఆన్ డిమాండ్' పాలసీ కింద ఈ సౌకర్యాన్ని కల్పించబోతోంది. ఈ విషయాన్ని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజెన్ గోహైన్ బుధవారం లోక్‌సభకు లిఖితపూర్వకంగా తెలియజేశారు.

రేప్ తర్వాతి రోజు షూటింగ్‌కు ఎలా వెళ్లింది?

- సినీ నటి భావన కేసులో కేరళ ఎమ్మెల్యే ప్రశ్న

తిరువనంతపురం, ఆగస్టు 2: 'పోలీసులు కోర్టులో చెప్పినట్లు ఆ నటిపై దారుణంగా అత్యాచారం జరిగి ఉంటే తర్వాత రోజు నటించడానికి ఎలా వెళ్లింది' అని కేరళ ఎమ్మెల్యే పీసీ జార్జి ప్రశ్నించారు. మలయాళ సినీ నటి భావనపై అత్యాచారం కేసులో నటుడు దిలీప్‌ను వెనకేసుకొస్తున్న జార్జి బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై సినీ రంగ మహిళల సంఘం తీవ్రంగా స్పందించింది. ఆయనపై చర్య తీసుకోవాలని కేరళ స్పీకర్‌ను కోరాయి.

16 ఏళ్ల కుర్రాడికి ఉద్యోగం అబద్ధం

- రికార్డులేవీ లేవన్న గూగుల్

చండీగఢ్, ఆగస్టు 2: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న హర్షిత్ శర్మ(16) అనే కుర్రాడికి గూగుల్ ఉద్యోగం అంటూ చండీగఢ్ అధికారులు చేసిన ప్రకటన అబద్ధం అని తేలిపోయింది! దీనికి సంబంధించిన రికార్డులేవీ తమ వద్ద లేవని గూగుల్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. దీంతో ఈ వ్యవహారంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. చండీగఢ్‌లోని 'గవర్నమెంట్ మోడల్ సీనియర్ సెకండరీ స్కూల్'లో చదువుతున్న హర్షిత్‌కు గూగుల్ ఉద్యోగం వచ్చిందంటూ విద్యా శాఖ అధికారులు చేసిన ప్రకటన తన దృష్టికి రాలేదని విద్యా శాఖ కార్యదర్శి తెలిపారు. ఉద్యోగం వచ్చినట్టుగా హర్షిత్ తనకు ఎలాంటి పత్రాన్నీ చూపలేదని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. హర్షిత్‌ను సంప్రదించేందుకు మీడియా ప్రయత్నించగా అతడు, అతడి తల్లిదండ్రులు అందుబాటులోకి రాలేదు. హర్షిత్ తాత మాత్రం మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో ఉద్యోగం వచ్చిందంటూ హర్షిత్ ఫోన్‌కు మెసేజ్ వచ్చిందని.. ఆ నంబర్‌కి తిరిగి ఫోన్ చేస్తే 'నాట్ రీచబుల్' వచ్చిందన్నారు. తమ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేందుకు ఎవరో కావాలనే ఇలా చేశారన్నారు. ఈ విషయం తెలియక హర్షిత్ స్కూల్లో తన స్నేహితులకు, టీచర్లకు చెప్పడంతో ఆ వార్త అలా వ్యాప్తి చెందిందని హర్షిత్ మేనమామ పేర్కొన్నారు.

డోక్లాం నుంచి తగ్గేది లేదు

- 400 మంది జవాన్లు అక్కడే: భారత్
- 40 మందే మిగిలారన్న చైనా
- దుష్ప్రచారమన్న విదేశాంగ శాఖ



న్యూఢిల్లీ/బీజింగ్, ఆగస్టు 2: సిక్కిం సరిహద్దులోని డోక్లాంలో మోహరించిన భారత బలగాలు ఏ పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే పరిస్థితులు కనిపించకపోవడంతో చైనా మైండ్‌గేమ్‌కు దిగింది. భారత సేనలు అక్కడి నుంచి వైదొలగాలని అంటూనే.. అక్కడ ఎక్కువ మంది లేరని, జూన్‌లో 400 మంది జవాన్లు ఉండగా.. ఇప్పుడు వారి సంఖ్య 40కి తగ్గిపోయిందని, వారు, వారితో ఓ బుల్డోజర్ చైనా భూభాగంలో వంద మీటర్ల ముందుకు వచ్చారని బుధవారం చైనా విదేశాంగ శాఖ ఓ సుదీర్ఘ డాక్యుమెంట్ విడుదల చేసింది. దీనిని భారత విదేశాంగ వర్గాలు తోసిపుచ్చాయి. ఆ 400 మంది సైనికులు అంగుళం కూడా వెనక్కి కదల్లేదని, చైనా బలగాలు ముందుకు రాకుండా గోడలా అడ్డుకుంటున్నాయని తేల్చిచెప్పాయి. తన మాట చెల్లక చైనా దుష్ప్రచారం చేస్తోందని పేర్కొన్నాయి. డోక్లాం ఓ పక్క తన భూభాగమని చెబుతూనే.. దీనిపై భూటాన్‌తో తమకు వివాదం ఉందని, భారత్ మూడో పక్షమని, జోక్యం చేసుకునే హక్కు లేదని చైనా సదరు డాక్యుమెంట్‌లో తెలిపింది. భారత్, భూటాన్ మధ్య మిత్రభేదం కల్పించేలా వ్యవహరించింది. 'భూటాన్ రక్షణ సాకుతో చైనా భూభాగంలోకి భారత్ చొరబాటు చైనా ప్రాదేశిక సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమే గాకుండా.. భూటాన్ సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని కూడా సవాల్ చేయడమే' అని పేర్కొంది. అయితే సంక్షోభ పరిష్కారానికి భారత్, భూటాన్ కలిసి పనిచేస్తున్న విషయాన్ని అందులో ప్రస్తావించలేదు. భారత్ మాత్రం చైనా వాదనను కొట్టిపారేసింది. డోక్లాంలో చైనా దళాలు ఏకపక్షంగా రోడ్డు నిర్మాణం చేపడుతుంటే భూటాన్ సైనికులతో కలిసి భారత జవాన్లు అడ్డుకున్నారని, ఇరు వర్గాలూ సమన్వయంతో అక్కడ పనిచేస్తున్నాయని విదేశాంగ అధికారి ఒకరు తెలిపారు. అక్కడ రోడ్డు నిర్మాణం తమ వ్యూహాత్మక భద్రతపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని, ఏడు ఈశాన్య భారత రాష్ట్రాలతో భారత ప్రధాన భూభాగానికి ఇదే అనుసంధాన ప్రాంతమని చైనాకు స్పష్టం చేశామన్నారు. సంక్షోభానికి తెరపడాలంటే భారత్, చైనా బలగాలు రెండూ ఒకేదఫా వెనక్కి మళ్లాలని విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ గతంలోనే తెగేసిచెప్పారు. ఇందుకు అంగీకరించని చైనా.. భారత జవాన్లే వెళ్లిపోవాలంటూ రోజూ మీడియా ద్వారా హెచ్చరికలు జారీచేస్తోంది. ఇది జరిగేది కాదని భారత్ దీటుగా బదులిస్తోంది.

సంతోష్ మోహన్ దేవ్ కన్నుమూత



సిల్చార్(అసోం), ఆగస్టు 2: కాంగ్రెస్ దిగ్గజ నేత, కేంద్ర మాజీ మంత్రి సంతోష్ మోహన్ దేవ్(86) మరణించారు. సుదీర్ఘకాలం అస్వస్థతతో ఉన్న ఆయన బుధవారం ఉదయం ఒక ప్రైవేటు ఆస్పత్రిలో అంతిమశ్వాస విడిచారు. సంతోష్ మోహన్ దేవ్‌కు భార్య బితికా దేవ్(మాజీ ఎమ్మెల్యే), నలుగురు కుమార్తెలున్నారు. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీ ఏ తొలి సర్కారులో ఆయన భారీ పరిశ్రమలు, ప్రభుత్వరంగ సంస్థల శాఖ మంత్రిగా పనిచేశారు. 1980 నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీటిలో సిల్చార్ నుంచి ఐదుసార్లు, త్రిపుర నుంచి రెండుసార్లు గెలిచారు. ఆయన కుమార్తె సుష్మితాదేవ్ ప్రస్తుతం సిల్చార్ నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు. ఆయన మృతి పట్ల ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా, బెంగాల్ సీఎం మమత సంతాపం తెలిపారు.

శరద్ యాదవ్ కొత్త పార్టీ?

- బీజేపీతో నితీశ్ పొత్తు వల్లే!



పట్నా, ఆగస్టు 2: బిహార్ రాజకీయాల్లో కొత్తపార్టీ ఆవిర్భవించనుందా? జేడీ(యూ) అధ్యక్షుడు, రాష్ట్ర సీఎం నితీశ్ కుమార్ బీజేపీతో చేతులు కలిపి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని జేడీ(యూ) సీనియర్ నేత శరద్ యాదవ్ జీర్ణించుకోలేక పోతున్నారా? అంటే.. ఔననే అంటున్నారు ఆయనకు ఆప్త మిత్రుడు, జేడీ(యూ) సీనియర్ నేత విజయ్ వర్మ! ఇటీవలి కాలంలో నితీశ్ వ్యవహార శైలితో శరద్ తీవ్రంగా మదన పడుతున్నారని, బీజేపీతో చేతులు కలపడంపై ఆవేదనగా ఉన్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే కొత్త పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. యాదవ్ కొత్త పార్టీ పెడతారనేది వదంతేనని జేడీ(యూ) నేత కేసీ త్యాగి కొట్టిపారేశారు.

హుందాగా దర్యాప్తు చేయండి

- డ్రగ్స్ కేసుపై కేసీఆర్‌కు సినీ పరిశ్రమ బహిరంగ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సినీ పరిశ్రమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాదక ద్రవ్యాల కేసు పరిశోధన కొంచెం హుందాగా కొనసాగించాలని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రతినిధులు తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు విజ్ఞప్తి చేశారు. సినిమాను పరిశ్రమగా పరిగణిస్తే ఆదాయం పరిమితమే కానీ ప్రభావం చాలా పెద్దదని, పని చేసేది కొన్ని వేల మంది అయినా కోట్ల మందిపై ప్రభావం చూపుతున్నందున ఈ వ్యవహారాన్ని సున్నితంగా పరిష్కరించాలని కోరారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి.కిరణ్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కె.మురళీమోహన్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీరాజా, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు బూరుగుపల్లి శివరామకృష్ణ బుధవారం ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. తెలుగు సినిమా రూ.2,000 కోట్లు మార్కు దాటిన సంతోషం, ఒక దర్శకుడికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చిన ఆనందంలో పరిశ్రమ వెలిగిపోతున్న సమయంలో మాదకద్రవ్యాల కేసు గ్రహణం లా కమ్మిందని ఆవేదన వ్యక్తం చేశారు. విలన్లు నెగ్గిన సినిమాలు తీయడం పరిశ్రమకు అలవాటు లేదని, చెడు మీద మంచి గెలవడమనే కథనే 60 ఏళ్లుగా చెబుతూ కుటుంబ విలువలు కనీసం సినిమాల్లో అయినా అవి బలంగా ఉండాలని నమ్ముతున్నామని వివరించారు.

వాళ్లు హీరోలు కాదు

'మాదక ద్రవ్యాలు వినియోగించే వాళ్లు ఎప్పటికీ హీరోలు కారు. కొద్ది మంది చేసిన పొరపాట్లకు పరిశ్రమ తలవంచుకోవలసిన పరిస్థితి రావడం బాధాకరమ'ని లేఖలో అన్నారు.ఎవరికో కష్టమొస్తే జోలె పట్టుకుని విరాళాలు సేకరించిన కథానాయకులు ఉన్నారని, మాకు కష్టం వచ్చినపుడు సమాజం నుంచి, మీడియా నుంచి కొంచెం సానుభూతి కోరుకుంటున్నట్టు చెప్పారు. 'ఈ సంఘటన మా అందరికీ కుదుపు. అలసత్వంతో ఉండకూడదనే ఒక హెచ్చరికగా భావిస్తున్నామ'ని అంటూ దీన్ని వెలుగులోకి తెచ్చిన ప్రభుత్వ వ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కాని మొత్తం సినీ పరిశ్రమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ పరిశోధనను కొంత హుందాగా ముందుకు తీసుకువెళ్లమని మాత్రమే కోరుతున్నట్టు విజ్ఞప్తిచేశారు. 'సినీ పరిశ్రమకు ఈ పది రోజులు చీకటి రోజులు. అయినా గ్రహణం గంటసేపే ఉంటుంది. ప్రయాణం నిరంతరం సాగుతూనే ఉంటుంద'ని ఆ లేఖలో పేర్కొన్నారు.

విద్యార్థులకు డిటెన్షనే!

- 5, 8 తరగతులకు వర్తింపు.. కేంద్ర కేబినెట్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: డిటెన్షన్ విధానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతోపాటు దేశవ్యాప్తంగా 20 అంతర్జాతీయ విద్యాసంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 8వ తరగతి వరకు డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. ఈమేరకు విద్యాహక్కు చట్టంలో సవరణలు చేయనున్నారు. డిటెన్షన్ విధానం అమల్లోకి వస్తే 5వ తరగతి, 8వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే వారిని డిటెన్ చేస్తారు. అయితే, డిటెయిన్ చేసే ముందు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు మరో అవకాశం కూడా కల్పిస్తారు. కాగా, దేశవ్యాప్తంగా20 అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈమేరకు కేంద్ర మానవవరుల శాఖకు అనుమతి ఇస్తూ కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. తొలి విడతగా 10 విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటికి రూ.500 కోట్ల మేర నిధులు అందించనున్నారు. కొత్తగా ఏర్పాటయ్యే ఈ విద్యాసంస్థలకు విదేశీ విద్యార్థుల నుంచి ఎంత ఫీజు వసూలు చేయాలో నిర్ణయించుకొనే వెసులుబాటు కల్పించారు. అలాగే విదేశీ ఫ్యాకల్టీకి ఎంత మేరకు జీతాలు చెల్లించాలన్నది కూడా ఆయా వర్సిటీలే నిర్ణయించుకోవచ్చు.

ప్రవాసులకు ఓటు వరం

ఎన్‌ఆర్‌లకు పరోక్ష విధానంలో (ప్రాక్సీ ఓటింగ్) ఓటు వేసే వెసులుబాటు కల్పించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు ప్రజాప్రాతినిధ్య చట్టంలో సవరణ చేయనున్నారు. ఇప్పటి వరకు ఎన్‌ఆర్‌ఐలు.. ఏ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదయ్యారో అక్కడే ఓటు వేసే అవకాశం ఉంది. ఇకపై వారి తరఫున వారు నామినేట్ చేసిన ఎవరైనా ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ అవకాశం ఇప్పటి వరకు సైనికులకు మాత్రమే ఉంది.

నాకు మద్దతివ్వండి

- ఉపరాష్ట్రపతి ఔన్నత్యాన్ని కాపాడతా..ఎంపీలకు వెంకయ్య లేఖ



న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): "రాజ్యాంగ సూత్రాలను కాపాడుతాను. స్వతంత్ర పోరాట ఆదర్శాలను కాపాడుతాను. జాతీయవిలువలకు కట్టుబడి ఉపరాష్ట్రపతి కార్యాలయ ఔన్నత్యాన్ని పెంపొందిస్తాను. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, జాతి ఐక్యతకు పాటుపడుతాను." అంటూ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడు ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం అన్ని పార్టీల ఎంపీలకూ లేఖ రాశారు. 40ఏళ్లుగా ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. రెండుసార్లు ఏపీ ఎమ్మెల్యేగా, 1998 నుంచి వరుసగా నాలుగుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యాయని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిగా, బీజేపీ అధ్యక్షుడిగా దేశానికి సేవలందించానన్నారు. కేంద్ర మంత్రిగా అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించడానికి చొరవ తీసుకోవడమే కాకుండా వాటిని సమర్థంగా అమలు చేయడానికి ప్రయత్నం చేశానని స్పష్టం చేశారు. నూతన, ఆధునిక భారత్ నిర్మాణానికి భవిష్యత్తులో పెద్దలసభ కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు. ఈనెల 5న జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

తత్కాల్ టికెట్ కొట్టు... తర్వాత కట్టు!

న్యూఢిల్లీ, ఆగస్టు 2: అత్యవసరంగా ప్రయాణం చేయాలి! ఆన్‌లైన్‌లో 'తత్కాల్' టికెట్ బుక్ చేస్తున్నారు! వివరాలన్నీ ఇచ్చేశారు. 'పేమెంట్' దగ్గరికి వచ్చేసరికి సైట్ మొరాయించింది. విషయం మళ్లీ మొదటికొచ్చింది. ఈలోపే 'తత్కాల్' కోటా ముగిసింది. ఈ అనుభవం చాలామందికి ఎదురయ్యేదే! ఇకపై ఈ తిప్పలను తప్పించుకోవచ్చు. టికెట్‌ను ఆన్‌లైన్‌లో తక్షణం బుక్ చేసుకుని... డబ్బులను ఆ తర్వాత ఇంటివద్ద చెల్లించే (పేమెంట్ ఆన్ డెలివరీ) వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. బుధవారం ఐఆర్‌సీటీసీ దీనిపై ఓ ప్రకటన చేసింది.

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్
టైటాన్స్ x పట్నా పైరేట్స్
రాత్రి 8.గం

ఇక్కడే పట్టేయాలని..

- సిరీస్‌పై భారత్ గురి
- ఫుల్ జోష్‌లో కోహ్లీసేన
- శ్రీలంకకు చావోరేవో
- నేటి నుంచి రెండో టెస్టు



నెంబర్‌వన్ ర్యాంక్‌కు న్యాయం చేస్తూ టీమిండియా తొలి టెస్టులో ఘన విజయం సాధిస్తే.. ఏడో ర్యాంకర్ శ్రీలంక ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది..! ఇప్పుడు రెండో మ్యాచ్‌లోనూ నెగ్గి ఒక టెస్టు మిగిలుండగానే సిరీస్‌ను పట్టేసి.. ఆతిథ్య జట్టును మరో దెబ్బకొట్టాలని కోహ్లీ సేన భావిస్తోంది..! మరి గాలెలో తుస్సుమన్న లంక కొలంబోలో అయినా.. భారత్‌కు పోటీ ఇస్తుందా.. రెండో మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో నిలుస్తుందా.. లేక కోహ్లీసేనకు మరోసారి దాసోహమంటుందా..?

సోనీ సిక్స్, సోనీ టెన్-3లో ఉ.10 నుంచి


కోహ్లీ

కొలంబో: మొదటి టెస్టులో శ్రీలంకను చిత్తుగా ఓడించి.. రికార్డు విజయాన్ని ఖాతాలో వేసుకున్న టీమిండియా సిరీస్‌పై కన్నేసింది. రెండో టెస్టులోనూ నెగ్గి మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను చేజిక్కించుకోవాలని ఆశిస్తోంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం ఇక్కడి సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ (ఎస్ఎస్‌సీ) మైదానంలో ఆరంభమయ్యే రెండో టెస్టులో కోహ్లీసేన విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మరో వైపు ఆరంభ పోరులో అవమానకర ఓటమి ఎదుర్కొన్న ఆతిథ్య జట్టు చావోరేవో మ్యాచ్‌లో నెగ్గి సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలని భావిస్తోంది. రెగ్యులర్ కెప్టెన్ దినేశ్ చాందిమల్ గాయం నుంచి కోలుకొని ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం లంకకు సానుకూలాంశం.

రాహుల్ ఫిట్..: అనారోగ్యం కారణంగా గాలె టెస్టుకు రెగ్యులర్ ఓపెనర్ లోకేష్ రాహుల్ గైర్హాజరయ్యాడు. కానీ, అది జట్టుపై ఎలాంటి ప్రభావం చూపలేదు. భారత్ ఏకంగా 304 పరుగులతో విదేశీ గడ్డపై అత్యధిక పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, రాహుల్ ఇప్పుడు పూర్తిగా కోలుకోవడంతో అభినవ్ ముకుంద్ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో ధవన్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. ఇక తొలి టెస్టులో ధవన్, పుజారా, కోహ్లీ శతకాలతో చెలరేగిపోయారు. రహానెతో పాటు హార్దిక్, అశ్విన్ కూడా బ్యాట్‌తో రాణించారు. బ్యాట్స్‌మెన్ ఇదే జోరు కొనసాగిస్తే కొలంబోలోనూ భారత్‌కు తిరుగుండకపోవచ్చు. లంకను రెండు సార్లు ఆలౌట్ చేసిన బౌలర్లు కూడా మంచి జోష్‌లో ఉన్నారు. ఎస్ఎస్‌సీ పిచ్‌పై స్పిన్ లభించే ఆస్కారం ఉండడంతో హార్దిక్ పాండ్యా స్థానంలో లెఫ్టార్మ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించే అవకాశం కనిపిస్తోంది.

లంక పోటీ ఇచ్చేనా..: గాలెలో ఘోర ఓటమితో లంక నైతిక స్థైర్యం దెబ్బతిన్నది. ఈ మ్యాచ్‌లోనూ ఓడితే సిరీస్ పోతుంది గనుక ఒత్తిడంతా ఆతిథ్య జట్టుపైనే ఉంటుంది. అయితే, అనారోగ్యంతో తొలి మ్యాచ్‌కు దూరమైన కెప్టెన్ దినేశ్ చాందిమల్ తిరిగిరావడం లంకకు బలం చేకూర్చేదే. అతనిపై భారీ అంచనాలున్నాయి. 2015లో గాలె టెస్టులో 169 బంతుల్లో 162 రన్స్ చేసిన చాందిమల్ ఆతిథ్య జట్టుకు అద్భుత విజయం అందించాడు. లంక అతని నుంచి మరోసారి అలాంటి ఇన్నింగ్స్‌ను ఆశిస్తోంది. గాలెలో దిల్‌రువాన్, మాథ్యూస్, తరంగ, కరుణరత్నె, డిక్‌వెలా సత్తా చాటారు. వీళ్లంతా మరోసారి రాణించాలని జట్టు కోరుకుంటోంది.


చాందిమల్

ఇన్‌హెలర్ వాడొచ్చు

న్యుమోనియా బారినపడి తొలిటెస్ట్‌కు దూరమైన శ్రీలంక కెప్టెన్ దినేశ్ చాందిమల్ ఇన్‌హెలర్ ఉపయోగించేందుకు ఐసీసీ అనుమతించింది. భారత్‌తో రెండో టెస్ట్ సందర్భంగా శ్వాస తేలిగ్గా తీసుకొనేందుకు మ్యాచ్ మధ్యలోనూ చాందిమల్ ఇన్‌హెలర్ వాడేందుకు ఐసీసీ ఓకే చెప్పింది.

448 దిముత్ కరుణరత్నె ఈ సీజన్‌లో చేసిన పరుగులు. శ్రీలంక తరపున అత్యధికం. 447 రన్స్‌తో కుశాల్ మెండిస్ తర్వాతి స్థానంలో ఉన్నాడు

50 టెస్టుల్లో 2 వేల పరుగుల మైలురాయి దాటేందుకు అశ్విన్‌కు కావాల్సిన రన్స్



పుజారా @ 50

భారత టెస్టు స్పెషలిస్ట్ చటేశ్వర్ పుజారా 50 టెస్టుల మైలురాయికి చేరువయ్యాడు. శ్రీలంకతో రెండో టెస్టులో అతను ఈ మార్కును అధిగమించనున్నాడు. మూడో నెంబర్‌లో భారత జట్టుకు మూలస్తంభంగా మారిన పుజారా.. 2010లో ఆస్ట్రేలియాపై అరంగేట్రం చేశాడు. ఈ ఏడేళ్లలో ఎన్నో విలువైన ఇన్నింగ్స్‌లతో అలరించాడు. 49 టెస్టుల్లో 52.18 సగటుతో అతను 3966 పరుగులు చేశాడు. అందులో 12 సెంచరీలు, 15 అర్ధ శతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 206. కెరీర్ ఆరంభంలో నిలకడ లోపించిన అతను.. 2015లో లంక పర్యటనలోనే జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. తన 50వ టెస్టులో చటేశ్వర్ సెంచరీ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు.

జట్లు (అంచనా)


శ్రీలంక: ఉపుల్ తరంగ, కరుణరత్నె, కుశాల్ మెండిస్, చాందిమల్ (కెప్టెన్), మాథ్యూస్, డిక్‌వెలా (కీపర్), తిరిమన్నె/ధనుంజయ, దిల్‌రువాన్ పెరీర, హెరాత్, పుష్పకుమార, నువాన్ ప్రదీప్.

భారత్: రాహుల్, ధవన్, పుజారా, కోహ్లీ (కెప్టెన్), రహానె, అశ్విన్, సాహా (కీపర్), జడేజా, హార్దిక్/కుల్దీప్, ఉమేష్, షమి.

పిచ్/వాతావరణం

ఎస్ఎస్‌సీ పిచ్‌పై పచ్చిక ఉంది. అయితే, గాలెతో పోల్చితే ఈ వికెట్ పొడిగా కనిపిస్తోంది. సాధారణంగా ఇక్కడ మూడో రోజు నుంచి స్పిన్ లభిస్తుంది. పేసర్లు మంచి బౌన్స్ రాబట్టొచ్చు. ఇక్కడ చివరగా జరిగిన టెస్టులో ఐదు సెంచరీలు నమోదయ్యాయి. ఇక ఈ మ్యాచ్‌కు వానగండం పొంచిఉంది. మ్యాచ్ రోజుల్లో కొద్ది పాటి వర్షం కురిసే అవకాశం ఉంది.

తెలుగు జట్టు ధమాల్


ప్రత్యర్థులకు చిక్కిన రాహుల్

టైటాన్స్‌కు నాలుగో ఓటమి ● బెంగాల్ చేతిలో 24-30తో పరాజయం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): అదే ఆట.. అదే ఫలితం..! ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. సొంతగడ్డపై వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ ఓడిపోయింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 24-30తో బెంగాల్ వారియర్స్ చేతిలో చిత్తయింది. పేలవ డిఫెన్స్‌తో పాటు ఈ సారి రైడింగ్ వైఫల్యం ఆతిథ్య జట్టును దెబ్బతీసింది. ఆల్‌రౌండర్ వికాస్ కుమార్ (9 పాయింట్లు) ఒంటరి పోరాటం చేసినా అతనికి సహకారం కరువైంది. రాహుల్ చౌదరి (5), నీలేష్ (5) పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. బెంగాల్ ఆటగాళ్లు మనీందర్ (11), కున్ లీ (8) అద్భుతంగా ఆడారు. ఆరంభంలో రాహుల్ వెంటవెంటనే మూడు పాయింట్లు తేవడంతో 5-3తో మ్యాచ్‌ను ధాటిగా ఆరంభించిన టైటాన్స్ తర్వాత చతికిలపడింది. మనీందర్ రెండు రైడ్స్‌లో 4 పాయింట్లు తీసుకెళ్లడంతో 9వ నిమిషంలోనే ఆలౌటైన తెలుగు జట్టు 8-13తో వెనుకబడింది. తర్వాత వికాస్ పోరాడుతున్నా.. డిఫెండర్లు పూర్తిగా చేతులెత్తేయడంతో ఆతిథ్య జట్టు పుంజుకోలేకపోయింది. ఫస్టాఫ్‌లో టైటాన్స్ ఒకే ఒక్క టాకిల్ పాయింట్ రాబట్టింది. రాకేశ్ (1), విశాల్ (1) విఫలమయ్యారు. మరో వైపు మంచి సమన్వయంతో ఆడిన బెంగాల్ 19-14తో ప్రథమార్ధం ముగించింది. ఇక, ద్వితీయార్ధం మొదలైన తొలి రైడ్‌లోనే కున్ లీని పట్టేసే ప్రయత్నంలో టైటాన్స్ రెండు పాయింట్లు జారవిడిచింది. ఆ వెంటనే డూ ఆర్ డై రైడ్‌లో రాహుల్ ప్రత్యర్థులకు దొరికిపోయాడు. అప్పటికి కోర్టులో ముగ్గురు ప్లేయర్లే మిగలడంతో మరోసారి ఆలౌటయ్యేలా కనిపించింది. అయితే కున్ లీని సూపర్ టాకిల్ చేసిన టైటాన్స్ 18-22తో ప్రత్యర్థికి చేరువగా వచ్చింది. నీలేష్ పోరాడుతున్నా.. సెకండాఫ్‌లో రాహుల్ దాదాపు 15 నిమిషాలు కోర్టు బయట ఉండడం జట్టును దెబ్బతీసింది. కడదాకా ఆధిక్యాన్ని కాపాడుకున్న బెంగాల్ సునాయాసంగా నెగ్గింది.

జెయింట్స్-స్టీలర్స్ మ్యాచ్ టై

గుజరాత్ జెయింట్స్-హరియాణా స్టీలర్స్ మధ్య జరిగిన మ్యాచ్ 27-27తో టైగా ముగిసింది. 27వ నిమిషంలో 13-22తో వెనుకబడ్డ స్టీలర్స్ అసాధారణ రీతిలో పుంజుకుంది. 33వ నిమిషంలో గుజరాత్‌ను ఆలౌట్ చేసిన ఆ జట్టు 27-26తో మ్యాచ్ నెగ్గేలా కనిపించింది. కానీ, తమ ఆఖరి రైడ్‌లో పాయింట్ తెచ్చిన మహేంద్ర (5) గుజరాత్‌కు ఓటమి తప్పించాడు.

మా జట్టు మ్యాచ్‌లు ఇక చూడను


రణతుంగ

కొలంబో: జాతీయ జట్టు ఆటతీరు, క్రికెట్ బోర్డు పరిపాలనా వ్యవహారాలపై శ్రీలంక మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ తీవ్ర విరక్తి చెందాడు. అందుకే.. జాతీయ జట్టు ఆడే మ్యాచ్‌లను ఇకపై తిలకించకూడదని నిర్ణయించుకున్నాడు. 'శ్రీలంక క్రికెట్ పరిపాలనా వ్యవహారాలు కొనసాగుతున్న తీరు నన్ను తీవ్ర నిర్వేదానికి గురిచేసింది. అందుకని ఇకపై జాతీయ జట్టు ఆడే మ్యాచ్‌లు చూడను' అని 1996 ప్రపంచకప్ గెలిచిన లంక జట్టు సారథి రణతుంగను ఉటంకిస్తూ 'సిలోన్ టుడే' పత్రిక బుధవారం పేర్కొంది. ప్రస్తుతం భారత్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడుతున్న లంకేయులు.. అనంతరం అయిదు వన్డేలతోపాటు, ఓ టీ20 మ్యాచ్‌లో తలపడాల్సి ఉంది. ఈ సిరీస్‌ను కాకుండా ప్రస్తుతం ఇంగ్లండ్-దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లను చూసేందుకే తాను ప్రాధాన్యమిస్తున్నట్టు రణతుంగ వెల్లడించాడు. లంక బోర్డు పాలకులు దేశ క్రికెట్ అభ్యున్నతికికాకుండా.. సంపాదన, విదేశీ పర్యటనలు, ఇతర సౌకర్యాలకోసం పాకులాడుతున్నారని విమర్శించాడు.

కోహ్లీ కంటే సచిన్, ద్రావిడే గొప్ప!


యూసుఫ్

కరాచీ: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ కంటే దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రావిడ్ గొప్ప బ్యాట్స్‌మెన్ అని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహమ్మద్ యూసుఫ్ అభిప్రాయపడ్డాడు. గతంతో పోల్చితే ప్రస్తుత క్రికెట్‌లో నాణ్యత కొరవడిందని చెప్పాడు. విరాట్ మంచి బ్యాట్స్‌మన్.. కానీ సచిన్, ద్రవిడ్, లక్ష్మణ్ స్థాయిలో లెక్కకట్టలేమన్నాడు. తాను ఆడినప్పుడు ఉన్న క్వాలిటీ బౌలర్లు ఇప్పుడు లేరని చెప్పాడు. 'ఆస్ట్రేలియాలో మెక్‌గ్రాత్, షేన్ వార్న్, భారత్‌లో అనిల్ కుంబ్లే, శ్రీనాథ్ అద్భుత బౌలర్ల'ని యూసుఫ్ గుర్తు చేసుకున్నాడు. ఇప్పుడు పిచ్‌లన్నీ బ్యాట్స్‌మెన్ ఫ్రెండ్లీగా తయారయ్యాయని చెప్పాడు. సచిన్, ద్రావిడ్ బలమైన జట్లు, బౌలర్లను ఎదుర్కొని క్లిష్టపరిస్థితుల్లో కూడా రాణించారని చెప్పాడు.

క్వార్టర్స్‌లో ముగ్గురు బాక్సర్లు

న్యూఢిల్లీ: ఆసియా జూనియర్ చాంపియన్‌షిప్‌లో ముగ్గురు భారత బాక్సర్లు క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించారు. ఫిలిప్పీన్స్‌లో జరుగుతున్న ఈ టోర్నీ తొలి రౌండ్‌లో సిలే రాయ్ (46 కిలోలు), భవేష్ కత్తిమణి (52), అమన్ షెరావత్ (70)లు గెలిచి టాప్-8లో నిలిచారు. టగవా రుకా (జపాన్)పై రాయ్, జియాద్ అలీ (సౌదీ అరేబియా)పై భవేష్, సైఫ్ అల్కిందీ (యూఏఈ)పై అమన్ గెలిచారు. సప్నిల్ అనిల్ (50) తొలి రౌండ్‌లోనే ఓడాడు.

వరల్డ్స్ లెజెండ్ 'ఎంఎస్ 7'తో..




ఢాకా: వరల్డ్స్ లెజెండ్ 'ఎంఎస్ 7'తో.. బంగ్లాదేశ్ యువ క్రికెటర్ షబ్బీర్ రహమాన్.. ధోనీతో తన సెల్ఫీకి ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన కామెంట్ ఇది. ఈ వ్యాఖ్యకు భారత్‌లోని ధోనీ అభిమానులు ఉబ్బితబ్బిబ్బయ్యారు. అందుకే.. ఆ పోస్ట్‌కు 78 వేల లైక్‌లు వచ్చాయి.

ప్రీ క్వార్టర్స్‌లో కశ్యప్

సిరిల్, ప్రణయ్ ముందంజ


కశ్యప్

ఆక్లాండ్: న్యూజిలాండ్ గ్రాండ్ ప్రీ గోల్డ్ టోర్నీలో భారత సీనియర్ షట్లర్ పారుపల్లి కశ్యప్ ప్రీ క్వార్టర్స్‌లో ప్రవేశించాడు. సిరిల్ వర్మ, హెచ్ఎస్ ప్రణయ్, సౌరభ్ వర్మ కూడా టోర్నీలో ముందంజ వేశారు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 15వ సీడ్ కశ్యప్ 21-9, 21-8తో వరుస గేముల్లో ఆస్కార్ గుయో (న్యూజిలాండ్)పై విజయం సాధించాడు. 16వ సీడ్ సిరిల్ వర్మ 21-14, 21-16తో సప్రుత్ర విక్కీ అంగా (ఇండోనేసియా)పై గెలిచాడు. నాలుగో సీడ్ ప్రణయ్ 23-21, 21-18తో ఫిర్మన్ అబ్దుల్ ఖోలిక్ (ఇండోనేసియా)పై నెగ్గాడు. ఏడో సీడ్ సౌరభ్ 21-17, 21-15తో హెన్రికో ఖో విబోవో (ఇండోనేసియా)ను ఓడించాడు. అయితే ప్రతుల్ జోషి 13-21, 22-24తో టాప్ సీడ్ జు వీ వాంగ్ (చైనీస్ తైపీ) చేతిలో పరాజయం పాలయ్యాడు. నీరజ్ వశిష్ఠ్ 16-21, 13-21తో ఆంటోని జోయ్ (ఆస్ట్రేలియా) చేతిలో ఓటమి ఎదుర్కోగా.. సాహిల్ 9-21, 8-21తో లిన్ యు హెన్ (తైపీ) చేతిలో ఓడాడు. మహిళల డబుల్స్ ఆరంభ రౌండ్‌లో ప్రజక్తా సావంత్-సంయోగిత జోడీ 15-21, 18-21తో అయాక సకురమొటో-యుకికో తకహట (జపాన్) ద్వయం చేతిలో ఓడింది.


వీర్‌దేవ్ గులియా

రెజ్లర్ వీర్‌దేవ్‌కు కాంస్యం

న్యూఢిల్లీ: ప్రపంచ రెజ్లింగ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో భారత యువ రెజ్లర్ వీర్‌దేవ్ గులియా కాంస్య పతకంతో మెరిశాడు. ఫిన్లాండ్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో తొలి రోజైన బుధవారం జరిగిన పురుషుల 74 కిలోల ఫ్రీస్టయిల్ కాంస్య పతక ప్లేఆఫ్‌లో వీర్‌దేవ్ 8-5తో యమసకి యజురో (జపాన్)పై విజయం సాధించాడు. అంతకుముందు క్వార్టర్స్‌లో వీర్ దేవ్ ఉజ్బెకిస్థాన్ రెజ్లర్ షాపివ్ చేతిలో ఓడాడు. అయితే షాపివ్ ఫైనల్ చేరడంతో వీర్‌దేవ్‌కు రెపిఛేజ్ అవకాశం దక్కింది. మరో కాంస్య పతక పోరులో భారత రెజ్లర్ రవీందర్ 6-9తో సకాకి (జపాన్) చేతిలో ఓడాడు. దీపక్ పూనియా (84కి.) కాంస్య పతక పోరుకు అర్హత సాధించాడు.

క్వార్టర్స్‌లో జోష్న-దీపిక జోడీ

మాంచెస్టర్: డబ్ల్యూఎస్ఎఫ్ వరల్డ్ డబుల్స్ స్క్వాష్ చాంపియన్‌షిప్‌లో జోష్న చిన్నప్ప-దీపిక పల్లికల్ జోడీ క్వార్టర్స్‌లో ప్రవేశించింది. బుధవారం జరిగిన చివరి గ్రూప్-బి మ్యాచ్‌లో రెండో సీడ్ జోష్న-దీపిక జోడీ 11-8, 11-7తో టెస్నీ ఎవాన్స్-డీన్ సాఫ్రై (వేల్స్) ద్వయంపై గెలిచి.. గ్రూప్ టాపర్‌గా నిలిచి నాకౌట్‌కు చేరింది.

హరికృష్ణకు మూడో స్థానం

బీల్ చెస్ ఫెస్టివల్



బీల్ (స్విట్జర్లాండ్): భారత గ్రాండ్ మాస్టర్ పెంటేల హరికృష్ణ.. బీల్ చెస్ ఫెస్టివల్‌లో మూడో స్థానంతో నిరాశపరిచాడు. ఎనిమిదో రౌండ్ వరకు టాప్‌లో నిలిచి టైటిల్‌పై ఆశలు రేపిన హరికృష్ణ.. బుధవారం జరిగిన చివరి, తొమ్మిదో రౌండ్‌లో ఫ్రాన్స్ గ్రాండ్ మాస్టర్ ఎటిన్నీ బర్కోట్ చేతిలో అనూహ్యంగా ఓడాడు. తెల్లపావులతో ఆడిన హరి 29 ఎత్తుల్లోనే ప్రత్యర్థి బర్కోట్‌కు తలవంచాడు. టోర్నీలో మొత్తం తొమ్మిది రౌండ్లలో హరికృష్ణ.. మూడు విజయాలు, ఐదు డ్రాలు, ఒక ఓటమితో 5.5 పాయింట్లు సాధించాడు. చైనా గ్రాండ్ మాస్టర్ ఇఫర్ హౌయు (6.5 పాయింట్లు) అగ్రస్థానంతో టైటిల్‌ను ఎగరేసుకుపోగా.. బర్కోట్ (6)కు రెండో స్థానందక్కింది.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107*
Editor : K. Srinivas,** RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.